తెలుగు జాతీయ దినపత్రిక

తెలంగాణ

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :227 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 30 శనివారం నవంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur



రాష్ట్ర సాధనలో కేసీఆర్ కృషి అనన్య సామాన్యం : మాజీ మంత్రి కేటీఆర్

## తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్

హైదరాబాద్, నవంబర్ 29 తెలుగు వెలుగు:

తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్ అనిపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కరీంనగర్ జిల్లా అలుగునూరు చౌరస్తాలో శుక్రవారం నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలోని పరిస్థితుల కారణంగా మరోసారి పోరాట బాట పట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కృషి అనన్య సామాన్యమైనదని కేటీఆర్ కొనియాడారు. కేసీఆర్ పదవులు ఆశించకుండా తెలంగాణ కోసం కృషి చేశారని తెలిపారు. కేసీఆర్ అనేది పేరు కాదు.. తెలంగాణ పోరు అని పేర్కొన్నారు. కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ సాధించామని తెలిపారు. కానీ ఆనాడు ఉద్యమంలో అడ్రస్ లేని వాళ్లు ఇవాళ తెలంగాణ గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆనాడు ఉద్యమంలో మన మీదకు తుపాకీ తీసుకొచ్చినోడు ఇవాళ మాట్లాడుతున్నాడని రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే మీరు నాంపల్లి దర్గా దగ్గర అడుక్కుతినే వాళ్లని తెలంగాణ ప్రజల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఇవాళ అదృష్టవంతుడు.. అధికారం ఆయన దగ్గర ఉందని కేటీఆర్ అన్నారు. అధికారం నీ దగ్గర ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల అభిమానం మాత్రం కేసీఆర్‌కు, గులాబీ జెండాకే ఉందని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అరచేతిలో వైకుంఠం చూపించారని కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు.

వివరాలు 2లో



## ప్రభుత్వ ఏర్పాటుపై సానుకూల చర్చలు

రెండు రోజుల్లో సీఎంపై నిర్ణయం : ఏక్‌నాథ్ షిండే

ముంబై, నవంబర్ 29 తెలుగు వెలుగు:

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడై వారం రోజులు గడుస్తున్నా.. ఇప్పటి వరకూ సీఎం ఎవరన్న సందిగ్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఒకటి లేదా రెండు రోజుల్లో దీనిపై ప్రకటన వస్తుందని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తాజాగా వెల్లడించారు. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, శివసేన (ఏక్ నాథ్ షిండే), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)లతో కూడిన మహాయుతి కూటమికి మెజారిటీ వచ్చినా సీఎం ఎవరన్న సంగతి తేలలేదు. సీఎం అభ్యర్థి ఖరారు విషయమై గురువారం దేశ రాజధానిలో బీజేపీ సారధ్యంలోని ఎన్డీఏ మిత్రపక్షాల భేటీ జరిగింది. ఈ భేటీ అనంతరం షిండే మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డాతో సానుకూల చర్చలు జరిగినట్లు తెలిపారు. సీఎం పదవిపై ఒకటి లేదా రెండు రోజుల్లో నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఈ అంశంపై ముంబైలో మరోసారి చర్చించిన అనంతరం నిర్ణయం ప్రకటించనున్నట్లు తెలిపారు.

వివరాలు 2లో

ములుగు జిల్లాలో మరో

## కొత్త మండలం

మంత్రి సీతక్క చొరవతో నెరవేరిన కల

హైదరాబాద్, నవంబర్ 29తెలుగు వెలుగు:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లాలోని మల్లంపల్లిని ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ జీవో 125ను గురువారం సాయంత్రం విడుదల చేసింది. మల్లంపల్లి, రాంచంద్రాపూర్ రెవెన్యూ గ్రామాలతో పాటు వాటి పరిధిలోని గ్రామ పంచాయతీలను కలిపి ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. దీంతో ఎన్నో ఏళ్లుగా మల్లంపల్లి ప్రజలు చేస్తున్న పోరాటానికి తెరపడినట్లైంది. రాష్ట్ర ప్రభుత్వం 2016 లో జిల్లాల పునర్విభజన చేపట్టి.. ఉమ్మడి వరంగల్ ను ఐదు జిల్లాలుగా విభజించింది. దీంతో ములుగు ను కూడా జిల్లా కేంద్రంగా చేయడంతో పాటు మల్లంపల్లిని ప్రత్యేక మండల కేంద్రంగా ప్రకటించాలని అప్పట్లో పోరాటాలు జరిగాయి.

వివరాలు 2లో

యూనివర్శిటీ ఛాన్సలర్‌గా

## గవర్నర్ బదులు సీఎం..

కర్ణాటక క్యాబినెట్ ఆమోదం

బెంగళూరు:తెలుగు వెలుగు ప్రతినిధి

కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. యూనివర్శిటీ ఛాన్సలర్‌గా గవర్నర్ బదులు సీఎంను నియమించింది. దీనికి సంబంధించిన బిల్లును ఆ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. ప్రతిపాదిత సవరణ బిల్లు ప్రకారం కర్ణాటక రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయత్ రాజ్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్‌గా గవర్నర్ స్థానంలో ఇకపై ముఖ్యమంత్రి ఉంటారు. గురువారం సీఎం సిద్ధరామయ్య అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.కాగా, ఆ రాష్ట్ర న్యాయ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి హెచ్ పాటిల్ ఈ బిల్లు గురించి మీడియాతో మాట్లాడారు. కర్ణాటక రాష్ట్ర గ్రామీణాభివృద్ధి,

వివరాలు 2లో



## ఐక్యతే మన ఆయుధం..

పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం

ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి

పార్టీ విజయమే తమ గెలుపుగా భావించాలి

పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుంది

మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఆశించినట్లుగా లేవు

ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుంది

పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు తప్పవు

ఈవీఎంలపై పలు అనుమానాలు ఉన్నాయి

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక నిర్ణయాలు



2 లో

## మండలి ఎన్నికలకు రంగం సిద్ధం

ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ల స్థానాలకు ఎంపిక మొదలు

ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత జీవన్‌రెడ్డికే ఛాన్స్

ఏకగ్రీవంగా తీర్మానం చేసిన టీపీసీసీ

హైదరాబాద్, నవంబర్ 29తెలుగు వెలుగు:

వివరాలు 2లో



## బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలి..

లాలూ యాదవ్ డిమాండ్

తెలుగు వెలుగు ప్రతినిధి



ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ ల ద్వారా ఎన్నికలు నిర్వహించడం వల్ల అవకతవకలు చోటుచేసుకున్నాయని, ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయవచ్చనేది రుజువు కూడా అయ్యిందని ఆర్జేడీ అధ్యక్షుడు కేంద్ర మాజీ మంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ అన్నారు. ఈవీఎంల ద్వారా ఎన్నికల నిర్వహణను తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని చెప్పారు.ఈవీఎంలకు బదులుగా మునుపటిలా బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని లాలూ డిమాండ్ చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. బ్యాలెట్‌తో ఎన్నికలు నిర్వహిస్తేనే పారదర్శకత ఉంటుందని చెప్పారు. అదేవిధంగా వచ్చే ఏడాది జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తమ పార్టీకి ఫుల్ మెజారిటీ వస్తుందని అన్నారు.

సిద్దిపేటలో రాష్ట్ర సాధనలో

## దీక్ష చేయని వారు లేరు

స్వాతంత్ర్యం పాల్గొన్నంత గొప్ప రాష్ట్ర సాధనలో పాల్గొంటే :

మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, నవంబర్ 29 తెలుగు వెలుగు:

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సిద్దిపేటలో దీక్ష చేయని మనిషే లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. ఉద్యమాల కోట దుబ్బాక, గజ్వేల్‌లోనూ దీక్ష చేశారని అన్నారు.

వివరాలు 2లో



## గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉంది

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కేటీఆర్‌పై కొండా సురేఖ ఆరోపణలు

హైదరాబాద్, నవంబర్ 29 తెలుగు వెలుగు:

బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు చేశారు. గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని ఆమె ఆరోపించారు. గతంలో ఆయన గురుకులాల కార్యదర్శిగా పని చేశారని గుర్తు చేశారు. తన అనుచరులనే సిబ్బందిగా నియమించుకున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో గురుకులాల కుట్రల వెనుక ఆయన హస్తం ఉందన్నారు.

వివరాలు 2లో



పార్లమెంట్ శీతాకాల సమావేశంలో

## ఆందోళనలు

సోమవారానికి సమావేశాలు వాయిదా

న్యూఢిల్లీ, నవంబర్ 29 తెలుగు వెలుగు:

భారత పారిశ్రామికవేత్త అదానీ అవినీతి అంశం, యూపీలోని సంభల్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కుదిపేస్తున్నాయి. ఈ అంశాలపై విపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. సభలో చర్చకు పట్టుబడుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు.

వివరాలు 12లో



తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## తెలంగాణలో మళ్లీ సెంటిమెంట్ రాజకీయం

అధికారంలో ఉన్నపుడు రాజకీయ పార్టీలకు గతం గుర్తుకు రాదు. పవర్ ఒకసారి చేజారాకే వాటికి తత్వం బోధపడుతుంది. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలో నెల కొన్న రాజకీయ పరిస్థితులు అందుకు తాజా ఉదాహరణ. ఆంధ్రప్రదేశ్ విషయాన్ని ప్రస్తుతానికి అటుంచితే...ప్రస్తుతం తెలంగాణలో రాజకీయాలు వాడివేడిగా సాగుతున్నాయి. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన నాటి టీఆర్ఎస్ ..ప్రస్తుత బీఆర్ఎస్ నేతలు గత ఎన్నికల్లో ఓటమిని ఇప్పటికీ జీర్ణించుకున్నట్టు లేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే నెల నాటికి ఏడాది పూర్తవుతుంది. కాబట్టి, తెలంగాణలో సమీపంలో ఎన్నికలు లేవు. మరో నాలుగేళ్ల తర్వాత ఎన్నికలు వస్తాయి. కేంద్రం జమిలీ ఎన్నికలు ఆలోచన చేస్తే.. మరో ఐదారు నెలలు ఆలస్యం అవుతుంది. ఎందుకంటే తెలంగాణ ఎన్నికలను లోక్ సభతోనే కలుపుతుంది కానీ ముందే నిర్వహించరు. అయినా రాజకీయాలు మాత్రం వేడి తగ్గడం లేదు. పోటాపోటీగా అధికార విపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయి. తాజాగా సెంటిమెంట్ రాజకీయాలు కూడా ప్రారంభించాయి. తెలంగాణ సాధనలో కీలక ఘట్టం బావించే కేసీఆర్ ఆమరణ దీక్షను ప్రారంభించిన రోజును 'దీక్షా దివస్'గా బీఆర్ఎస్ పార్టీ సెలబ్రేట్ చేసుకుంటోంది. ఇందులో విశేషం ఏమీ లేదు. నిజానికి బీఆర్ఎస్ పార్టీ అస్థిత్వమే తెలంగాణ సెంటిమెంట్. దీక్షాదివస్ వెనక ఉన్నది తెలంగాణ ప్రజల్లో మరోసారి తెలంగాణ సెంటిమెంట్ ని రగిలించటం మినహా మరొకటి కాదు. అధికారంలో ఉన్నప్పుడు కూడా దీక్షా దివస్ నిర్వహించేవారు. కానీ అప్పట్లో క్యాడర్ సాదాసీదాగా చేసుకునేది. అధికార పార్టీగా ఉండటంతో అంత ఊపు ఉండేది కాదు. కానీ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నారు. ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన అవసరంలో ఉన్నారు. రాజకీయంగా యాక్టివ్ గా ఉండటానికి ఇది చాలా అవసరం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు క్రెడిట్ మొత్తం తనదే అని దీని ద్వారా గులాబీ పార్టీ చెప్పదలుచుకుంది. ఆ పార్టీ నేతల ప్రకటనలను చూస్తే ఈ విషయం అర్థమవుతుంది. తెలంగాణలో ఏడాది కాంగ్రెస్ పాలన లోని వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ కు ఈ సందర్భం ఒక వేదికైంది. మరోవైపు, తెలంగాణ ఏర్పాటు ఘనత తమదే అని కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లే కార్యక్రమం చేపట్టింది. తెలంగాణ ఏర్పాటుపై నాటి హోం మంత్రి చిదంబరం తెలంగాణ ప్రకటన రోజు 2009, డిసెంబర్ 9ని బీఆర్ఎస్ దీక్షా దివస్ కన్నా బలంగా ..ఘనంగా నిర్వహించాలన్న పట్టుదలతో కాంగ్రెస్ ఉంది. అంటే ఇప్పుడు తెలంగాణలో ఉత్సవాల రాజకీయం జోరుగా నడుస్తోందన్నమాట. చిదంబరం ప్రకటన వెలువడిన రోజును కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిన రోజుగా సంబరాలు చేయబోతున్నారు. సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా ఆవిష్కరిం చబోతున్నారు. తెలంగాణ తల్లి విగ్రహం ఎట్టి పరిస్థితుల్లోనూ గతంలో బీఆర్ఎస్ ÷నైల్ చేసిన విగ్రహం కాదు. అంతే కాదు పాలనలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా మూడో తేదీన బహిరంగసభ నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నారు. అసలు తెలంగాణ అంటేనే ఓ ఎమోషన్ . పొలిటికల్ గా అది చాలా బలమైన ఆయుధం. ఇప్పుడు రెండు పార్టీలు మళ్లీ ఈ ఆయుధాన్ని తమ వద్దకు తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని అర్థమవుతోంది. టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చడం ద్వారా చాలా నష్టపోయామని అనుకుంటున్న టీఆర్ఎస్ మరోసారి పాత చరిష్మాను పొందాలంటే ఉద్యమ గుర్తులన్నీ మళ్లీ ప్రజల ముందు ఉంచాలని అనుకుంటోంది. అందులో భాగమే దీక్షాదివస్. కాంగ్రెస్ కూడా సోనియా గాంధీ అంగీకరించకపోతే అసలు తెలంగాణ వచ్చేదే కాదని తెలంగాణ తల్లి సోనియా అని అంటున్నారు. వీరి పోటాపోటీ రాజకీయం మరోసారి తెలంగాణ రాజకీయాలను వేడెక్కిస్తోంది.

# ఐక్యతే మన ఆయుధం..

మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ, నవంబర్ 29తెలుగు వెలుగు:** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు అవసరమని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉపయోగిస్తున్న ఈవీఎంలపై కూడా పలు అనుమానాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం దిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు.మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని దెబ్బ తగలడంపై కాంగ్రెస్ లోతుగా విశ్లేషిస్తోంది. పార్టీలో ఐక్యత లేకపోవడం, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం వంటివి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాయని, ఈ విషయంలో కఠిన క్రమశిక్షణ అవసరమని ఖర్గే అభిప్రాయపడ్డారు. కలిసికట్టుగా పోరాడకుండా, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటుంటే ప్రత్యర్థులను ఎలా ఓడించగలం? అని ప్రశ్నించారు. కఠిన నిర్ణయాలు తీసుకోవడం అవసరమన్న ఖర్గే, ఈ ఫలితాల నుంచి ఇప్పటికైనా పాఠాలు నేర్చుకోవాలని పార్టీ నేతలకు హితబోధ చేశారు. “పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం. ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి. ఇదే మన ఆయుధం. పార్టీ విజయమే తమ గెలుపు అని ప్రతి ఒక్కరూ అనుకోవాలి. పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుందని భావించాలి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తన పనితీరుతో నూతనోత్సాహంతో పునరాగమనం చేసింది. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మాత్రం పార్టీ ఆశించినట్లుగా లేవు. ఇండియా కూటమి పార్టీలు నాలుగు రాష్ట్రాలకు గాను రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి. కానీ మన పార్టీ పనితీరు ఆశించిన విధంగా లేదు. ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుంది” అని ఖర్గే తేల్చి చెప్పారు.”సమయానుకూలంగా వ్యూహరచన చేసి పార్టీని బలోపేతం చేసేందుకు నేతలంతా మరింతగా కష్టపడాలి. అసెంబ్లీ ఎన్నికలకు కచ్చితంగా ఏడాది ముందు నుంచే సిద్ధం కావాలి. ఓటర్ల జాబితాలను పరిశీలించాలి. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (%జుఎవీ%) ఎన్నికల ప్రక్రియను అనుమానాస్పదంగా మార్చాయి. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగేలా ఎలక్షన్ కమిషన్? వ్యవహరించాలి. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మహావికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి సాధించిన ఫలితాలు, ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోని ఫలితాలు చూసి రాజకీయ విశ్లేషకులు కన్‌ఫ్యూజన్‌లో పడ్డారు” అని ఖర్గే అన్నారు. “కాంగ్రెస్ కచ్చితంగా ఎన్నికల వ్యూహాన్ని మెరుగుపరుచుకోవాలి. క్యాంపెయిన్‌ను మెరుగుపరిచేందుకు, తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవడానికి మెరుగైన మార్గాలను అభివృద్ధి చేసుకోవాలి. దేశంలో ప్రజల ఎజెండాను అమలు చేసేందుకు కాంగ్రెస్ అధికారంలోకి రావడం చాలా ముఖ్యం. లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్? పార్టీ ఆశించిన ఫలితాలు సాధించలేదు. ఇది పెద్ద కుదుపే అని చెప్పవచ్చు. కనుక పార్టీ బలోపేతానికి కఠినమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ ఫలితాలతో నిరాశ చెందడం కాకుండా, పార్టీని బలోపేతం చేసేందుకు క్షేత్రస్థాయి నుంచి ఏఐసీసీ వరకు మార్పులు తీసుకురావాలి” అని ఖర్గే సూచించారు.

# ములుగు జిల్లాలో మరో కొత్త మండలం

మొదటి పేజీ తరువాయి

దీంతో 2019 ఫిబ్రవరి నెలలో ములుగును జిల్లాగా ప్రకటిస్తూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కానీ మల్లంపల్లి ప్రత్యేక మండల డిమాండ్ మాత్రం అలాగే పెండింగ్ లో పడిపోయింది. ఈ క్రమంలో 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మల్లంపల్లిని మండలంగా ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. కానీ వివిధ కారణాల వల్ల ఆ ప్రక్రియ తెరమరుగైంది. ఇదిలా ఉంటే అసెంబ్లీ ఎన్నికల సమయంలో స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న సీతక్క స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మల్లంపల్లి మండల ఏర్పాటు పై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ మేరకు గురువారం ప్రభుత్వం మల్లంపల్లి ని ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ 125జీవో విడుదల చేశారు. ములుగును జిల్లాగా ప్రకటించిన సమయంలో ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట మండలాలతో పాటు నూతనంగా ఏర్పాటైన కన్నాయిగూడెం, ఖమ్మం జిల్లాలోని వాజేడు, వెంకటాపురం మండలాలను కలుపుతూ మొత్తం 9 మండలాలతో ములుగు జిల్లాను ఏర్పాటు చేశారు. గురువారం ప్రభుత్వం వెలువరించిన ఉత్తర్వులతో మల్లంపల్లి జిల్లాలో పదో మండలంగా అవతరించింది. కాగా నూతనంగా ఏర్పాటైన మల్లంపల్లి మండల పరిధిలో మల్లంపల్లి, ఎండీ గౌడ్ పల్లి, పందికుంట, రాంచంద్రాపురం, కొడిశలకుంట, శివతండా, ముద్దునూరు తండా, దేవ నగర్, గుర్తూరు తండా, శ్రీనగర్ గ్రామపంచాయతీలు కొనసాగనున్నాయి. ప్రత్యేక మండలం ఏర్పాటు కోసం ఇక్కడి ప్రజలు కొన్నేళ్ళుగా ఎదురు చూస్తుండగా.. ప్రభుత్వం ఇచ్చిన జీవో తో స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. వాస్తవానికి మల్లంపల్లిని ములుగు మాజీ జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ నేత, దివంగత కుసుమ జగదీష్ పేరున ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. కానీ ప్రభుత్వం మల్లంపల్లి పేరుతోనే జీవో విడుదల చేయగా.. కొందరు బీఆర్ఎస్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే స్థానికులు మాత్రం మల్లంపల్లిని ప్రత్యేక మండలం చేయాలనే డిమాండ్ తో చేసిన పాదయాత్రలు, ధర్నాలు, నిరసనలకు ఎట్టకేలకు మోక్షం కలిగిందంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఇచ్చిన హామీని నెరవేర్చిన రాష్ట్ర మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

## తెలంగాణ రాష్ట్ర సమితికి
# జన్మస్థలం కరీంనగర్

మొదటి పేజీ తరువాయి

దొంగ మాటలు, నంగనాచి కబుర్లు చెప్పి నువ్వు గెలవచ్చు కానీ.. ఏ రోజుకైనా తెలంగాణ చరిత్ర రాసిన రోజు కేసీఆర్ హిమాలయ పర్వతమంతా ఎత్తులో ఉంటే.. కనీసం ఆయన కాలి గోటికి కూడా సరిపోని పాత్రలో ఉంటావనేది అక్షర సత్యమని చెప్పారు. దమ్ముంటే నీ ఏడాది పాలనపై ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకునేందుకు రాష్ట్రంలోని ఏ ఊరికైనా, ఏ తండాకైనా, ఏ బస్తీకైనా వెళ్లమని సవాలు విసిరారు. కాంగ్రెస్ ఏడాది పాలనతో తెలంగాణలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరని కేటీఆర్ అన్నారు. ఆఖరకు గురుకులాల్లో ఉండే పిల్లలు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. హాస్టల్‌లో బువ్వ తిని ఆస్పత్రి పాలయ్యే పరిస్థితి ఉందని మండిపడ్డారు. హాస్టల్ విద్యార్థులు తిండి కోస ం అలమటిస్తున్నారని అన్నారు. ఇది ఏడాది పాలనలో రాష్ట్ర పరిస్థితి అని అన్నారు. ఈ పాటి దానికి విజయోత్సవాలు చేసుకుంటున్నారని మండిపడ్డారు. వచ్చే నాలుగేళ్లు ప్రజల పక్షాన ఉద్యమిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు.

## ప్రభుత్వ ఏర్పాటుపై
# సానుకూల చర్చలు

మొదటి పేజీ తరువాయి

మిత్రపక్షాల మధ్య మంచి సమన్వయం ఉందన్నారు. త్వరలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కాగా, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. కూటమిలోని బీజేపీకి 132 సీట్లు, షిండే సేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో అత్యధిక సీట్లు సాధించిన బీజేపీనే ఈసారి సీఎం పదవి చేపట్టబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్న బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీసే మహా తదుపరి ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీ అధిష్ఠానం ఈ మేరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేతో పాటు ఎన్డీఏ పక్షాలకు స్పష్టతనిచ్చినట్లు తెలుస్తున్నది. ఇక ముఖ్యమంత్రితోపాటు సగానికిపైగా మంత్రి పదవులను బీజేపీ తన వద్దే ఉంచుకోనున్నట్లు తెలిసింది. మహారాష్ట్రలో సీఎంతో సహా అత్యధికంగా 43 మంది మంత్రులను నియమించుకునే వీలుంటుంది. ఇందులో షిండే నేతృత్వంలోని శివసేనకు12, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 9 మంత్రి పదవులు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇందులో షిండే వర్గానికి మూడు కీలక మంత్రిత్వ శాఖలు దక్కే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పట్టణాభివృద్ధి, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, జలవనరులు లభించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది.

## యూనివర్శిటీ ఛాన్సలర్‌గా
# గవర్నర్ బదులు సీఎం..

మొదటి పేజీ తరువాయి

పంచాయత్ రాజ్ విశ్వవిద్యాలయం సవరణ చట్టానికి మంత్రివర్గం సమ్మతి తెలిపిందని చెప్పారు. ఇప్పటి వరకు ఛాన్సలర్‌గా గవర్నర్ ఉండగా, ఈ సవరణతో ఛాన్సలర్‌గా ముఖ్యమంత్రి ఉంటారని అన్నారు. దీంతో ఛాన్సలర్ అధికారాలన్నీ సీఎంకు బదిలీ అవుతాయని తెలిపారు. ప్రస్తుతానికి ఈ యూనివర్సిటీకి మాత్రమే ఈ సవరణ వర్తిస్తుందని చెప్పారు. మిగతా యూనివర్సిటీల ఛాన్సలర్ మార్పుపై కూడా త్వరలో చర్చిస్తామని అన్నారు. అయితే ఈ బిల్లును గవర్నర్ ఆమోదించాల్సి ఉంది.మరోవైపు కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ స్థానంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కొత్త ఛాన్సలర్‌గా నియమిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆ రాష్ట్రంలో ప్రతిపక్షమైన బీజేపీ శుక్రవారం ఖండించింది. రాష్ట్రంలోని ఉన్నత విద్యావ్యవస్థను రాజకీయం చేసి అస్థిరపరిచే ప్రయత్నంగా ఆరోపించింది. ప్రభుత్వ నిర్ణయం గవర్నర్ అధికారాలను దెబ్బతీసేందుకు, రాజ్యాంగ నిర్మాణాలకు విఘాతం కలిగించే కుట్ర అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర విమర్శించారు.

## సిద్దిపేటలో రాష్ట్ర సాధనలో
# దీక్ష చేయని వారు లేరు

మొదటి పేజీ తరువాయి

సిద్దిపేటలో నిర్వహించిన దీక్షా దివాస్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డితో పాటు భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి హరీశ్‌రావు పాలాభిషేకం చేశారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో మన భాగస్వామ్యం.. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నంత గొప్పదని చెప్పారు. రేవంత్ ఏనాడైనా జై తెలంగాణ అన్నాడా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఒక్క ఉద్యమ కేసైనా ఉన్నదా అని అడిగారు. తమ మీద వందల కేసులు నమోదు చేశారని తెలిపారు. ఇచ్చిన తెలంగాణ ప్రకటనను కాంగ్రెస్ సర్కార్ వెనక్కి తీసుకున్నప్పుడు ఉద్యమం ఉవ్వెత్తున మొదలైందని.. అప్పుడు ఎమ్మెల్యేలంతా రాజీనామా చేయాలని తెలంగాణ ప్రజలు డిమాండ్ చేశారని గుర్తుచేశారు. అప్పుడు రాజీనామా చేయకుండా రేవంత్ రెడ్డి పారిపోయిండని విమర్శించారు. ఇప్పటి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా రాజీనామా చేయలేదని తెలిపారు. రేవంత్ రెడ్డి మీద ఉద్యమ కేసులు లేవు కానీ.. ఓటుకు నోటు కేసు మాత్రం నమోదైందని హరీశ్‌రావు అన్నారు. అలాంటి రేవంత్ రెడ్డి కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తారా అని మండిపడ్డారు. తెలంగాణలో రేవంత్ రెడ్డిపై మరకలు వెంటాడుతూనే ఉంటాయని అన్నారు.

## మండలి ఎన్నికలకు
# రంగం సిద్ధం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో మండలి ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ల స్థానాలకు ఎంపిక షురూ అయ్యింది. కరీంనగర్–నిజామాబాద్–మెదక్–ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత జీవన్‌రెడ్డికే ఛాన్స్ ఇవ్వాలని తీర్మానం చేసింది టీపీసీసీ. వచ్చే ఏడాది శాసనమండలిలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అందులో ఒకటి గ్రాడ్యుయేట్ కాగా, మరో రెండు టీచర్ల స్థానాలు ఉన్నాయి. గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేరును ఖరారు చేయాలని కాంగ్రెస్ ముఖ్యనేతలు పార్టీ హైకమాండ్‌ను కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేసింది. గురువారం గాంధీభవన్‌లో జరిగిన సమావేశానికి మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సహా సీనియర్ నాయకులు హాజరయ్యారు. పీసీసీ అధ్యక్షుడు ముఖేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పలువురు మంత్రులు హాజరయ్యారు.జీవన్ రెడ్డి పోటీకి రెడీగా ఉంటే ఆయన పేరు హైకమాండ్ కు పంపిస్తామన్నారు అధ్యక్షుడు ముఖేష్ కుమార్. ఒకవేళ ఆయన పోటీకి ఆసక్తి చూపకుంటే మరో అభ్యర్థి ఎంపిక కోసం ముఖ్యమంత్రితో చర్చిస్తామన్నారు. అప్పుడు సీనియర్ మంత్రులతో కలిసి ఓ కమిటీ వేస్తామన్నారు. ఈలోగా సాధ్యమైనంత ఎక్కువమంది పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించేలా ఆ జిల్లాల ఇన్ ఛార్జ్ మంత్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. జీవన్‌రెడ్డి 2018లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. వచ్చే ఏడాది మార్చితో ఆయన పదవీకాలం ముగియనుంది. ఎమ్మెల్సీ ఎన్నికలను అధికార పార్టీకి ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం 42 అసెంబ్లీ సెగ్మెంట్‌లను కలిగి ఉంది. పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు సమన్వయంతో పని చేయాలని ఆదేశించింది టీపీసీసీ.

## గురుకులాల్లో కుట్రల వెనుక
# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉంది

మొదటి పేజీ తరువాయి

ఆమె మీడియాతో మాట్లాడుతూ... సంక్షేమ హాస్టళ్లను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. హాస్టళ్లలోని విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక హాస్టల్లో ఓ విద్యార్థిని చనిపోయిందన్నారు. బాధిత విద్యార్థినికి ప్రత్యేక వైద్య సదుపాయం అందించామన్నారు. దురదృష్టవశాత్తూ చనిపోయిందన్నారు. ఆమె మృతిపై రాజకీయం చేయవద్దని కోరారు. బీఆర్ఎస్ హయాంలో హాస్టళ్లలో భోజనంలో పురుగులు వచ్చేవన్నారు. సంక్షేమ హాస్టళ్లలో సదుపాయాలు కొరవడినా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. విద్యార్థిని మృతిని రాజకీయం చేయవద్దని కోరారు. కేటీఆర్ ఏదో తప్పు చేసినట్లున్నాడని, అందుకే జైలుకు పోతానని పదేపదే అంటున్నాడని మంత్రి అన్నారు. గిరిజనుల కోసం జైలుకు పోతానంటున్నాడు... మూసీ నది కోసం జైలుకు పోతానని అంటున్నాడు... కానీ తాను చేసిన తప్పులకు జైలుకు పోతానని కేటీఆర్‌కు తెలుసు... అందుకే ప్రజల కోసం జైలుకు పోతానని అంటున్నాడని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో తాను కూడా ఎమ్మెల్యేగా ఉన్నానని, కానీ కేసీఆర్ లేదా కేటీఆర్ ఎప్పుడైనా ఎమ్మెల్యేలను కలిసి సమస్యలు విన్నారా? అని ప్రశ్నించారు. కనీసం వారు మంత్రులకు కూడా దొరకలేదని విమర్శించారు. కానీ ఈరోజు నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజలు ఐదేళ్లు పాలించాలని అధికారం ఇస్తే ప్రభుత్వాన్ని దింపుతానని సైకోరావు అనడం విడ్డూరమని కేటీఆర్‌ను ఉద్దేశించి అన్నారు.

# ఘనంగా దీక్షా దివస్ సంబురాలు ...

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**




సంగారెడ్డి కంది బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో దీక్షా దివస్ జిల్లా ఇంచార్జి దేవి ప్రసాద్ రావు గారి సమక్షంలో వైభంగా దీక్షా దివస్ వేడుకలు ... సంగారెడ్డి పట్టణం లో గులాబీ బైండింగ్ లతో, దీక్షా దివస్ ఫ్లెక్సీ లతో, పార్టీ జెండాలతో సంగారెడ్డి పట్టణం గులాబీ మాయం. ...ముందుగా ఐబీ అమరవీరుల స్థూపానికి పూలు వేసి నివాళి అర్పించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు, దేవి ప్రసాద్ రావు గారు. ..ఉద్యమం రోజునాటి కొన్ని జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ.. ఉద్యమ కాలం నాటి చిత్రాలను ప్రదర్శించారు...అనంతరం జిల్లా పార్టీ కార్యాలయ ఆవరణలో పార్టీ జెండా ఎగరావేసి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలు వేసి, ఉద్యమ నాయకుడు కెసిఆర్ గారి చిత్రపటానికి పార్టీ శ్రేణులతో కలసి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్ గారు, మాణిక్ రావు గారు, దేవి ప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్యే లు చంటి క్రాంతి కిరణ్ గారు, భూపాల్ రెడ్డి గారు మాజీ జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డిగారు . ..ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు మాట్లాడుతూ... తెలంగాణ చరిత్రను మలుపు తిప్పిన రోజు.. తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో అన్న నినాదంతో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉద్యమ నాయకుడు కేసీఆర్ గారు ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా నవంబర్ 29, 2009న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు. ..

**కేసీఆర్ గారి చారిత్రాత్మక దీక్షకు నేటికి 15 ఏండ్లు పూర్తి...**

తెలంగాణ ఉద్యమంలో సదాశివపేటకు చెందిన కృష్ణ ,శంకర్ పోలీసుల కాల్పుల్లో మరణించారని గుర్తు చేశారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అబ్బదాల మీద పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు...

దేవి ప్రసాద్ రావు గారు మాట్లాడుతూ...రాదు అనుకున్న తెలంగాణను సాధించిన ఘనత కెసిఆర్ గారికే దక్కుతుంది. ...రేవంత్ రెడ్డి ప్రభుత్వం కెసిఆర్ నామరూపాలు లేకుండా చేస్తాం, కెసిఆర్ పేరు లేకుండ చేస్తాం అని కలలు కంటున్నారు...తెలంగాణ చరిత్ర ఉన్నంత వరకు కెసిఆర్ చరిత్రను ఎవరు చేరపలేరు...రేవంత్ కు పాలనపై... సోయిలేదు అన్ని వర్గాల ప్రజలను గ్యారంటీ లతో మోసం చేశారు...రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై సంవత్సరం లోనే వ్యతిరేకత మొదలైంది.. కెసిఆర్ గారి నాయకత్వంలో రానున్న ఎన్నికల్లో జిల్లాలో గులాబీ జెండా ఎగరావేయాలి...

## మద్రి గ్రామంలో టొరెంటో గ్యాస్ ఏజెన్సీ పైప్ లైన్ తవ్వకాలను నిలిపివేసి గ్యాస్ పైపులైన్ నిలుపుదల చేయ్యాలి

**మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్**

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

జహీరాబాద్. కోహిర్ మండల పరిధిలోని మద్రి గ్రామ శివారు పొలల నుంచి గ్రామానికి అనుకోని టొరంటో గ్యాస్ ఏజెన్సీ వారు రాత్రికి రాత్రి పైప్ లైన్ కనెక్షన్ ఇస్తున్న విషయాన్ని గ్రహించి గతకొద్దీ రోజులుగా నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా చేసిన విషయం తెలిసిందే. శుక్రవారం నాడు జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా చంద్రశేఖర్ గారి కార్యాలయంలో మద్రి గ్రామస్తులు టొరెంటో గ్యాస్ ఏజెన్సీ అక్రమ తవ్వకాలను నిలిపివేసి గ్యాస్ పైపులైన్ నిలుపుదల చేయ్యాలని విజ్ఞప్తి చేయడంతో స్పందించిన నియోజకవర్గ ఇంచార్జ్ డా చంద్రశేఖర్ గ్రామస్తులతో కలిసి టొరెంటో గ్యాస్ పనులు జరుగుతున్న స్థలాన్ని పరిశీలించి గ్రామస్తులకు అండగా నిలిచి ఎవరికి ఎలాంటి నష్టం జరగకుండా ఉన్నత అధికారులతో మాట్లాడి గ్రామస్తులకు న్యాయం జరిగే విదంగా చర్యలు తీసుకొంటమని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో న్యాల్కల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కోహిర్ అధ్యక్షుడు శంషీర్ అలీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఆర్షద్ అలీ, వైస్ ఎంపిపి షాకిర్ అలీ, ఎంపిటిసి అబ్దుల్ హన్నన్ జావిద్, మల్లన్న పాటిల్, సంగరెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పి నర్సింలు, మొహమ్మద్ ఎక్బాల్, వినోద్ రాథోడ్, పట్టణ కాంగ్రెస్ యువ నాయకులు పబ్బతి రాకేష్ గుప్త, తదితరులు పాల్గొన్నారు.



## పింఛన్ల పంపిణీలో దళిత గిరిజనులకు అన్యాయం జరుగుతుంది

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిది**

పంపిణీ చేసే పింఛన్లలో దళిత గిరిజనులకు అన్యాయం జరుగుతొందని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మండిపడ్డారు. శుక్రవారం కళ్యాణ్ దుర్గం పట్టణంలోని ఆర్%ఛ%బి గెస్ట్ హౌస్ లో సాకే హరి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రకాల పింఛన్ల పంపిణీలో దళిత గిరిజనులకు అన్యాయం జరుగుతోందని దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడులి గారు సమీక్షించి న్యాయం చేయాలని కోరారు.ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఎస్సీ,ఎస్టీలనే టార్గెట్ చేసుకొని నోటీసులు ఇచ్చి పింఛనుకు అనర్హులు మీరని భయ పెట్టడం జరుగుతుందన్నారు.వృద్ధాప్య, వికలాంగులు,వితంతువులనే విషయం బహిరంగంగా కనిపిస్తున్న రాజకీయరంగు పులిమి పింఛన్లు ఆపడం చాలా అన్యాయం అన్నారు.ఇదే విషయాన్ని గతంలో మడకశిరకు మొదటిసారి పింఛన్లు పంపిణీ చేయడానికి వచ్చినప్పుడు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళదామని ప్రయత్నిస్తే అర్ధరాత్రి అరెస్టు చేయడం జరిగిందని వాపోయారు. అప్పట్నుంచి ఎస్సీ,ఎస్టీల పై పింఛన్ కిరికిరి జరుగుతూనే ఉందన్నారు. ఇక దప్పు కళాకారులు,చర్మ కళాకారుల పింఛన్లు సంగతి ఆ దేవుడికే ఎరుకన్నారు.ఏకంగా కూటమి ప్రభుత్వ నాయకులు మేము చెప్పినట్లు వినాలి లేదంటే తమ ఇళ్ల దగ్గరకు వస్తేనే పింఛన్లు ఇస్తామని అర్హులైన పింఛన్దారులకు హెచ్చరికలు ఇవ్వడం భావ్యం కాదన్నారు.ఇంతేకాక ఎస్సీ,ఎస్టీల పై దాడులు దౌర్జన్యాలు నిత్యం కొనసాగుతూనే ఉండడం వాటిని అరికట్టడంలో కూడా నిర్లక్ష్యం జరుగుతుందన్నారు.ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. సమావేశంలోజేఏసీ తాలూకా ఇన్చార్జి చెలిమప్పజిల్లా నాయకులు దొన తిమ్మప్పఓబులేసు.ఈశ్వరయ్య.నారాయణ. చెన్నమల్ల.నారాయణస్వామి. రామకృష్ణ.దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి అవార్డు సాధించి పెట్టిన వైద్య సిబ్బందికి మాదిరి ప్రిథ్వీరాజ్ అభినందనలు

**తెలుగు వెలుగు ప్రతినిధితెలుగు వెలుగు పటాన్చెరు 2024 నవంబర్ 29**

స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వారికి అభినందన సభ.

పటాన్ చెరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి జాతీయ స్థాయిలో అవార్డు రావడం పట్ల ఎండిఆర్ ఫౌండేషన్ కో -ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వారికి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాదిరి ప్రిథ్వీరాజ్... అవార్డు రావడానికి కృషి చేసిన వైద్యులు, సిబ్బందిని సత్కరించి, వారిని అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ... రోగులకు మెరుగైన సేవలు అందేలా చూడాలని ఆయన ఆకాంక్షించారు.శ్రీ టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి.. ఇటీవల కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ సెంట్రల్ క్వాలిటీ సూపర్వైజర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ సమీక్షలో మొదటి ప్రయత్నంలోనే జాతీయస్థాయిలో 7వ స్థానం సాధించింది.



## ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు రైతు పండుగ వేడుకల్లో

**ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ**

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 29)**

కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రైతులకు స్వీట్లు తినిపించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,మానకొండూర్ నియోజకవర్గం బెజ్జంకి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మీడియా సమావేశం నిర్వహించి రైతులకు మిఠాయిలు తినిపించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తున్నాం..కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మహాబుబూనగర్ జిల్లాలో పెద్ద ఎత్తున మూడు రోజుల పాటు రైతు సదస్సులు ఏర్పాటు చేశాం..అధికారంలోకి వచ్చిన పది నెలల్లో పద్దెనిమిది వేల కోట్ల రైతు రుణమాఫీ చేశాం కొన్ని సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ నాలుగు లక్షల రైతులకు రేపు రుణమాఫీ చేయబోతున్నాం..సన్న వడ్లు పండించిన రైతులకు 500 బోనస్ అందిస్తున్నాం ధాన్యం కొనుగోలు చేసిన మూడు రోజుల్లోనే రైతుల అకౌంట్ లో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు.రైతు భరోసా విషయంలో కూడా మంత్రివర్గ ఉప సంఘం వేసి అందరి అభిప్రాయాలు సేకరించారు వచ్చే జనవరి లోపు రైతు భరోసా విధివిధానాలు ప్రకటించి త్వరలోనే అది కూడా ఇస్తామని అన్నారు.రైతులు ఎవరు ఆధైర్య పడకుండా ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని ఇంకా నాలుగు ఏండ్లలో ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తామని తెలిపారు.



## ప్రాణాల్ని లెక్క చేయక తెలంగాణ సాధించి పెట్టిన ధీరుడు కేసీఆర్!!.

**దీక్షా దివస్ వేడుకల్లో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్.**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా, తెలంగాణ స్వరాష్ట్ర కల సాకారమయ్యేలా పోరాడిన గొప్ప యోధుడు కేసీఆర్ అని బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ గుర్తు చేశారు. దీక్షా దివస్ సందర్భంగా సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు ఆయన హాజరయ్యారు. పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దేవిశ్రీ ప్రసాద్ గారు, జడ్పీ మాజీ అధ్యక్షురాలు మంజుశ్రీ జైపాల్ రెడ్డి గారు, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు గారు, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గారు, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు, సింధు ఆదర్శ్ రెడ్డి గారు, బల్ రెడ్డి గారు, సోమి రెడ్డి గారు, మాజీ జెడ్పిటిసి గడిల శ్రీకాంత్ గౌడ్ గారు, బుచ్చి రెడ్డి గారు సహా సీనియర్ నేతలు హాజరయ్యారు. పటాన్ చెరు నియోజకవర్గం నుంచి మాదిరి ప్రిథ్వీ రాజ్ తన అనుచరులు, పార్టీ కార్యకర్తలతో కలిసి ఈ వేడుకల్లో పాలు పంచుకున్నారు. తెలంగాణ ప్రజలను ఒక్కతాటిపై నడిపి స్వరాష్ట్ర కలను కేసీఆర్ సాకారం చేసే క్రమంలో చోటు చేసుకున్న కీలక ఘట్టాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పార్టీ జెండా ఆవిష్కరించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.




## మండల స్థాయిలో గణిత ప్రతిభా పరీక్ష నిర్వహణ

**-ఎన్.శంకర్,మండల విద్యాధికారి సదాశివపేట మండలం.**

**( సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

సదాశివపేట మండల స్థాయిలో వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల సదాశివపేట నందు "తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో గణిత ప్రతిభా పరీక్ష నిర్వహించడం జరిగిందని,మండలంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి తెలుగు మరియు ఆంగ్ల మాధ్యమాల నుండి ముగ్గురు విద్యార్థులు ఈ పరీక్షకు హాజరైనారని తెలిపారు. కార్యక్రమంలో ముందుగా ఈ ప్రశ్నా పత్రంను విడుదల చేయడం జరిగిందని, విద్యార్థుల యొక్క గల గణితం ప్రతిభాన్వేషణకు మరియు పోటీ సామర్థ్యాలను పెంచుటకు ఈ టారెంట్ పరిక్ష ఉపయోగపడుతుందని, తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం(టి.యం.ఎఫ్)ను అభినందించడం జరిగిందని తెలిపారు.

**తెలుగు మీడియం నుండి విజేతలు:** 1.కె.భవాని- జడ్పిహెచ్ఎస్-వెల్టూర్,2.ఎం.రేణుక జెడ్పిహెచ్ఎస్-వెల్టూర్,3.పి.అక్షయ- జడ్పిహెచ్ఎస్-ఆత్మకూర్,

**ఆంగ్ల మాధ్యమం నుండి విజేతలు:**

1.జి చందన జెడ్పిహెచ్ఎస్-ఆత్మకూర్,2.త్వసీం ఫాతిమా జడ్పిహెచ్ఎస్-ఆరూర్,3.బి.ప్రథీప్ కుమార్- జెడ్పిహెచ్ఎస్-కొల్కూర్,

**రెసిడెన్షియల్ పాఠశాల విభాగం నుండి** 1.సిద్ధార్థ, 2.అభిషేక్ కన్న,3.వంశి విజేతలుగా నిలిచారని,ఈ పోటీలో విజేతలు, ఉర్దూ మీడియం విద్యార్థులు పాఠశాల స్థాయిలో విజేతలు, జిల్లా స్థాయిలో పరీక్షలో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఎంలు ఉమారాణి,జి. సురేష్, టీఎంఎఫ్ రాష్ట్ర బాధ్యులు, మండల బాధ్యులు,గణిత ఉపాధ్యాయులు,సిఆర్పి రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్. శంకర్ తెలిపారు.



## దీక్ష దక్షుడు కెసిఆర్

**మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 29 తెలుగు వెలుగు :**

వికారాబాద్ జిల్లా బి ఆర్ స్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అధ్యక్షతన ఎమ్మెల్సీ, దీక్ష దివాస్ వికారాబాద్ జిల్లా ఇంచార్జి నవీన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి,రోహిత్ రెడ్డి,బి ఆర్ స్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని ఎన్నెపల్లిలో గల బి ఆర్ స్ భవన్ బి ఆర్ స్ జిల్లా పార్టీ కార్యాలయం నందు దీక్ష దివాస్ ఘనంగా నిర్వహించడం జరిగింది.కార్యక్రమం లో భాగంగా ముందుగా జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా సమీపంలో గల అమరవీరుల స్థూపం దగ్గర అంజలి ఘటించారు అనంతరం తెలంగాణ తల్లికి పూలమాల వేసి, కెసిఆర్ చిత్ర పఠానికి పాలాభిషేకం చేసారు.దీక్ష దివాస్ లో భాగంగా ఆనాటి ఉద్యమాన్ని గుర్తుచేసుకునెందుకు బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో పెద్ద ఎత్తున ఉద్యమ కాలం నాటి ఫొటో ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించారు.ఉద్యమ కారులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అందరు పార్టీ కార్యాలయం లో కలుసుకుని ఆరోజు నాటి స్మృతులని గుర్తుచేసుకున్నారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అంటూ పంతం పట్టి నవంబర్ 29 ఆమరణ నిరాహారదీక్ష చేసి తెలంగాణ రాష్ట్ర సాధనకు అంకురార్పణ చేశారని దీక్ష దివాస్ గా జరుపుకుంటున్నామని అందరికి తెలియజేయాలని కోరారు.ఆనాటి కెసిఆర్ నిస్వార్థ ఉద్యమ నేపథ్యం నేటి యువత అందరికి తెలియజేయాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పని ఇక ముగిసిందని త్వరలో మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందన్నారు.సమావేశం చివర్లో ఉద్యమ కారులందరికి సన్మాన చేసి కార్యక్రమాన్ని ముగించారు.



# తల్లి కొడుకుల ప్రాణాలకు కారకులైన వారిపై కేసు నమోదు..

## రిమాండ్ కు తరలింపు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా, 29, నవంబర్**

సంగారెడ్డి జిల్లా అందోలు మండలం చింతకుంట మంజీరా నదిలో దూకి తల్లి, కొడుకులు అత్మహత్యకు పాల్పడిన ఘటనలో కారకులైన గ్రామస్తులపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు జోగిపేట సిఐ అనిల్ కుమార్ ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. మంమృతుని తండ్రి యాదయ్య జోగిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ నెల 24వ తేదీన (ఆదివారం) చింతకుంటకు చెందిన చాంద్‌పాషా ఇంట్లో జరిగిన విందుకు సంగారెడ్డికి చెందిన బంధువులు టాటా ఏసీ ఆటోలో హాజరుకాగా, అదే రోజు రాత్రి ఆటో కనిపించలేదు. గ్రామానికి చెందిన వడ్ల శ్యామ్ ఆటోను ఎత్తుకెళ్లాడని సోమవారం చింతకుంట గ్రామ పెద్దలకు తెలియజేశారు. దీంతో గ్రామ పెద్దలు మంగళవారం వడ్ల శ్యామ్ కుటుంబీకులను పిలిపించి పంచాయితీ నిర్వహించారు. ఆటోను చోరీకి పాల్పడినందుకు గాను గ్రామ పెద్దలు రూ.5 లక్షల జరిమానాను చెల్లించాలంటూ వడ్ల శ్యామ్, అతని కుటుంబీకులపై ఒత్తిడి తీసుకొచ్చారని పెర్కోన్నారు.




# టీజీఐఐసీ చైర్మన్ కు వినతి పత్రం అందజేసిన

## సదాశివపేట పట్టణ పద్మశాలి కుల సంఘం సభ్యులు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ గారి విగ్రహమును సదాశివపేట పట్టణంలో శివశక్తి లాడ్జి పక్కన దుర్గమ్మ మందిరమునకు వెళ్లే కందకం రోడ్డు జంక్షన్ లో ఏర్పాటు చేయుటకు స్థలము టీజీఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మల జయప్రకాష్ రెడ్డి వినతి పత్రం అందజేశారు వారు సానుకూలంగా స్పందించి త్వరగా జరిగేటట్లు చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం,ప్రధాన కార్యదర్శి నక్క ప్రభాకర్,గుణాల సంజీవ్,బిట్ల ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు




# ప్రాక్టీసు చేస్తే గణితం సులభమే

## మర్పల్లి మండల విద్యాధికారి అంజిలయ్య

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 29 తెలుగు వెలుగు :**

గణితం అంటే అధైర్య పడొద్దు,ప్రాక్టీసు చేస్తే గణితం సులభంగా వస్తుందని మర్పల్లి మండల విద్యాధికారి అంజీలయ్య అన్నారు. గురువారం మర్పల్లి మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్గనైజర్ ఎం.డి.మోసిన్ ఆధ్వర్యంలో పదవ తరగతి మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష నిర్వహించారు.ఈ పరీక్షలో మొత్తం 40 మంది విద్యార్థులకు గాను 37 మంది విద్యార్థులు పాల్గొన్నారు.పరీక్ష అనంతరం ప్రతి మీడియం నుంచి 3(ముగ్గురి చొప్పున) మొత్తం ఏడుగురిని జిల్లా స్థాయికి ఎంపిక చేసి ప్రశంసా పత్రలతో పాటు మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎంఈఓ మాట్లాడుతూ.. విద్యార్థులు జిల్లా స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. అనంతరం మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ ఆర్గనైజర్ ఎండి మోసిన్ మాట్లాడుతూ..ఈ గణిత ప్రతిభ పరీక్షలో ఎంపిక కానీ విద్యార్థులు అధైర్య పడొద్దని,గంట పాటు జరిగిన పరీక్షలో మీరు ప్రతిస్పందించిన దాని ఫలితమే ఈ రిజల్ట్ అని తెలియజేస్తూ, గణితం అంటే కష్టమని భావించకుండా ఇష్టంతో చదివి ముందు జరగబోయే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లాస్థాయిలో ఎంపికయిన విద్యార్థులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మండల స్థాయిలో మున్ముందు ఇలాంటి టాలెంట్ టెస్టులు మరిన్ని నిర్వహించి విద్యార్థులు గణితంలో రాణించేందుకు చేస్తానని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఎం శ్రీనివాస్ రావు, బి రామానందం, బి బాలేశ్వర్, ఎం.గోవర్ధన్ చారి, కె. శ్రీశైలం, పి. నర్సింలు, క్రాంతి కుమార్, శ్రీనివాస్ రావు, రాజేశ్వర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.




### పొగ మంచులో ప్రయాణం ప్రమాదకరం, యాక్సిడెంట్లు జరిగే అవకాశం కలదు,

# పరిమితవేగంతో ప్రాణాలకు రక్షణ

## జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

**సంగారెడ్డి జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు**

ఉశునోగ్రతలు కనిష్ట స్థాయికి చేరి, పొగమంచు దట్టంగా కమ్మేస్తుంటుందని, రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించని పరిస్థితులు ఏర్పడతాయని, ఈ సమయంలోనే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. వాహనాల నుంచి వెలుపడే పొగ కారణంగా మంచు మరింత దట్టంగా కమ్ముకొని ఉదయం 8 గంటలైన రోడ్డు సరిగ్గా కనిపించకపోవడం వలన ఈ సమయాల్లో ప్రయాణం ప్రమాదకరంగా మారే అవకాశం ఉంటుందన్నారు. వాహనానికి లైట్లు వేసుకున్నా.. కొంత దూరంలో ఉన్న వాహనాలు కూడా దగ్గరకు వచ్చే వరకు కనిపించవని, వేగంగా ప్రయాణం చేస్తే యాక్సిడెంట్లు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. వాహనదారులు పరిమిత వేగంతో ప్రయాణిస్తే ప్రమాదాలు జరగకుండా నియంత్రించే అవకాశం ఉంటుందన్నారు. అధిక వేగంలో ఉన్న వాహనం సడన్ బ్రేక్ వేయడం వల్ల బోల్తా పడడం, ఇతర వాహనాలను ఢీకొట్టడం జరుగుతుందని, వాహనదారులు తక్కువ స్పీడ్‌లో ఉంటే ఎదురుగా వచ్చే వాహనాన్ని గుర్తించి, ప్రమాదం జరగకుండా జాగ్రత్త పడడానికి అవకాశం ఉంటుదన్నారు. అందుకే చలికాలంలో డ్రైవింగ్ చేసేప్పుడు వాహనాల హెడ్‌లైట్లు, ఇండికేటర్లు వేసుకోవాడం శ్రేయస్కరం, అత్యవసరమైతే తప్ప, ప్రయాణాలు చేయకూడదని, పొగ మంచులో ప్రయాణాలకు దూరంగా ఉండాలన్నారు.ముఖ్యంగా రైతులు వరి ధాన్యం కుప్పలు రోడ్ల పై ఆరబెట్టకూడదు. రోడ్లపై రైతులు ధాన్యం కుప్పలు ఆరబోయడం ప్రమాదాలకు దారి తీస్తుందని, ధాన్యం కుప్పలు రోడ్లపై ఆరబోయడం వల్ల ఒకే దారిలో ఎదురెదురుగా ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. రాత్రి పూట దారి వెంట అజాగ్రత్తగా ప్రయాణిస్తే ప్రమాదాలు తప్పవని వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని అని తెలిపారు. ధాన్యం కుప్పల కారణంగా ప్రమాదాలు జరిగితే




సంబందిత రైతులపై కేసులు నమోదు చేస్తామని సూచించారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రాణాలు పోతుంటే ఆ నష్టం పూడ్చలేనిదని రైతులు గుర్తుంచుకోవాలన్నారు. కావున రైతులు ఆలోచించి ధాన్యం కుప్పలను రహదారులపై పోయకుండా ధాన్యం ఆరబెట్టేందుకు కల్లాలను లేదా ఇతర ప్రత్యాన్మయ మార్గాలను ఎంచుకోవాలని జిల్లా ఎస్పీ గారు రైతులకు సూచించారు.

# ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 29 తెలుగు వెలుగు :**



శుక్రవారం సిడిఎంఎ ప్రధాన కార్యాలయం నుండి పురపాలక పరిపాలన కమిషనర్ అండ్ డైరెక్టర్ టీ.కే. శ్రీదేవి ప్రజాపాలన విజయోత్సవాలపై అదనపు కలెక్టర్లు, మెప్మా పీడీలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాలపై ఆమె పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి అదనపు కలెక్టర్ సుదీర్ మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా డిసెంబర్ 3వ తేదీన జిల్లా కేంద్రంలో 2కే రన్ నిర్వహించాలన్నారు. మున్సిపాలిటీ పరిధిల్లో సుందరీకరణ కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. అదేవిధంగా విద్యుత్తు దీపాలతో ప్రధాన కూడళ్ళు, కార్యాలయాలను అలంకరించాలని ఆయన తెలిపారు. మహిళా సంఘాల గ్రూపులకు రుణాల చెక్కులను అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో మెప్మా పిడి రవికుమార్, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ అహ్మద్, విక్రమ్ సింహరెడ్డి, వెంకటయ్య, బలరాం నాయక్, టౌన్ మిషన్ కోఆర్డినేటర్లు వెంకటేష్, రాజేంద్రప్రసాద్, భాగ్యలక్ష్మి లు పాల్గొన్నారు.




# ఫార్మాసిటీ ని రేవంత్ రెడ్డి సర్కార్ వెనక్కి తీసుకుందని

## బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు టైగర్ భూమొల్ల కృష్ణయ్య

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 29 తెలుగు వెలుగు :**




బి ఆర్ స్ పార్టీ దెబ్బకు, లాగచేర్ల రైతుల సంఘటిత,వీరోచిత,పోరాటనికి బయపడి,పార్మ సిటీ ని రేవంత్ రెడ్డి సర్కార్ వెనక్కి తీసుకుందని, బి ఆర్ స్ పార్టీ సీనియర్ నాయకులు, బి ఆర్ టీ యూ జిల్లా అధ్యక్షులు, టైగర్.భూమొల్ల.కృష్ణయ్య అన్నారు. లగచెర్ల లో మూడు పంటలు పండే పచ్చని పొలాల్లో విషాన్ని ఛిమ్మే రసాయన కంపని నీ, రేవంత్ రెడ్డి సర్కార్ తెచ్చిందని, ఈ నిర్ణ యాన్ని లగచేర్ల రెట్కతులు, వారికి మద్దతుగా బి ఆర్ స్ పార్టీ పోరాటాము చేసిందని వారికి మద్దతుగా బి ఆర్ స్ పార్టీ నాయకులు నిలబడ్డారని, గుర్తు చేశారు. జిల్లా పోలిస్ అధికారులు, సిఎం రేవంత్ రెడ్డి మెప్పు కోసం ఒంటెడ్డు పోకడలు పోయి ,తప్పుడు కేసులు బనాయించి , విచారణ చేయకుండానే , రైతులను అన్యయంగా జైళ్ళకు పంపిందని గుర్తు చేశారు. రెట్కతులు పార్మా సిటి కి భూములు ఇవ్వమని మొదటినుండే చెపుతున్న వినకుండా,రేవంత్ రెడ్డి ప్రభుత్వం బలవంతంగా పేదల భూములు లాక్కోవాలని చూసిందని, తమ భూములను వదులుకోవడానికి ఇష్ట పడని రెట్కతులు, అధికారులపై, ప్రభుత్వం పై, తిరగ బడ్డారని గుర్తు చేశారు. ఆడవాళ్ళని చూడ కుండా ,రేవంత్ ప్రభుత్వం అర్ధరాత్రి. విద్యుత్తు తొలగించి గిరిజన మహిళల పై పాశవికంగా దాడులు చేశారని అగ్రహం వ్యక్తం చేశారు. కొడంగల్ మాజీ ఎంఎల్ఏ పట్నం .నరేందర్ రెడ్డి పై పెట్టిన 3 అక్రమా కేస్ లో రోండి%శీ%టిని తెలంగాణ హై కోర్టు కొట్టివేసిన సంగతి గుర్తు పెట్టుకోవలన్నరు. ఒక్క సంవత్సరం లోనే రెవంత్ రెడ్డి, కాంగ్రెస్ సర్కార్ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కూడగట్టుకుందని అన్నారు. రాబోవు రోజుల్లో ప్రజా వ్యతిరేకతను కాంగ్రెస్ ప్రభుత్వం తట్టుకోలేదని హెచ్చరించారు. లగచర్ల భూముల్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీస్కోగూడదని నిర్ణయం చేయడం శుభ పరిణామమని , ఇది లగచర్ల రైతుల సంఘటిత పోరాట పలమే ,బి ఆర్ స్ పార్టీ నేతలుపోరాట పలితమేననీ గుర్తు చేశారు. ఇప్పటికైనా. కాంగ్రెస్ ప్రభుత్వాం , సిఎం రేవంత్ రెడ్డి ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని హెచ్చరించారు. అభినందనలతో టైగర్ భూమొల్ల.కృష్ణయ్య.బి ఆర్ స్ పార్టీ సీనియర్ నాయకులు. బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు.వికారాబాద్ జిల్లా.

# తరలి వెళ్లిన బి ఆర్ ఎస్ నాయకులు

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా దీక్షా దివాస్ కార్యక్రమానికి సదాశివపేట మండలం నుండి జిల్లా పార్టీ కార్యాలయానికి తరలి వెళ్లిన %దీ=ూ% పార్టీ శ్రేణులు సుమారు 15 సంవత్సరాల కింద కెసిఆర్ గారు తెలంగాణ రాష్ట్రం గురించి దీక్షా దివస్ దీక్ష పట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న రోజు కాబట్టి అవి స్మరించుకునేందుకు సంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి ఛాయాచిత్ర ప్రదర్శన మరియు వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మండలం నుండి సుమారు 150 మంది కార్యకర్తలు తరలి వెళ్లారు ఇందులో భాగంగా పెద్ద గొల్ల ఆంజనేయులు మాట్లాడుతూ సూదిరిగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది గత పది సంవత్సరాల నుండి ప్రజలకు ఎన్నో రకాలుగా ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనసులో స్థానం దక్కించుకున్న కెసిఆర్ గారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే అని గుర్తు చేశారు. కాంగ్రెస్ గవర్నమెంట్ పాలిస్తున్న తీరును బట్టి ప్రజల్లో తీవ్ర అసంతృ నెలకొంది అని చెప్పి వారు దుయ్యబట్టారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తొంట యాదమ్మ కిష్టయ్య మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు మండల ప్రధాన కార్యదర్శి అరిపోద్దిన్ సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి మాజీ ఎంపీటీసీలు సునీత సుధాకర్ సత్యనారాయణ మాధవరెడ్డి అహ్మద్ సంతోష్ గౌడ్ రవి అల్లం లలిత మాజీ సర్పంచులు లక్ష్మారెడ్డి పెద్దగొల్ల శ్రీహరి మునిగే నవీన్ హనుమంత్ రెడ్డి నల్లొల్ల కుమార్ దశరథ శేఖర్ సంగమేశ్వర్ మాజీ సర్పంచ్లు మాణిక్ రాములు గడ్డమీది సత్యనారాయణ ఉపసర్పంచ్లు జానీమియా శ్రీశైలం నాయకులు అక్షయ్ రాజశేఖర్ రెడ్డి రాందాస్ శంభు ప్రసాద్ ఇందూరి వీరయ్య పాషామియా తొంటారాజు సురేష్ చోటు మియా మక్సోజు ఇస్మాయిల్ అరిపోద్దిన్ గోపాల్ రెడ్డి రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు





# వేలేరు మండల కేంద్రానికి చెందిన మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన

## వేలేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్

### ఈ రోజు వేలేరు మండల కేంద్రానికి చెందిన "మొహమ్మద్ హుస్సేన్"

**( తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

తల్లి "చెత్తాభి" మరణించగా వేలేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ విషయం తెలుసుకొని వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటానని భరోసాను ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ బైరి అనిల్,జోగు మల్లయ్య,చింతల మైసయ్య,మండల యూత్ కాంగ్రెస్ అభ్యర్థి గంగుల రణధీర్ రెడ్డి వేలేరు యూత్ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్,కూరపాటి శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి జెట్టి అరవింద్,రఫీ,రాజేష్, రమేష్,శ్రీకాంత్, హరీష్,రమేశ్, మైనార్టీ సెల్ యూత్ అధ్యక్షులు ఆరిఫ్, కులసంఘ పెద్దలు,రాజబాబు, యాకుబ్ పాష,బషీర్,అజ్జుమియా,ఈ పరామర్శలో పాల్గొన్నారు





# కడప ఉక్కు కోసం రాష్ట్ర ఎంపీలు రాజీనామా చేసైనా కడప ఉక్కు పరిశ్రమ సాధించాలి..

**పార్లమెంటు సమావేశాలలో కడప ఉక్కు పై చర్చించాలి. డివైఎఫ్ఐ.**

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలో విభజన హామీలలో భాగమైన కడప ఉక్కు పై చర్చ జరిపి అవసరమైతే ఈ రాష్ట్ర ఎంపీలు రాజీనామా చేసిన కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ సాధించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ ) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని ,వీరణాల.శివకుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక బద్వేల్ పట్టణంలోని సుందరయ్య భవనం నందు డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కడప ఉక్కు పై నిర్లక్ష్యం వహిస్తున్నది అన్నారు.విభజన హామీలలో భాగమైన కడప ఉక్కు పై ఇన్ని సంవత్సరాలుగా ఎందుకు నిర్మించలేదుఅనిప్రశ్నించారు.వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో చదువుకున్న యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించక గల్ఫ్ లాంటి దేశాలకు వలసలు పోతున్నారు.మరికొందరు ఇతర రాష్ట్రాలలో పనులకు వెళుతున్నారు అన్నారు.కరువుతో అల్లాడుతున్న రాయలసీమ ప్రాంతంలో ఉపాధి పరిశ్రమలు చాలా అవసరం అన్నారు.అందులో ఉక్కు పరిశ్రమ లాంటి భారీ పరిశ్రమ వస్తే ఎక్కువ సంఖ్యలో యువతకు ఉపాధి లభించే అవకాశం వుంటుంది.కానీ అన్నీ వున్న అల్లుడి నోట్లో శని అన్న చందంగ కడప ఉక్కు పరిశ్రమ పరిస్థితి తయారైంది అన్నారు.ముఖ్యమంత్రులు అందరూ రాయలసీమ ప్రాంత వాసులేనని ముఖ్యమంత్రులు మారుతున్న,వాళ్ళు వేసిన శిలాఫలకాలు మారుతున్న కడప ఉక్కు పునాది రాయి ముందుకు కదలడం లేదన్నారు. శిలాఫలకాలు




సమాధిరాళ్ళ లెక్క వెక్కిరిస్తున్నాయి అన్నారు.గడిచిన పార్లమెంటు సమావేశాల్లో కేంద్రం కడప ఉక్కు కు నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తోంది అన్నారు.మన రాష్ట్ర,ప్రాంత ఎంపీలు ప్రాంత భవిష్యత్ కోసం,యువతకు ఉపాధి కోసం పార్లమెంటులో గలమెత్తాలి అన్నారు.కేంద్రం పై ఒత్తిడి తెచ్చి కడప ఉక్కు కు నిధులు సాధించాలని అన్నారు.లేకుంటే ఇక్కడి ప్రాంత యువత,ప్రజలు క్షమించరు అన్నారు ఏదైతే విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని ఆనాడు రాష్ట్రమంతా ఒకే నినాదంతో నినదించి విశాఖ ఉక్కును సాధించారో ఆ స్ఫూర్తితోనే కడప ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంగా రాష్ట్రమంతా నిలిచి యువత పోరాడి కడప ఉక్కును సాధించుకుందామని పిలుపునిచ్చారు సమావేశంలో బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ నాగేంద్ర ఇంద్ర సురేష్ ఖలీల్ భాష రామకృష్ణ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

# బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్ కు ఫిర్యాదు.

**- విద్యార్థిని విద్యార్థుల పక్షాన మరియు ప్రజల పక్షాన వారి సమస్యలపై వినతి పత్రం అందజేసిన**

**పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య సురేష్ నాయక్**

తెలుగు వెలుగు ప్రతినిధి

ఖమ్మం జిల్లా: రఘునాధపాలెం మండలం,ఖమ్మం రూరల్ మండలం మరియు తిరుమలయపాలెం మండలాల లో ప్రతి ఊరిలో ప్రతి బజార్ కి అయిదు నుండి పది బెల్టు షాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తూ ప్రజలు పడుతున్న ఇక్కట్లపై పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య సురేష్ నాయక్ ఎక్సైజ్ సూపర్డెంట్ కు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఖమ్మం రూరల్,రఘునాథపాలెం,తిరుమలాయపాలెం మండలాలలో నిబంధనలకు విరుద్ధంగా గవర్నమెంట్ స్కూల్ పక్కనే బెల్టు షాపులు నిర్వహిస్తూ రఘునాదపాలెం ఉర్లో స్కూల్ పిల్లలు నడిచే దారి సాయి బాబా గుడి రోడ్ లో తొమ్మిది,పదవ తరగతి పిల్లల పై పెను ప్రభావం చూపుతుంది.చదువుకునే ఆడ పిల్లల పై మందుబాబులు తప్ప తాగి న్యూసెన్స్ చేస్తున్నారు.రాత్రి వంటి గంట వరకు బెల్టు షాపులలో మందుబాబులు చిందులు వేస్తూ,గొడవలు పడుతూ చుట్టు పక్కల వారిని నిద్ర పోనివ్వకుండా చేస్తున్నారు.అనధికారికంగా రాత్రి సమయం దాటాక కూడా సిట్టింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఫుల్లుగా మద్యం సేవించిన మందుబాబులు ఖమ్మం నగరం లో పలు షాపింగ్ మహళ్లలో పని చేస్తూ రాత్రిపూట మహిళలు ఆటో దిగి ఇంటికి వెళుతుండగా లైంగికంగా అల్లరి పెడుతున్నట్లు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే ఉదయం బడికి ,కళాశాలకు వెళ్లే విద్యార్థులకు సైతం ఇటువంటి అనుభవాలే ఎదురైతున్నాయి అని అన్నారు. రహదారి పక్కనే పలు బెల్టు షాపులు ఉండటంతో పెద్ద ఎత్తున ఉర్లల్లో న్యూసెన్స్ అవుతుందన్నారు. ప్రధానంగా మందుబాబులు తప్ప తాగి వాహనాలు రోడ్డు పై శైలెన్సర్లు బాగా సౌండ్ వచ్చేవిధంగా పెడుతుండడంతో సమస్య మరింత తీవ్రతరంగా ఉందన్నారు. గత వారం క్రితమే ఎక్సైజ్ అధికారులు రైడ్ చేసి ఉన్న మందుని సీజ్ చేసి ఇంకోసారి అమ్మొదని చెప్పిన వారు యదెచ్చగా ఇరవై నాలుగు గంటలు మందు అమ్ముతూ హైస్కూల్ విద్యార్థులకు మరియు చుట్టూ పక్కల వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.స్కూల్ కి దగ్గరలో ఉన్న




పలు బెల్టు షాపులను తక్షణమే కాలి చేయించి వారి పై చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలని ప్రజల పక్షాన మరియు విద్యార్థిని విద్యార్థుల పక్షాన పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ కోరారు. బెల్టు షాపులు వల్ల పలు కుటుంబాలు రోడ్డున పడిన దాఖలాలు చాలానే ఉన్నాయి.ఈ పరిస్థితులపై తక్షణమే చర్యలు తీసుకుని ప్రజలకు మరియు విధ్యార్థీనివిధ్యార్థులకు ఉపశమనం కలిగించాలని విజ్ఞప్తి చేశారు.వారితో పాటు కాంగ్రెస్ నాయకులు శేష్ రెడ్డి,కోటేశ్ ,నజీర్,కిరణ్,మధు,నరేష్, పవన్ తదితరులు ఉన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ నుండి ఎఎస్ఐ గా పదోన్నతి పొందిన తిమ్మరాజులు

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధితెలుగు వెలుగు



శింగనమల మండలంలోని పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న తిమ్మరాజులు ఎఎస్ఐ గా పదోన్నతి పొందారు.పదోన్నతి పొందిన తిమ్మరాజులు గారికి శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా ఓబీసీ

# వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

**ముస్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 29 తెలుగు వెలుగు :

తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వికారాబాద్ మున్సిపల్ ను మరింత అభివృద్ధి చేస్తామని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు.శుక్రవారం రోజు 15వ ఆర్థిక సంఘం నిధులతో వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు, 7వ వార్డు, 26వ వార్డు, 33వ వార్డులలో యుజిడి పైప్ లైన్ పనులకు, మ్యాన్ హోల్ రిపేరింగ్ పనులకు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ సుధాకర్ రెడ్డి తో కలిసి చైర్ పర్సన్ కొబ్బరికాయ కొట్టి అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, స్థానిక కౌన్సిలర్లు సునీత రమేష్ గౌడ్, సంతోష నర్సింలు, నాయకులు రమేష్ గౌడ్, నర్సింలు, సురేష్, మల్లికార్జున్, శ్రీనివాస్ ముదిరాజ్, బందయ్య, ఏ ఇ అనిల్, కాంట్రాక్టర్లు, మున్సిపల్ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## దీక్ష దివస్ కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్లో

# పేషెంట్లకు పండ్లు రొట్టె పంపిణీ

తెలుగు వెలుగు ప్రతినిధి

29 .11 . 2024న ఉదయం 11 గంటలకు 2009 11 నెల 29వ తారీకు కేసీఆర్ గారు దీక్ష నిర్వహించి దీక్ష దివస్ కార్యక్రమం సందర్భంగా ఈరోజు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉద్యమకారులు కేసీఆర్ గారి అభిమానులు అందరు కలిసి దీక్ష దివస్ కార్యక్రమంలో కెసిఆర్ గారి చిత్రపటానికి పూలతో పుష్పాలతో పాలతో ఘనంగా దీక్ష దివస్ సందర్భంగా కార్యక్రమం చేయడం జరిగినది కార్యక్రమం అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలతో సత్కరించుకొని ఉద్యమకారుల స్థూపం దగ్గర ఉద్యమకారులకు నివాళులర్పించి ఐదు నిమిషాలు మౌనం పాటించి ప్రభుత్వ హాస్పిటల్లో పేషెంట్లకు పండ్లు రొట్టె పంపిణీ చేయడం జరిగినది దీక్ష దినోత్సవం మీటింగ్ అనంతరం వచ్చిన వారందరికీ జిల్లా వ్యాప్తంగా భోజనాల కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ శ్రీ తాత మధుసూదన్ గారు ??పాలేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ కందాల ఉపేందర్ రెడ్డి గారు ??ఇన్చార్జి ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ గారు ??మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ గారు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు వీర మాజీ శాసన సభ్యురాలు చంద్రావతి గారు ఉప్పలపాటి రమణ అన్నగారు ఉద్యమకారులుమన ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి గారు డిసిజిబి మాజీ అధ్యక్షులు కూరాకుల నాగభూషణం గారు తెలంగాణ ఉద్యమకారులు లీగల్ సెల్లు అధ్యక్షులు తిరుమల రావు గారు సుబ్బారావు గారు లింగన్న బోయిన సతీష్ గారు ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు గారు బి రెడ్డి నాగచంద్రారెడ్డి గారు బచ్చు విజయకుమార్ గారు ??మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గారు . భాష బోయిన వీరన్న గారు . ఉన్నంబ్రహ్మయ్య గారు .వేముల వీరయ్య గారు.టౌన్ ప్రెసిడెంట్లు మాజీ జడ్పిటిసిలు ఎంపీపీలు చైర్మన్లు వైస్ చైర్మన్ సర్పంచులు ఎంపీటీసీలు డైరెక్టర్లు ఉద్యమకారులు ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రెస్ మిత్రులు మీడియా మిత్రులు పెద్దలు అధిక వేల సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం జరిగినది తిరుమలాయపాలెం బిఆర్ఎస్ మండల కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేసినారు భాష బోయిన వీరన్న తిరుమలాయపాలెం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు




## పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనా న్ని

# విజయవంతం చేయండి

**- సభ స్థలిని పరిశీలిస్తున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 29 )

కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించే పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలనీ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.. శుక్రవారం ఎస్ ఆర్ ఆర్ మైదానం సభ స్థలిలో భూమి పూజ చేసి ఏర్పాట్లను పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి మేధావులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, ఊపాధ్యాయులు, ఎల్ఐసి ఉద్యోగులు, డాక్టర్ల లు వివిధ రంగాల ప్రముఖులు, భారీ ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు..ఆయన వెంట వి రవీందర్ రెడ్డి, ఎర్రం శెట్టి మునిందర్ ,మహిపాల్ రెడ్డి,యూత్ లీడర్ కోమటిరెడ్డి అశోక్ రెడ్డి, నవీన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# ఇరిగేషన్ డిపార్ట్మెంట్, తాసిల్దార్లకు మెమోరండం.

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధితెలుగు వెలుగు

సదాశివపేట మండలంలోని వెల్టూరు గ్రామంకు సంబంధించిన రైతులు వెల్తురు గ్రామ శివారులోని సర్వే నెంబర్ 421 425 426 427 435 436 గల సర్వే నెంబర్లలో జే గ్రూప్ , శుభ గృహ ఇన్ఫ్రా పేరు గల వెంచర్లో చోట వాగు ఎన్నో ఏళ్ల నుండి ప్రవహిస్తున్నది. వెంచర్ యాజమాన్యం ప్రస్తుతం సౌటవాగు ఈ పేరు గల వెంచర్లో మధ్యలో ఉన్నందు వల్ల దానిని దారి మళ్ళిస్తున్నారు కావున భవిష్యత్తులో ఆ శివారులోని భూములు పంటలు నష్టమయ్యే ప్రమాదం ఉన్నందున తగు చర్యలు తీసుకోగలరని మనవి వెల్టూరు గ్రామ రైతులు వెంకటేశం బాలయ్య విట్టల్ మల్లేశం రాజు శంకరయ్య,గొల్ల నవీన్ కుమార్,శేఖర్ గౌడ్,సిద్దాన్న, మల్లేపల్లి మల్లేశం,కొత్తగోళ్ళ మల్లేశం, %ఎ%.వెంకటేశం, చాకలి వెంకటేశం,నీరడి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.




# శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అభాగ్యులకు దుప్పట్ల పంపిణీ

తెలుగు వెలుగు ప్రతినిధి

ఖమ్మం : ఖమ్మం నగరంలోని బస్టాండ్ , రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అభాగ్యులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం గురువారం రాత్రి నిర్వహించారు. పేద ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా ఈ ట్రస్ట్ ను కుమ్మర కులస్తులంతా ఏకమై ఏర్పాటు చేసినట్లు ట్రస్ట్ బాధ్యులు తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి పిలుపు మేరకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు తెగుళ్ళ వెంకటరమణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శాలివాహన ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు నాంపల్లి పాపారావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ , జిల్లా ఉపాధ్యక్షులు ఖమ్మంపాటి రమేష్ , ప్రచార కార్యదర్శి చాతరాజ్ పల్లి చంద్రశేఖర్ , డాక్టర్ దరిపల్లి భాస్కరరావు, మొగిలిచర్ల వెంకట్, కొలిచాల చిరంజీవి, యూత్ సభ్యులు రాచర్ల రాజు, సమన్వయకర్త కొత్తపల్లి సర్వయ్య , యూత్ సభ్యులు ఖమ్మంపాటి శ్రీనివాస్ , రైల్వే ఎస్సై పి. భాస్కర్ , ఏ. సత్యనారాయణ రెడ్డి , ఎస్ కే. రఫీయుద్దీన్ , భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




# పురపాలక సంఘం సదాశివపేటకు ట్రైనింగ్ పొందుతున్న అధికారులు రావడంతో

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

ఇందుమూలంగా సదాశివపేట పట్టణ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందరికీ తెలియజేయునది ఏమనగా ఎం సి హెచ్ ఆర్ డి హైదరాబాద్ లో ట్రేని కావస్తున్న %ఖూూ ఖ్రూ ×ఖీూ% లు 11మంది సదాశివపేట పురపాలకనందు డెవలప్మెంట్ మీద వివిధ రకాల కార్యక్రమాలు తెలుసుకొనుటకు పురపాల సంఘం కు రావడం జరిగింది వివిధ వివిధ రకాల అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగింది తదుపరి వారందరికీ పురపాలక సంఘం తరపున సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పురపాలక సంఘ చైర్పర్సన్ శ్రీమతి అపర్ణ పాటిల్ , గారు.వైస్ చైర్మన్ చింతా గోపాల్ గారు శ్రీమతి,%జీ ఖహీూ% కమిషనర్ , గారుభాస్కర్ %ఫ్రూ% గారు ఉమేందర్ సింగ్ %హీూచీూ+జు=% గారు మరియు రాజేష్ కుమార్ %ూజు% పాల్గొనడం జరిగింది



# రజకుల సంక్షేమం కోసం 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలి ?

## మడికొండ ఓదక్క

**( తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 29 )**

పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షురాలు మడికొండ ఓదక్క , రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు కాసర్ల సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , రాష్ట్ర కార్యదర్శి ముక్కెర రాజేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా మడికొండ ఓదక్క మాట్లాడుతూ 2016 డిసెంబర్ 26న రజక కులస్తుల సంక్షేమ పథకాలు గురించి ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్న ఏ.రేవంత్ రెడ్డి మాట్లాడడం జరిగింది కానీ నేడు ముఖ్యమంత్రి హోదాలో రజక సంక్షేమం కోసం 500 కోట్ల బడ్జెట్ ని కేటాయించి సంక్షేమం కోసం పాటుపడాలని కోరారు.గత బడ్జెట్లో 150 కోట్లు కేటాయించడం అందులో 100 కోట్లు విద్యుత్ బకాయిలకు 50 కోట్లు సంక్షేమ పథకాల కోసం కేటాయించడం కొంత బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు.రజక సంక్షేమం కోసం ప్రత్యేకమైనటువంటి బడ్జెట్ కేటాయించి రజకులను ఆదుకోవాలని కోరారు.రామగుండం కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి మునిగంటి సంపత్ మాట్లాడుతూ..తక్షణమే రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని అప్పుడే రజకులకు సామాజిక న్యాయం జరిగినట్లు భావిస్తామని వారన్నారు..సమావేశానికి కార్పొరేషన్ టేల అసోసియేషన్ అధ్యక్షులు కోడిపుంజుల మధు,బుత్కూరి శ్రీనివాస్,హన్మంతు తదితరులు హాజరయ్యారు.



# జుజ్జులరావుపేట గ్రామంలో సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న

## కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

జుజ్జులరావుపేట గ్రామంలో ఇటీవల మంజూరు అయిన 40 లక్షల రూపాయల సిసి రోడ్ల నిర్మాణ పనులను కుసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది... ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కనతాల నాగయ్య, కాంగ్రెస్ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, సోము వెంకటరెడ్డి, ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పడిశాల మైసయ్య, శేఖర్ రెడ్డి, కనతాల వీరన్న, జిలపల్లి ఉప్పయ్య, కోలకొండ పున్నయ్య, కోలకొండ వెంకటేశ్వర్లు, పురం ఉప్పయ్య, శ్రీరాముల సతీష్, అడ్లూరి రామస్వామి, వేముల కవి కుమార్.... సిపిఎం పార్టీ మాజీ మూడో వార్డు నెంబర్ దాట్ల ప్రసాద్, అడ్లూరి శ్రీను... మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది...



# 68వ "ఎస్ జి ఎఫ్ ఐ" రాష్ట్రస్థాయి "యూ-14" హాకీ టోర్నమెంట్ కు మాటూరి అవిఘ్న ఎంపిక.

## హర్షం వ్యక్తం చేసిన సీనియర్ హాకీ క్రీడాకారులు..

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 29)**

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లో ఈనెల 29 నుండి ఆగస్టు 01 వరకు జరగబోయే బాయ్స్ అండ్ గర్ల్స్,68వ ఎస్. జి. ఎఫ్ ఐ రాష్ట్రస్థాయి అండర్-14 హాకీ టోర్నమెంట్ కు సీనియర్ హాకీ క్రీడాకారులు మాటూరు రాజేష్ ప్రథమ కుమార్తె, హుజురాబాద్ పట్టణ కేంద్రంలో మాంటెస్సోరి స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న మాటూరి అవిఘ్న ఎంపిక అయింది..తన ఎంపిక పట్ల బండ శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్,,తోట రాజేంద్ర ప్రసాద్, చింత శ్రీనివాస్,,గుడ్డేలుగుల సమ్మయ్య, భూసారపు శంకర్, వేముల రవికుమార్, శ్యామ్, భీమగొని సురేష్, గణిశెట్టి ఉమా మహేశ్వర్, ,టీ శ్రీనివాస్, సజ్జు, ,తాళ్లపెల్లి శ్రీనివాస్ , బోడిగే తిరుపతి ,కుమార్ ,నిమ్మటూరి సాయికృష్ణ,వేణు,రమేష్,వినయ్ రాజేష్, ప్రదీప్, విక్రమ్ సాంబ,పరబ్రహ్మం సీనియర్ క్రీడాకారులందరూ మరియు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



# దామగుండం అడవి దగ్ధమైన సంఘటన పైన సమగ్రమైన విచారణ జరిపించాలి.

## ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ, రాష్ట్ర కార్యదర్శి వై గీత

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 29 తెలుగు వెలుగు :**

దామ గుండం అడివిలో 2009 ఎకరాలు నేవీ రాధర్ కేంద్రానికి అప్పగించిన నేపథ్యంలో వి ఎల్ ఎఫ్ కేంద్రం శంకుస్థాపన జరిగి దాదాపు రెండు నెలలు కావస్తుంది. ఇప్పుడు దామగుండం అడవి లో చెల్లరేగుతున్న మంటలతో అడవి దగ్ధమై నా సంఘటనతో చాలా విలువైన ఔషధ మొక్కలకు జరిగిన నష్టానికి గల కారణాలేమిటి అనే విషయం లో సంఘటన పట్ల ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్రమైన విచారణ జరిపించి అడవిలో ఏం జరిగింది. మంటలు ఎందుకు చెలరేగాయి ఎంత అడవి నష్టం జరిగింది. అసలు ఎముకలు కొరికే చలికాలంలో పచ్చని అడివి ఎట్లా దగ్నం అయింది దీనిపైన ప్రభుత్వం విచారణ జరిపించి ఈ అడవి దగ్నం కావడానికి గల కారణాలను బహిర్గతం చేయాలి.



# అటవీ భూమి ఆక్రమణ

**వాల్టా చట్టం ఇక్కడి అధికారులకు చుట్టమే**

**చెట్లను నరికి దుకాణాల ఏర్పాటు**

**చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అటవీశాఖ అధికారులు**

**నిబంధనలకు విరుద్ధంగా కళు ్లమద్యం అమ్మకాలు**

**తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర నవంబర్ 29 :**

అటవీ భూముల పరిరక్షణకు అనేక చట్టాలు ఉన్న అవి నీటి మూటలు గానే మిగిలిపోతున్నాయి. వాల్టా చట్టం ఇక్కడ అధికారులకు చుట్టమే అన్న చందంగా తయారయ్యిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.విలువైన భూములు ఆక్రమణకు గురవుతున్నా.... అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. చెట్లు నరికినా పరవాలేదు చేతులు తడిపితే చాలు అన్న చందంగా మారింది.అటవీశాఖ అధికారుల తీరు. ఒక్కో దుకాణానికి ఒక్కో రేటు చొప్పున డబ్బులు ముట్ట చెబుతున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. హత్నూర మండలం షేర్ ఖాన్ పల్లి గ్రామ శివారులో ప్రసిద్ధిగాంచిన పలుగు మీది పోచమ్మ తల్లి ఆలయం అటవీ ప్రాంతాన్ని అనుకొని ఉన్నది. అక్కడ నిత్యం పరిసర గ్రామాలతో పాటు, హైదరాబాద్ సంగారెడ్డి నర్సాపూర్ వంటి ప్రాంతాల నుంచి భక్తులు వందల సంఖ్యలో వచ్చి పోతుంటారు. ఇక్కడి వాతావరణం చూపరులను ఇట్టే కట్టిపడేస్తుంది.ఆహ్లాదకరమైన అటవీ ప్రాంతంలో విందులు వినోదాలు చేసుకుంటుండడంతో, ఇదే అదునుగా భావించిన స్థానికులు కొందరు అమ్మవారి ఆలయం పరిసరాలలో సర్వే నెంబర్ 99 లోని అటవీ భూముల్లో చెట్లను నరుకుతూ కబ్జా చేస్తూ, రేకుల షెడ్లు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆ రేకుల షెడ్లలో కళ్ళు, మద్యం దుకాణాలు నిర్వహిస్తు సొమ్ము చేసుకుంటున్నారు.అంతేకాకుండా మాంసం ఇతరత్రా వంటకాలు చేసి భార్లను తళ దన్నెలా తిను బండ రాలు విక్రయిస్తున్నారు. దీంతో ఇలా షేర?న్ పల్లి - నాత్నాయిపల్లి ప్రధాన రోడ్డు కు ఇరువైపులా ఆక్రమణ కొనసాగుతుంది.

**అధికారుల కను సైగల్లోనే...**

గత కొంతకాలంగా ఆక్రమణలు కొనసాగుతున్న , అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో దుకాణానికి ఒక్కో రేట్ చొప్పున కొందరు అధికారులకు డబ్బులు చెల్లిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. అటవీశాఖ అధికారుల కను సైగాల్లోనే ఈ తంతు కొనసాగుతుందని పరిసర గ్రామాల ప్రజలు కొందరు ఆరోపిస్తున్నారు. ఉన్నతధికారులు స్పందించి అటవీ భూమి ఆక్రమణ జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని దేవాలయం పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.





**నోటీసులు జారీ చేశాం**

రిజర్వుడ్ ఫారెస్ట్ లో భూమి ఆక్రమించి దుకాణాలు నెలకొల్పిన విషయం వాస్తవమేనని వావిలాల సెక్షన్ ఆఫీసర్ షాహినీ తెలిపారు. అక్కడ రిజర్వుడ్ ఫారెస్ట్ లో ఉన్న భూములు,దుకాణదారులు అందరికీ ఇటీవల నోటీసులు జారీ చేశామని అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అటవీ భూములను ఆక్రమించిన దుకాణా దారులపై చర్యలు తీసుకుంటామన్నారు.

# మాలల సింహ గర్జన.. ఐక్యత కోసం.. హక్కుల కోసం: ఎమ్మెల్యే వివేక్..!!

**తెలుగు వెలుగు ప్రతినిధి**

హైదరాబాద్: డిసెంబర్ 1న హైదరాబాద్?లో జరగనున్న మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు.మాలల గుర్తింపు కోసమే జాతిని ఏకం చేస్తున్నామని.. మాలల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని అన్నారు. మాలల సింహగర్జన సభ నిర్వహణకు సంబంధించి శుక్రవారం (నవంబర్ 29) హైదరాబాద్?లో ఎమ్మెల్యే వివేక్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 30 లక్షల మంది మాలలు ఉన్నారు. ఇకనైనా మాలలు ముసుగు వేసుకుని ఇంట్లో కూర్చోకుండా బయటికి రావాలని పిలుపునిచ్చారు.అన్నీ కులాల వారు సమావేశాలు నిర్వహించుకుంటారని.. అలాంటప్పుడు మాలలు సమావేశం జరుపుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. మేము వేరే కులాల గురించి మాట్లాడట్లేమని.. మా ఆత్మ గౌరవం కోసం పోరాటం చేస్తున్నామని స్పష్టం చేశారు. తక్కువ సంఖ్యలో ఉన్న మాలలు దోచుకుంటున్నారని.. ప్రభుత్వ ఉద్యోగాల్లో పోస్ట్?లు వారికే వస్తున్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టికల్ 341 ప్రకారం ఎస్సీ వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.సుప్రీంకోర్టు తీర్పు మాలలకే కాదు.. మాదిగలు, ఎస్టీలకు కూడా వ్యరేతికంగా ఉందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు కుల వివక్ష లేదనే భావన కలిగించేలా ఉందని పేర్కొన్నారు. కుల వివక్ష, ఆర్థిక వెనుకబాటు ఒక్కటి కాదని రాజ్యాంగంలో అంబేద్కర్ స్పష్టంగా





చెప్పారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ గుర్తు చేశారు. మేం ఎవరికీ వ్యతిరేకం కాదని.. రాజ్యాంగాన్ని కాపాడాలనే మా పోరాటమని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా కుల వివక్ష లేదని ఏ ఒక్కరైనా చెప్పగలరా అని ప్రశ్నించారు.ఎస్సీ, ఎస్టీల్లో కుట్రలు ఉన్నాయి అలాంటి కుట్రలు మాలల్లో ఉండొద్దు అనేది మా లక్ష్యమని అన్నారు. మాలల హక్కుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా సమావేశాలు నిర్వహించాం.. కానీ రాహుల్ గాంధీకి, ప్రభుత్వానికి ఎక్కడ మేం వ్యతిరేకంగా మాట్లాడలేదని చెప్పారు. జనాభా ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలని ఎక్కడ లేదని.. దళితుల్లో విభజన తెచ్చే ప్రయత్నాలు చేయొద్దని కోరారు. మా మాల జాతి ఐక్యత కోసమే 2024, డిసెంబర్ 1న మాలల సింహగర్జన సభ నిర్వహిస్తున్నామని.. ఈ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ పిలుపునిచ్చారు.

# బాలలలో సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు.

**రంగారెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

విద్యార్థులకు వారి ప్రయోగాలను ప్రదర్శించడానికి మంచి అవకాశం:కలెక్టర్ సి. నారాయణ రెడ్డి వెల్లడి.వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,కలెక్టర్ నారాయణ రెడ్డి.శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం, గ్రామము నర్కుడ లోని ఓయాసిస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక్ ప్రదర్శిని 2024-25, 52వ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన,ప్రాజక్టుల పోటీ 2024-25, 12వ ఇన్స్పైర్ ప్రాజక్టుల ప్రదర్శన,2023-24) పాఠశాల విద్యాశాఖ రంగారెడ్డి జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు.ప్రదర్శన ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,, 52వ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన, ప్రాజక్టుల పోటీ 2024-25, 12వ ఇన్స్పైర్ ప్రాజక్టుల ప్రదర్శన, 2023-24 నేటినుండి (29/11/2024) రెండు రోజులపాటు రాష్ట్ర విద్యాశిక్షణ, పరిశోధన సంస్థ %ూజజు=ు% సౌజన్యముతో రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యములో ఒయాసిస్ స్కూల్ ఆఫ్ ఎక్సిలెన్సి, నర్కుడ రోడ్, శంషాబాద్ నందు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ ప్రదర్శన ముఖ్య లక్ష్యం బాలలలో సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు,క్షేత్రస్థాయి పరిశీలన,సమాచార సేకరణ పద్ధతులు,విశ్లేషణ సామర్థ్యం,నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారాలు స్వయంగా తెలుసుకునే విధంగా ప్రోత్సహించడం, పరిశోధన,పరిశీలన,ప్రయోగాత్మక సామర్థ్యము,సమాజంలో ఎదురయ్యే సవాళ్ళకు పరిష్కారమార్గాలు కనుగొనుట ఈ ప్రదర్శన ముఖ్య ఉద్దేశ్యమన్నారు.విద్యార్థులలో వారికి నూతన సాంకేతికత పట్ల గల అవగాహనను పెంచుకోవడం, పంచుకోవడం,సామాజిక అభివృద్ధితో పాటు నూతన ఆవిష్కరణలను చేసేవిధంగా వైజ్ఞానిక సామర్థ్యాలను విద్యార్థులు ఇటువంటి సైన్స్ ప్రదర్శనలద్వారా పెంచుకుంటారన్నారు.ఈ వైజ్ఞానిక ప్రదర్శన యొక్క ప్రధాన అంశాలు గా చూసుకుంటే:'సుస్థిర భవిష్యత్తు నిర్మాణంలో శాస్త్ర మరియు సాంకేతికత పాత్ర' (%వాఎఅవఅఎవ ఖఅఎ ంవఎష్త్రఅశీశ్రీశీస్త్రం టశీతీ వాబఝఖఅఖుఎశ్రీవ ఖీబతీవ%) అనే ప్రధానాంశము అని తెలిపారు.క్యాటగిరీ వారిగా చూసుకుంటే ఇందులో ఆహారము,ఆరోగ్యము,పరిశు భ్రత(%ఖీశీశీ, ఎముశ్రీష్త్ర ఖఅఎ ఎఎస్త్రఅవఅవ%),సమాచార మరియు రవాణా వ్యవస్థ(%ఱతీుఅంజూశీతీఖ్అశీఅ ఖఅఎ జశీఎఎబఅఱఖ్అశీఅ%),వ్యవసాయమ ు,సేంద్రీయ పద్దతులు(%చీఖ్బతీఖశ్రీ ఖీశీతీఎఅఅస్త్ర%)విపత్తుల నిర్వహణ(%ణఅయిర్‌వతీ మీఖుఖస్త్రవఎవత్%),గణిత నమూనాలు,కంప్యూటేషనల్ థింకింగ్(%మీఖ్ప్రవఎఖ్అఖుశ్రీ వీశీసవశ్రీఅఅస్త్ర జశీఎజూఖ్బఅశీఖుశ్రీ ఎష్త్రఅఅనిఅఅస్త్ర%),వ్యర్థాల నిర్వహణ(%ఔుర్వ ఖుఖుస్త్రవ- ఎవత్%)వనరుల నిర్వహణ(%=వంశీబతీఎవ మీఖుఖుస్త్రవఎవత్%),వంటివి ఈ ప్రదర్శనలో ప్రాజెక్టులు ప్రదర్శించబడుతున్నయని తెలిపారు.ప్రదర్శనకు హాజరైన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ,,,రంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ,మండల పరిషత్, జిల్లా పరిషత్,మోడల్,కెజిబివి,సాంఘిక సంక్షేమ,బిసి వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు రూపొందించిన సుమారు 400 ప్రాజక్టులు ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నాయన్నారు.2023-24 విద్యాసంవత్సరంలో జిల్లా నుండి ఎంపిక చేయబడ్డ 94 ఇన్స్పైర్ ప్రాజెక్టులు కూడా ఈ ఎగ్జిబిషన్ లో ప్రదర్శింపబడుతున్నాయని,వీటితోపాటు ఉపాధ్యాయుల



ఆవిష్కరణలు,బోధనాభ్యసన సామగ్రి, ప్రదర్శనలు కూడ ప్రదర్శింపబడనున్నయన్నారు.విద్యార్థులక ు 'ఆరోగ్య, సుస్థిర జీవనానికి చిరుధాన్యాలు' అనే అంశంలో సెమినార్ పోటీలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు.రెండు రోజుల ప్రదర్శనలను 60 పాఠశాలలకు చెందిన సుమారు 8000 మంది పిల్లలు ప్రదర్శనలను తిలకించే అవకాశం ఉందన్నారు. ప్రత్యేక జ్యూరీ కమిటీ ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేయడం జరుగుతుంది.ప్రతి అంశమునకు ప్రాథమికోన్నత,ఉన్నత స్థాయిలలో ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేస్తాం.విద్యార్థులకు,ఉపాధ్యాయులకు,క మిటీ సభ్యులకు ఆరోగ్యవంతమైన రుచికరమైన అల్పాహారం మరియు భోజనం కూడా ఏర్పాటు చేయబడినదని,అంతేకాక జిల్లాలోని దూర ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు మరియు గైడ్ టీచర్లకు ఈ ఒయాసిస్ పాఠశాలలోనే వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రదర్శింపబడిన ప్రాజక్టుల నుండి ప్రత్యేక జ్యూరీ కమిటీ ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.ప్రతి అంశమునకు ప్రాథమికోన్నత మరియు ఉన్నత స్థాయిలలో ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేయడము జరుగుతుంది.ఎంపికైన ఉత్తమ ప్రదర్శనలకు ముగింపు సమావేశములో ప్రశంశా పత్రము జ్ఞాపిక అందజేయడం జరుగునని తెలియజేశారు.ఈ ప్రదర్శనలో ఎంపిక చేయబడిన ఉత్తమ ప్రదర్శనలు రాష్ట్ర స్థాయిలో జరిగే బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శిని మరియు ఇన్స్పైర్ ప్రాజక్టుల ప్రదర్శనలో పాల్గొనడం ఉంటుందన్నారు.ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ఈ ప్రదర్శన ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.సైన్స్ ను అర్థం చేసుకోవడం ఎంత ముఖ్యమో,ప్రదర్శించడానికి కావాల్సిన ప్రాక్టికల్ పార్ట్ కూడా అంతే ముఖ్యమని తెలయజేశారు.విద్యార్థులకు వారి ప్రయోగాలను ప్రదర్శించడానికి మంచి అవకాశం అని తెలియజేశారు.జిల్లా నుండి వచ్చే విద్యార్థిని,విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేకంగా జిల్లా విద్యాధికారి చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వ పాఠశాల, కాలేజీల నుండి ప్రతి విద్యార్థి ప్రదర్శనలో భాగమై తిలకించదానికి, వారి ప్రదర్శనలను ప్రదర్శించడానికి ఈ వేదికను వినియోగించుకోవాలన్నారు.ముందుగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, విశిష్ట అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వాలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఓయాసిస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థినీలు స్వాగతం పలుకుతూ సాంస్కృతిక కార్యక్రమాలు చేశారు.తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి విద్యార్థినీలు లంబాడీ కళా రూపాలతో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎవియన్ రెడ్డి, రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, డిఇఓ సుషిందర్ రావు,శంషాబాద్ ఎమ్మార్వో,ప్రధాన ఉపాధ్యాయులు, టీచర్లు,తదితరులు పాల్గొన్నారు..

తెలుగు-వెలుగు
30 శనివారం నవంబర్ 2024

# సకాలంలో రుణాలు మంజూరు చేసి జిల్లా ప్రజల ఆర్థికాభివృద్ధిలో పాలుపంచుకోవాలి.

**మహిళా సాధికారత లక్ష్యంగా స్వయం సహాయక మహిళా సంఘాలకు రుణాలు అందించాలి**

**జిల్లాలో రైతుల రుణమాఫీ సమర్థవంతంగా అమలులో బ్యాంకులు యొక్క సేవా దృక్పథం అభినందనీయం**

**కలెక్టరేట్ కార్యాలయంలో బ్యాంక్ కంట్రోలర్స్ డిసిసి, డీఎల్ఆర్సి సమావేశంలో పాల్గొన్న**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




**మెదక్, నవంబర్ 29:(తెలుగు వెలుగు ప్రతినిధి),**

శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశ హాలులో సంబంధిత వివిధ బ్యాంక్ కంట్రోలర్ తో జిల్లాలోని డీసీసీ / డిఎల్ఆర్సి మీటింగ్ (%టశీతీ ౖఖిఱతీవతీ వఅఏవన ూవజ్‌వఎవఎవతీ% 2024) నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల రుణమాఫీ అమలులో బ్యాంకర్ల సేవా దృక్పథం అభినందనీయమని ఇదే వర వడి కొనసాగిస్తూ బ్యాంకర్ల లక్ష్యాలను సాధించాలన్నారు. జిల్లాలో వ్యవసాయ రంగానికి, మహిళా సాధికార లక్ష్యంగా రుణాలు మంజూరుకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని, గత సంవత్సర లక్ష్యాల కంటే మెరుగైన లక్ష్యాలు సాధించడానికి చిత్తశు ద్ధితో పనిచేయాలని ప్రాధాన్యతా రంగానికి బ్యాంకులు పూర్తి లక్ష్యాలు సాధించడానికి కృషి చేయాలన్నారు. పీఎం విశ్వకర్మ పథకానికి సంబంధించి., ఎస్సీ ,మైనారిటీ గిరిజన సంక్షేమ శాఖ రుణ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు జిల్లా వార్షిక ప్రణాళిక ప్రకారం వివిధ రంగాలలో %=o%. 5857 కోట్లు రుణాల లక్ష్యం ఉండగా, %=o%. 2646 కోట్లు (45.18%) రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇందులో వ్యవసాయతర రుణాల లక్ష్యం %=o%.3671 కోట్లు ఉండగా, మెదక్ జిల్లాలో %=o%.1663 కోట్లు (45.30%) మంజూరు చేయటం జరిగిందన్నారు.పంట రుణాల లక్ష్యం



%=o%.2274 కోట్లు ఉండగా, మెదక్ జిల్లాలో %=o%.973 కోట్లు (42.78%) మంజూరు చేశారన్నారు. కలెక్టరు గారు ప్రణాళిక ప్రకారం రుణాల లక్ష్యాన్ని మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ మీటింగ్ లో అదనపు కలెక్టర్ రెవిన్యూ నగేష్ %ణ=ఞూ% - శ్రీ శ్రీనివాస రావు, ఎల్డీఎం - శ్రీ నరసింహ మూర్తి, డీడీఎం నాబార్డ్ - శ్రీ కృష్ణ తేజ, ఎల్డిఓ ఆర్బీఐ - %హావ్%. పల్లవి, ఆర్సేటీ డైరెక్టర్ - శ్రీ వి రాజేంద్ర ప్రసాద్, వివిధ వాణిజ్య, సహకార మరియు %==దీ% బ్యాంకుల కంట్రోలర్స్, ఇతర సీనియర్ డిస్ట్రిక్ట్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## లఘుచర్ల లో భూసేకరణ రద్దు

**వికారాబాద్ జిల్లా: నవంబరు 29 తెలుగు వెలుగు ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా లఘు చర్ల లో ఫార్మా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ నోటిఫికేషన్ ను ఉపసంహరించుకుంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేసింది.లగచర్లకు చెందిన 632 ఎకరాల భూసేకరణ నోటిఫికేషన్ ను ఉపసంహరించుకుంది. 580 మంది రైతుల నుంచి ఈ భూమిని సేకరించాలని 2024, ఆగస్టు 1న ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నోటీఫికేషన్ ను ఉపసంహరించుకుంది ప్రభుత్వం. దుద్యాల మండలంలోని నాలుగు గ్రామాల పరిధిలో పార్మా క్లస్టర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే నిర్ణయం లో భాగంగా లగచర్లలో 632 ఎకరాల పట్టా భూమిని సేకరించాలని ప్రభుత్వం భావించింది.అయితే 580 మంది రైతులు గిరిజనులు. వీరికి ఎకరం, అర ఎకరం భూమి మాత్రమే ఉంది. పార్మా కంపెనీలకు భూమిని ఇచ్చేందుకు స్థానిక రైతులు అంగీకరించడం లేదు. ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో తమకు ఆరోగ్య సమస్యలు వస్తాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.ఇది కూడా భూములు ఇచ్చేందుకు అడ్డంకిగా మారింది. లగచర్లలో ఫార్మా క్లస్టర్ ఏర్పాటుపై ప్రజాభిప్రా యసేకరణను ఈ నెల 11న నిర్వహించాల్సి ఉంది. అయితే ఈ కార్యక్రమానికి వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సహా ఇతర అధికారులపై లగచర్ల గ్రామస్తులు దాడికి యత్నించారు. ఈ దాడి నుంచి కలెక్టర్ సహా ఇతర ఉన్నతాధికారు లను పోలీసులు రక్షించారు. కడా అధికారి వెంకట్ రెడ్డిని స్థానికులు కొట్టారు. అడ్డుకున్న డీఎస్పీ పై కూడా స్థానికులు దాడికి దిగారు. ఈ ఘటనలో ఇప్పటికే పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇదే కేసులో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని కూడా పోలీసులు అరెస్టు చేసిన సంగతి పాఠకులకు తెలిసిందే.



## విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే

# ఈ ఇన్స్ పైర్ వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేసిన

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్, నవంబర్ 29:(తెలుగు వెలుగు ప్రతినిధి),**

337 అంశాలలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా వారి నైపుణ్యాలను కనబరిచారు.జిల్లాస్థాయి ఇన్స్ ఫైర్ వైజ్ఞానిక ప్రదర్శన-2024 అట్టహాసంగా నిర్వహణ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ పట్టణంలో వెస్లీ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి ఇన్స్ ఫైర్ వైజ్ఞానిక ప్రదర్శన-2024 వైజ్ఞానిక ప్రదర్శన అట్టహాసంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , సంబంధిత ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఇన్స్ ఫైర్ వైజ్ఞానిక ప్ర జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా చదువుకొని శ్రాస్తవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు సైన్స్, గణితాన్ని ఇష్టపడి చదివి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. సమస్యకు పరిష్కారం చూపడానికి, నూతన ఆవిష్కరణలకు సైన్స్, గణితము దోహదపడుతాయన్నారు.ఇన్స్ ఫైర్ వైజ్ఞానిక విద్యార్థులు ప్రదర్శనలో చూపించిన అంశాలను వాటిని ప్రయోగాత్మకంగా అమలు చేసినప్పుడే ఫలితాలు ఉంటాయన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తో పాటు విజ్ఞానాన్ని పెంపొందించాలని చెప్పారు. ఆహారం ఆరోగ్యం పరిశుభ్రత-53 సహజ వ్యవసాయం-42, రవాణా కమ్యూనికేషన్-70, విపత్తుల నిర్వహణ-43, వ్యర్థాల నిర్వహణ-45, గణిత నమూనా-48, ఇన్స్ పైర్ - 36337 అంశాలలో విద్యార్థినీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు.నేటి బాలలే భావిభారత శాస్త్రవేత్తలని,అదిశగా విద్యార్థుల ఆలోచనలు ఉండేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని టీచర్స్ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి అన్నారు.విద్యార్థి దశ ఎంతో కీలకమైందన్నారు.సమాజానికి ఉపయోగపడే ఎగ్జిబిట్స్ ప్రదర్శించాలన్నారు.అంతకముందు కలెక్టర్ వైజ్ఞానిక ప్రదర్శనలో పిల్లలు ప్రదర్శించిన అంశాలను పరిశీలించి వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో. ఎమ్మెల్సీ రగొత్తం రెడ్డి,గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి , జిల్లా విద్యాశాఖ





అధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, ఎంఈఓ నీలకంఠం, జిల్లాస్థాయి వివిధ ఉపాధ్యాయ అధ్యక్ష, ప్రధాన కోశాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ "దీక్షా దివాస్ " లో హుజురాబాద్ సీనియర్ బీఆర్ఎస్ నాయకులు

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 29 )**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు.. కరీంనగర్ జిల్లా అలుగునూర్లో కేటీఆర్ సమీక్షలో జరగనున్న .దీక్షా దివాస్ కార్యక్రమానికి బయలుదేరిన హుజురాబాద్ సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు..ఈ సందర్భంగా హుజురాబాద్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ.. కెసిఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేదా సబ్బండ వర్గాల ప్రజలను ఏకం చేసి ఉద్యమాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలంగాణ సాధించేందుకు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా "కెసిఆర్ సచ్చుడా తెలంగాణ వచ్చుడా" అనే నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి ఢిల్లీ నాయకుల మెడలు వంచి తెలంగాణ సాధించారని,ఎందరో విద్యార్థులు ఉద్యమకారులు అమరులు అయ్యారని,వందల మంది ప్రాణాలు బలి తీసుకున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయకపోతే భవిష్యత్తు ఉండదని భావించి,ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది అని అన్నారు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పదంలో నడిచింది అంటే దానికి కారణం కేసీఆర్ అని అన్నారు...ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ప్రతాప తిరుమల్ రెడ్డి, అపరాజ ముత్యం రాజు, గని శెట్టి ఉమామహేశ్వర్, వెన్నంపల్లి కిషన్,నాయకులు సంపంగి రాజేందర్,గందె శ్రీనివాస్,కార్యకర్తలు ఉన్నారు.





## సెంట్రల్ షాపి అండ్ లుక్ సిల్వర్ మెన్స్ వేర్ షాప్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన

**శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 29 తెలుగు వెలుగు :**

వికారాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో సర్ఫ్ రాజ్ నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ షాపి అండ్ లుక్ సిల్వర్ సిక్స్ మెన్స్ వేర్ షాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ చిన్నపిల్లలకు పెద్దవాళ్లకు జూన్సు టీ షర్ట్స్ పేదవారికి తగినా తక్కువ ధర హెూల్ సెల్ లో లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్లు,ప్రొప్రైటర్ సర్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ స్వరాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసిన మహానేత కేసిఆర్ ...

**కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ఎందరో నాయకులు ఉద్యమాలు చేసిన ఉద్యమం కోసం తన ప్రాణాన్ని లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహా నాయకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. దీక్ష దివాస్ సందర్భంగా మేడ్చల్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దీక్ష దివస్ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లాలోని ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మరియు జిల్లా ఇంచార్జ్ స్వామి గౌడ్ హాజరయ్యారు. ప్రతి నియోజకవర్గం నుండి గులాబీ శ్రేణులు భారీగా తరలి రావడంతో కార్యకర్తలకు నాయకులకు నూతన ఉత్తేజం ఏర్పడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు నేను ఎప్పుడు తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం చేపట్టలేదని ఎమ్మెల్యేగా గెలిచాక ముఖ్యమంత్రిగా కేసీఆర్





ప్రవేశపెట్టిన పథకాలు అసెంబ్లీలో ఒక బాధ్యతగా కేసీఆర్ మాట్లాడిన మాటలకు ఆకర్షితులమై బిఆర్ఎస్ పార్టీలో చేరామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. రాష్ట్రం ఏర్పడిన పది సంవత్సరాలలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దేశంలోనే అగ్రగామిగా నిలుపుకుంటూ రాష్ట్రానికి కావలసిన సంక్షేమ పథకాలు చేయవలసిన అభివృద్ధి పనులను జరిపించి దేశంలోనే అగ్రగామిగా నిలిచిన నేత మన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను చేసిన అభివృద్ధిని చరిత్రలో ఏ నాయకుడు చేయలేదని ఎమ్మెల్యే అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజలను పెడుతున్న ఇబ్బందులను అభివృద్ధి పక్కతోవ పట్టించి సంక్షేమ పథకాలను ప్రజలకు ఇవ్వకుండా చేస్తున్న మాయమాటలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ఎమ్మెల్యేగా తాను నిలబడతానని ప్రతి ఒక్కరూ కష్టపడి మరోసారి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మన కేసీఆర్ ని చేసుకునే వరకు పోరాడుతానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వివేకానంద, మల్లారెడ్డి, రాజశేఖరరెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు శంబిపూర్ రాజు, స్వామి గౌడ్, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్లు ,కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, కూకట్ పల్లి కో - ఆర్డినేటర్ సతీష్ అరోరా, నాయకులు పాల్గొన్నారు. దీక్ష - దివస్ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం యం. ఎల్. ఎ మాధవరం కృష్ణా రావు నాయకత్వములో నియోజకవర్గం లోని అన్ని డివిజన్ ల ను%శీ%డి కార్పొరేటర్లు, పార్టీ నాయకులు,మహిళలు నాయకులు, కార్యకర్తలు అందరు భారీగా తరళి వచ్చి దీక్షా దివస్ కార్యక్రమం విజయవంతము చేసారు. ఈ కార్యక్రమము లో పాలుగొన్న పార్టీ నాయకులు,మహిళ నాయకులు, కార్యకర్తలకు యం.ఎల్. ఎ మాధవరం కృష్ణా రావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అయ్యప్ప స్వామి మహా పడిపూజలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్..

తెలుగు వెలుగు ప్రతినిధి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుభాష్ నగర్ డివిజన్ సాయిబాబా నగర్ బస్తీలో రాష్ట్ర ఐఎన్టియుసి అధ్యక్షుడు గుంజ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అయ్యప్ప స్వాములు పాడిన భక్తి,భజన గీతాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ పెండ్లి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి,కృష్ణ గౌడ్,రమేష్ మంజుల్కర్,వీరేష్ గుప్తా,నాగరాజు,కే.శంకర్,వాణి,సదానంద,అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు,భక్తులు పాల్గొన్నారు..



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి:

## జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కోలుకుల జగన్,సిఐ కే.నరసింహ లు..

తెలుగు వెలుగు ప్రతినిధి

రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జగద్గిరిగుట్ట స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్,సి.ఐ కేతూరి నరసింహా లు ప్రజలకు సూచించారు.ఈ మేరకు గురువారం రాత్రి జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి వాంబే కాలనీ లో "పోలీస్ భద్రత సైబర్ మోసాలు" పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ముందుగా వాంబే కాలని లో ఎదుర్కొంటున్న పలు అభివృద్ధి,సమస్యల పరిష్కారం గూర్చి చర్చించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రాంతాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు గాని,గుంపులుగా కనబడితే తమకు సమాచారం అందించాలని సూచించారు. కాలనీలో సీసీ కెమెరాలు తప్పక ఏర్పాటు చేసుకోవాలని నేరాల అదుపుకు ఎంతో దోహదపడతాయని కాలనీవాసులకు తెలిపారు.తమ పోలీస్ పెట్రోలింగ్ వాహన సిబ్బందికి సహకరించాలన్నారు.ముఖ్యంగా పలు సంస్థలు రుణాల కోసం,బ్యాంకుల ద్వారా వచ్చే ఫోన్ల పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు.ఏదైనా అనుమానం ఉంటే తమకు సంప్రదించాలన్నారు.స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ప్రతి ప్రాంతాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి పథంలోకి నడిపిస్తున్నానని అందుకు డివిజన్ ప్రజలు ఎంతో సహకరిస్తున్నారన్నారు.ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ.శంకర్,బీసీ సెల్ అధ్యక్షుడు విఠల్ ముదిరాజ్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిహెచ్.దాసు,న్యూ రాజీవ్ గాంధీనగర్ అధ్యక్షులు ఎన్.సాయిలు యాదవ్,వాంబే కాలనీ అధ్యక్షులు మురళి,ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావు,మహిళ నాయకురాలు మౌనిక,వాంబే కాలనీ ప్రజలు,మహిళలు , యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



# భారతదేశానికి స్వాతంత్రాన్ని తెచ్చింది గాంధీ అయితే తెలంగాణకు స్వాతంత్రాన్ని తెచ్చింది తెలంగాణ జాతిపిత కెసిఆర్...ఎర్రబెల్లి సతీష్ రావు

తెలుగు వెలుగు ప్రతినిధి

భారతదేశానికి స్వాతంత్రాన్ని తెచ్చింది గాంధీ అయితే తెలంగాణకు స్వాతంత్రాన్ని తెచ్చింది తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పేర్కొన్నారు.బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన దీక్షా దివస్ కార్యక్రమానికి ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్ నుంచి భారీగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# గురువును ఘనంగా సత్కరించిన బిజెపి నేత గోపాలరావు...

తెలుగు వెలుగు ప్రతినిధి

విద్యాబుద్ధులు నేర్పిన చిన్ననాటి గురువును శేలింగంపల్లికి చెందిన బిజెపి నాయకులు ఏ గోపాలరావు ఘనంగా సత్కరించారు. పాఠశాలలో చదివే రోజుల్లో 1 తరగతి నుండి 5 తరగతి వరకు విద్య నేర్పిన చిన్ననాటి గురువు అనంతచార్యుల కమల ప్రసన్న నగర్ లో నివాసముంటున్నారని తెలియడంతో రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజుతో కలిసి రిటైర్ ప్రధానోపాధ్యాయులు గురువుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి వారి ఆశీర్వాదాలు గోపాల్ రావు తీసుకున్నారు.



# బస్తీలలో చోరీలకు పాల్పడుతున్న మతిస్థిమితం లేని యువకుడికి దేహశుద్ధి..

తెలుగు వెలుగు ప్రతినిధి

మతిస్థిమితం లేని యువకుడు పలు బస్తీలలో చోరీలకు పాల్పడుతున్న సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉమాదేవి నగర్,అంబేద్కర్ నగర్, ఎన్.టి.ఆర్.నగర్,చంద్రగిరి నగర్,శ్రీనివాస్ నగర్ ప్రాంతాలలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లా దూపల్లె పట్టణ ప్రాంతానికి చెందిన కోనేరు కిరణ్ చారి (30) కొద్ది రోజులుగా జగద్గిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతున్నట్లు తెలిసింది.ఇతను నిజాంపేటలోని శ్రీ లలితా గాయత్రి హెచ్.పి.గ్యాస్ ఏజెన్సీ లో డెలివరీ బాయ్ గా పనిచేసేవాడని తెలిపారు.ఇదిలా ఉండగా గత కొద్ది రోజులుగా ఆయా ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్లతో పాటు,ఇతరత్రా ఎలక్ట్రానిక్ పరికరాలు,వస్తువులను దొంగిలించాడని వారు తెలిపారు.బస్తీ నాయకులు సిసి ఫుటేజీ లో సైతం చోరీలకు పాల్పడుతున్న చిత్రాలు కనిపించాయన్నారు.ఈ విషయమై జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వారు అదుపులోకి తీసుకొని విచారించి మతిస్థిమితం సరిగా లేదని నిర్ధారణకు వచ్చారు.శుక్రవారం ఉదయం సమయంలో గ్యాస్ దొంగలిస్తుండగా స్థానికులు పట్టుకొని కరెంటు స్తంభానికి కట్టేసి దేహశుద్ధి చేశారు.ఈ సమాచారం జగద్గిరిగుట్ట పోలీసులకు అందజేశారు.ఈ విషయమై పోలీసులు అతనికి మతిస్థిమితం సరిగా లేదని ఆసుపత్రికి తరలించాలని చెప్పినట్టు స్థానికులు తెలిపారు.ఇతనిపై గతంలో కూడా మూడు నాలుగు కేసులు ఉన్నట్లు సమాచారం..



# కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని కలిసిన

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఆర్.యం.పి డాక్టర్స్ :

తెలుగు వెలుగు ప్రతినిధి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఆర్.యం.పి డాక్టర్స్ శుక్రవారం రోజు కుత్బుల్లాపుర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి స్వగృహమున నందు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్స్ నిరంజన్ రెడ్డి,రవి కుమార్ రెడ్డి ,రాము,అంజన్ గౌడ్,రాజు,సుదర్శన్,జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు గణేష్,ప్రధాన కార్యదర్శి రవీందర్ లు పాల్గొన్నారు..



# జే.కే.టైర్స్ షోరూమ్ ని ప్రారంభించిన

## నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి :

తెలుగు వెలుగు ప్రతినిధి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వాసులు రవి గౌడ్,భాస్కర్ గౌడ్ లు నూతనంగా ఏర్పాటు చేసుకున్న జే.కే టైర్స్ షోరూమ్ ను శుక్రవారం రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.అనంతరం రవి గౌడ్,భాస్కర్ గౌడ్ లు హన్మంత్ రెడ్డి ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,1వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజిరెడ్డి,జీవిరెడ్డి,మైనారిటీ అధ్యక్షులు అంజాద్,కొలన్ మల్లిఖార్జున్ రెడ్డి,నవీన్ తదితరులు పాల్గొన్నారు..



# బాలనగర్లో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ...

## కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...

తెలుగు వెలుగు ప్రతినిధి

బాలానగర్ ఎంపీ సంజీవయ్య కాలని అంగన్వాడి పాఠశాల నందు నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ మహోత్సవం గురువారం రాత్రి ఘనంగా జరిగింది. స్థానిక నాయకులు ఏ సత్యనారాయణ గురుస్వామి మరియు ఏ.సాయి కన్నె స్వామి వారి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి అయ్యప్ప స్వామి మహాపడిపూజ మహోత్సవంలో పాల్గొని, సాయి కన్నెస్వామిని ఆశీర్వదించి, అయ్యప్ప స్వామి దివ్య దర్శనము గావించి, తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామివారి కృపకటాక్షాలకు పాత్రులైనారు.



# పారిశుద్ధ్య కార్మికులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ:

తెలుగు వెలుగు ప్రతినిధి

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు శుక్రవారం మగ్దుం నగర్ లోని శ్రీ సాయి కళ్యాణమండపం ప్రాంగణంలో స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ (శివ గురుస్వామి) ఆధ్వర్యంలో సుమారు 20 మంది కి ప్లేట్లు,గ్లాసులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ఎంతో ఓర్పుగా పనిచేసే పారిశుద్ధ్య సిబ్బంది పట్ల ప్రతి ఒక్కరు గౌరవంగా వ్యవహరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మల్లేష్ గౌడ్,పాపిరెడ్డి,సాయి పార్టీ శ్రేణులు,శివస్వాములు తదితరులు పాల్గొన్నారు..




# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను కలిసిన నియోజకవర్గ ప్రజలు :

తెలుగు వెలుగు ప్రతినిధి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు,నాయకులు,సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతులు అందజేశారు.ఆయా సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.పలువురు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు..



# ఆయుష్ హెూమియోపతి హెల్త్ అధికారులు డా.లలిత,డా.రాజ్ మోహన్ ఆధ్వర్యంలో బౌరంపేట్ వార్డు ఆఫీస్ లో యోగ సెంటర్ ను ఏర్పాటు చేసిన

## బీజేపి నాయకులు పీసరి కృష్ణారెడ్డి..

తెలుగు వెలుగు ప్రతినిధి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశానికి ప్రధానమంత్రి అయిన తరువాత జూన్ 21న ప్రపంచ యోగ దినోత్సవంగా ఏర్పాటు చేయడం ప్రపంచ స్థాయిలో యోగకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం,భారతీయులుగా ప్రతి ఒక్కరు ఎంతో గర్వించదగ్గ విషయం.ప్రస్తుతం మారిన వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రతి మనిషి ప్రతిరోజు తప్పనిసరిగా యోగ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త%శీ%గా నిర్వహిస్తున్న ఆయుష్ పతకం ద్వారా ప్రజలకు ఉచితంగా యోగ శిక్షణ తరగతులు లను ఏర్పాటకు బౌరంపేట ఆయుష్ హెూమియోపతి ద్వారా ఇద్దరు యోగ శిక్షకులను ప్రభుత్వం కేటాయించడం జరిగిందని అన్నారు.కావున ఈ యొక్క అవకాశాన్ని బౌరంపేట్ గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని నేటి నుండి ఇద్దరు యోగ టీచర్లు శిరీష,సాయికృష్ణ అందుబాటులో ఉంటారని, ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా యోగాతో నయం అవుతుందని,వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు పాల్గొనవచ్చని అన్నారు.కావున ప్రజా ప్రతినిధులు,డ్వాక్రా మహిళా గ్రూప్ సభ్యులు ప్రత్యేకంగా ఈ సమాచారం గ్రామ ప్రజలందరికి తెలియజేయగలరని మనవి చేస్తున్నాను.ఈ కార్యక్రమంలో యోగ శిక్షకులు శ్రీమతి శిరీష,సాయికృష్ణ బీజేపీ నాయకులు నల్ల రామచంద్రరెడ్డి,సరుగారి సత్తిరెడ్డి,గోనె మల్లారెడ్డి,ఆర్.నర్సింహా చారి,డి.ప్రభాకర్ రెడ్డి,కమ్మరి రమేష్ చారి,నల్ల రాజిరెడ్డి,కొమ్ము ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు..



# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సోదరుడు జగదీశ్వర్ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి..

తెలుగు వెలుగు ప్రతినిధి



# ములుగులో ఉద్రిక్తత

### బీఆర్ఎస్ జెండాలను తొలగించిన గ్రామ పంచాయతీ అధికారులు

**ములుగు, నవంబర్ 29 తెలుగు వెలుగు:**

ములుగు జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత ఏర్పడింది. దీక్షా దివస్ నేపథ్యంలో టౌన్‌లోని బస్టాండ్ నుంచి సాధన స్కూల్ వరకు జాతీయ రహదారి డివైడర్‌కు ఇరువైపులా బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ జెండాలు, తోరణాలు కట్టారు. అయితే అనుమతి లేకుండా జెండాలు పెట్టారనే కారణంతో శుక్రవారం తెల్లవారుజామున గ్రామపంచాయతీ అధికారులు తొలగించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు అక్కడి చేరుకుని.. సిబ్బందిని అడ్డుకున్నారు. దీంతో వారు తోరణాలను తొలగించడాన్ని ఆపేశారు. ఈ క్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి, పార్టీ నాయకులు పోరిక గోవింద్ నాయక్, విజయరామ్ నాయక్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్ మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. ప్రభుత్వానికి, మంత్రి సీతక్కకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. బీఆర్ఎస్ జెండాలు, కేసీఆర్ ఫొటోల తొలగింపుపై తెలంగాణ వాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు వస్తే బ్యానర్లు ఉంటయి, రాహుల్ గాంధీ వస్తే బ్యానర్లు ఉంటయి, సీఎం సోదరుల పుట్టిన రోజు బ్యానర్లు ఉంటయి, డిప్యూటీ సీఎం భార్య బ్యానర్లు ఉంటయి. వీళ్లకు పర్మిషన్లు ఉండవు, ఆంక్షలు ఉండవు. కానీ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన కేసీఆర్ ఆమరణ దీక్ష రోజైన దీక్షా దివస్ బ్యానర్లు మాత్రం తొలగిస్తారా అని మండిపడుతున్నారు. తెలంగాణకు అడ్డం పడ్డోళ్లకు తెలంగాణలో చోటుంటది కానీ, రాష్ట్రాన్ని సాధించిన తొలి సీఎంకి చోటు లేదా అని ప్రశ్నిస్తున్నారు.



# పెద్దపులి దాడిలో మహిళ మృతి

**ఆసిఫాబాద్, నవంబర్ 29 తెలుగు వెలుగు:**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పులి దాడిలో మహిళ మృతిచెందింది. శుక్రవారం ఉదయం కాగజ్‌నగర్ మండలం నజ్రుల్ నగర్‌లో వ్యవసాయ పనులకు వెళ్తుండగా మహిళపై పులి దాడి చేసింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడింది. తోటి కూలీలు కేకలు వేయడంతో అది పారిపోయింది. వెంటనే ఆమెను దవాఖానకు తరలించారు. అయితే ఆమె అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలిని గన్నారం వాసి మోర్లె లక్ష్మీగా (21) గుర్తించారు. మృతదేహంతో కాగజ్‌నగర్ అటవీ కార్యాలయం ముందు ఆమె బంధువులు ధర్నాకు దిగారు. తమకు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఆసిఫాబాద్ జిల్లాలో గత కొన్ని రోజులుగా పెద్దపులి కలలం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. గురువారం ఉదయం వాంకిడి మండలంలోని సోనాపూర్ అటవీ ప్రాంతంలో పశువుల మందపై దాడిచేసింది. తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దుల్లో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు వెల్లడించారు. గత ఆదివారం కూడా మండలంలోని దాబా, బండకాస గ్రామంలో కోర్ డోబ్రాలొద్ది ప్రాంతంలో ఆవుల మందపై పులిదాడి చేసింది. ఈ దాడిలో ఒకఆవు మృతిచెందగా మరో రెండుఆవులకు తీవ్ర గాయాలు అయ్యాయి. బండకాస గ్రామానికి చెందిన పశువుల కాపరి సోయం బాబురావు ఆదివారం మధ్యాహ్నం గ్రామసమీపం లో పశువులను మేతకు తీసుకువెళ్లాడు. మధ్యాహ్నం పులి పశువుల మందపై దాడిచేసింది. పశువుల కాపరి పులిని చూసి భయందోళనకు గురై గ్రామస్థులకు సమాచారం అందించారు. గ్రామస్థులు అటవీశాఖ అధికారులకు సమా చారం అందించారు. అనంతరం వారు వచ్చి ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు. పులి పశువుల మందైప దాడి చేయడంతో సమీపప్రాంతాల గిరిజన రైతులు భయాందోళకు గురవుతున్నారు.



# విద్యావ్యవస్థపై మంత్రి నారాలోకేశ్ కొత్త నిర్ణయం

**అమరావతి, నవంబర్ 29 తెలుగు వెలుగు:**

ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీ, మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. డిసెంబర్ 7న తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల మెగా సమావేశం నిర్వహించాలని మంత్రి నిర్ణయించారు. రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లోకేష్ పిలుపునిచ్చారు. ఈ మెగా సమావేశానికి ప్రజాప్రతినిధులు, దాతలు, పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంధ సంస్థలను ఆహ్వానిస్తూ మంత్రి లోకేష్ శుక్రవారం లేఖను విడుదల చేశారు. విద్యావ్యవస్థకు అతి పెద్ద పండుగగా రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 7న నిర్వహించనున్న తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పాఠశాలల బలోపేతానికి, విద్యార్థి వికాసానికి, సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య ఓ ఆత్మీయ వారధిగా సమావేశం ఉండనుందన్నారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రమంతా ఒకేసారి డిసెంబర్ 7న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం జరుగనుందని తెలిపారు. సమావేశాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. వార్డు సభ్యుల నుంచి పార్లమెంటు సభ్యుల వరకూ... సర్పంచ్ నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రజాప్రతినిధులు అందరూ రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలని కోరారు. ఒకే పాఠశాలలో కాకుండా వారి వారి గ్రామాల పాఠశాలల్లో జరిగే మెగా పేరెంట్- టీచర్ మీటింగ్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం ద్వారా పిల్లల చదువు, పరివర్తన, క్రమశిక్షణను తల్లిదండ్రులు తెలుసుకోవచ్చి మంత్రి లోకేష్ లేఖలో పేర్కొన్నారు.



# అబద్ధాల్లో జగన్‌కు ఆస్కార్ ఇవ్వొచ్చు

### పలు అంశాలపై ప్రశ్నలు గుప్పించిన ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి

**అమరావతి, నవంబర్ 29 తెలుగు వెలుగు**

: అబద్ధాలను అందంగా అల్లటంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన షర్మిల.. జగన్ వ్యాఖ్యలపై పలు ప్రశ్నలు సంధించారు. శాలువలు, సన్మానాలు, అవార్డులు కోరుకొనే ముందు జగన్ కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2021, మే నెలలో సెకీ వేసిన వేలంలో యూనిట్ ధర గరిష్టంగా రూ.2.14 పైసలు ఉంటే, తమరు రూ.2.49 పైసలకు కొన్నందుకు శాలువలు కప్పాలా అంటూ వ్యాఖ్యలు చేశారు. "అదానీ వద్ద గుజరాత్ రాష్ట్రం యూనిట్ ధర రూ 1.99 పైసలకే కొంటే.. అదే కంపెనీ నుంచి 50పైసలు ఎక్కువ పెట్టి, రూ.2.49 పైసలకు కొన్నందుకు మీకు సన్మానాలు చేయాలా . అదానీతో ఒప్పందానికి దేశంలో ఏ రాష్ట్రం ముందుకు రాకుంటే.. ఆగమేఘాల మీద ఒప్పందానికి మీరు ముందుకు వచ్చినందుకు మీకు అవార్డులు ఇవ్వాలా. ట్రాన్స్మిషన్ ఛార్జీల భారం అక్కడ ఇక్కడ లేకుంటే గుజరాత్‌కి ఇచ్చిన రేటు ప్రకారం ఏపీకి రూ 1.99 పైసలకు అదానీ ఎందుకు ఇవ్వలేదు?.. రూ.2.49 రేటుకు మీరెందుకు ఒప్పుకున్నారు? ట్రాన్స్మిషన్ ఛార్జీలు గరిష్ఠంగా యూనిట్ రూ.1.70 పైసలు పడతాయని.. మీ హయాంలోనే ఇంధన శాఖ చెప్తుంటే ఎటువంటి ఛార్జీలు లేవని చెప్పే మీ మాటలు శుద్ధ అబద్ధం కాదా? ఒక ముఖ్యమంత్రిని ఒక వ్యాపారవేత్త అధికారికంగా కలిస్తే గోప్యత పాటించడం దేశంలో ఎక్కడైనా ఉందా? దమ్ముంటే జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలి" అంటూ షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు.



# నేడు అనంతపురం జిల్లాలో సీఎం చంద్రబాబునాయుడు పర్యటన

**అనంతపురం,నవంబర్ 29 తెలుగు వెలుగు:**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. ఒకరోజు పర్యటనలో భాగంగా బొమ్మనహాల్ మండలం నేమకల్లు ఇందిరమ్మ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేస్తారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత స్వయంగా ముఖ్యమంత్రి పింఛన్ల పంపిణీలో భాగస్వాములవుతున్నారు. రచ్చబండ తరహాలో నేమకల్లు గ్రామ ప్రజలతో ముఖ్యమంత్రి సమావేశమౌతారు. శనివారం ఉదయం 11 గంటలకు: తాడేపల్లిలోని నివాసం నుంచి రోడ్డు మార్గాన విజయవాడ విమానాశ్రాయానికి బయలుదేరుతారు. 11.40: విజయవాడ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి విమానంలో బయలుదేరి మధ్యాహ్నం 12.25 గంటలకు బెంగళూరు విమానాశ్రాయానికి చేరుకుంటారు. 12.45: బెంగళూరు విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో నేమకల్లు హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 12.45 గంటల నుంచి 12.50 గంటల వరకూ ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారు. 12.50 గంటల నుంచి 1.20 గంటల వరకూ విశ్రాంతి తీసుకుంటారు. 1.20 గంటలకు హెలిప్యాడ్ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 1.25 గంటలకు నేమకల్లు ఇందిరమ్మ కాలనీకి చేరుకుంటారు. 1.25 గంటల నుంచి 1.55 గంటల వరకూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. 1.55 గంటల నుంచి 2.00 గంటల వరకూ నేమకల్లులోని ఆంజనేయస్వామిని దర్శించుకుంటారు. ఆ తరువాత 3.05 గంటల వరకూ స్థానిక ప్రజలతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 3.10 గంటలకు నేమకల్లు హెలిప్యాడ్‌కు చేరుకొని 3.15 గంటల వరకూ ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారు. 3.45 గంటలకు హెలికాప్టర్‌లో బెంగళూరుకు బయలుదేరుతారు.



# ప్రియుడితో కలిసి భర్త హతమార్చిన భార్య

### ఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో చోటుచేసుకుంది

**నాగర్ కర్నూల్, నవంబర్ 29తెలుగు వెలుగు:**

తమ వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని కట్టుకున్న భర్తనే ప్రియుడితో కలిసి దారుణంగా హత్య చేసిన ఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో చోటుచేసుకుంది. ఈ హత్యపై ఎవరికీ అనుమానం రాకుండా ఆత్మహత్యగా చిత్రీకరించడానికి ప్రయత్నం చేసి, పోలీసులకు అడ్డంగా పట్టుబడ్డారు. ఈ ఘటనకు సహకరించిన మరో ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్?కు తరలించారు. కేసుకు సంబంధించిన వివరాలను నాగర్?కర్నూల్ డీఎస్పీ శ్రీనివాసులు మీడియా సమావేశంలో వెల్లడించారు. వరాల్లోకి వెళితే, 2011లో కీర్తి, జగదీష్?లు ప్రేమ వివాహం చేసుకున్నారు. అనంతరం నాగర్?కర్నూల్?లో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నారు. జగదీష్ బిజినపల్లి జిల్లా పరిషత్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. బిజినపల్లి మండలంలో గుడ్లనర్వ గ్రామానికి చెందిన నాగరాజుతో కీర్తికి పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్త తప్పుదారి పట్టి, వివాహేతర సంబంధంగా మారింది. ఈ విషయంపై కీర్తి, జగదీష్?ల మధ్య పలుమార్లు గొడవలు జరిగాయి. కీర్తి ప్రియుడు నాగరాజుకు కూడా తన భార్యతో ఈ వివాహేతర సంబంధంపై గొడవలు జరుగుతుండేవి. ఈ గొడవలకు ముగింపు పలకాలని కీర్తి, నాగరాజులు నిర్ణయించుకున్నారు. కీర్తి భర్త జగదీష్?ను హతమార్చితే తమ సంబంధానికి అడ్డు ఉండదని భావించారు. కీర్తి, నాగరాజు నవంబర్? 25వ తేదీన పథకం ప్రకారం మత్తు మందు కలిపిన మద్యాన్ని జగదీష్?కు తాగించారు.అయినా జగదీష్ చనిపోకపోవడంతో సమీపంలో ఉన్న కేఎల్?ఐ కాలువలోకి తీసుకెళ్లి అందులో ముంచి అతనికి ఊపిరాడకుండా చేసి చంపేశారు. అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా కనిపించడం లేదంటూ కీర్తి నాటకం ప్రారంభించింది. ఆ తర్వాత వెంటనే కేఎల్?ఐ కాలువలో ఒక మృతదేహం దొరికింది. అది జగదీష్?దే అని గుర్తించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు పోస్టుమార్టం రిపోర్ట్?లో దొరికిన ఆధారాలతో విచారణ ప్రారంభించారు. ముందుగా జగదీష్? భార్య కీర్తిని విచారించిన పోలీసులు, అన్ని నిజాలను తెలుసుకున్నారు. జగదీష్ హత్యకు భార్య కీర్తితో పాటు ఆమె ప్రియుడు నాగరాజు, ఆమె తల్లి పద్మ కూడా సహకరించినట్లు కనిపెట్టారు. మత్తు పదార్థాలు అందించి హత్యకు సహకరించిన శివ, సుధాకర్, మోహన్, సాయికుమార్?ల ప్రమేయం కూడా ఉన్నట్లు విచారణలో తేలింది. మొత్తం ఏడుగురు వ్యక్తులు జగదీష్ హత్య కేసులో ఉన్నట్టు దర్యాప్తులో తెలుసుకున్నారు. నిందితులను కోర్టు ముందు హాజరు పరిచి రిమాండ్?కు తరలిస్తున్నట్లు నాగర్?కర్నూల్ డీఎస్పీ తెలిపారు.

# కేసీఆర్ చిత్తశుద్ధి, నిబద్ధత వల్లే రాష్ట్రం సిద్ధించింది

### రాష్ట్ర ఏర్పాటు కోసం మృత్యువును సైతం ముద్దాడిన మహనీయుడు కేసీఆర్ : హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 29 తెలుగు వెలుగు:**

కేసీఆర్ చిత్తశుద్ధి, నిబద్ధత వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అని నినాదమిచ్చి రాష్ట్ర సాధన కోసం మృత్యువును సైతం ముద్దాడేందుకు కేసీఆర్ గారు తెగించిన రోజు నవంబర్ 9 అని చెప్పారు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగించి.. స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సందర్భమన్నారు. ఇన్నేండ్లు గడిచినా ఆ నాటి పరిస్థితులు ఇంకా తన ముందు కదలాడుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. కేసీఆర్ త్యాగాల ఫలం తెలంగాణ, కేసీఆర్ ఉద్యమ ఫలితం తెలంగాణ అని ఎక్స్ వేదికగా వెల్లడించారు. "తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అని నినాదమిచ్చి రాష్ట్ర సాధన కోసం మృత్యువును సైతం ముద్దాడేందుకు కేసీఆర్ గారు తెగించిన రోజు నేడు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగించి..స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సందర్భం. ఇన్నేళ్ళు గడిచినా ఆ నాటి పరిస్థితులు ఇంకా నా ముందు కదలాడుతూనే ఉన్నాయి. కేసీఆర్ గారి చిత్తశుద్ధి, నిబద్ధత వల్లే రాష్ట్రం సాధ్యమైంది. మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ గారు తన 1996-2012' పుస్తకంలో కెసిఆర్ గారి నిబద్ధత గురించి ఇలా ప్రస్తావించారు. కేంద్ర మంత్రిగా మీకు ఏ శాఖ కేటాయించాలి అని అడిగినప్పుడు కేసీఆర్ గారు ఇచ్చిన సమాధానం.. "ప్రణబ్‌జీ, నా లక్ష్యం మీకు తెలుసు. నాకు ప్రత్యేక తెలంగాణ కావాలి. మీరు నాకు ఏ శాఖను కేటాయించారనేది ముఖ్యం కాదు. మీరేది కేటాయించినా నాకు సమ్మతమే. కానీ దయచేసి తెలంగాణను ఇవ్వండి." ఇదీ కేసీఆర్ అంటే. ఇదీ ఆయన కమిట్మెంట్. కేసీఆర్ త్యాగాల ఫలం తెలంగాణ. కెసిఆర్ ఉద్యమ ఫలితం తెలంగాణ. జై తెలంగాణ.. జై కేసీఆర్' అంటూ హరీశ్ రావు ట్వీట్ చేశారు.





# పెరిగిన చలి తీవ్రత

### న్యాల్కల్‌లో 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతగా నమోదు

**హైదరాబాద్, నవంబర్ 29 తెలుగు వెలుగు:**

రాష్ట్రంలో చలి తీవ్రత పెరగుతున్నది. సంగారెడ్డి జిల్లాలోని న్యాల్కల్‌లో రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శుక్రవారం ఉదయం న్యాల్కల్‌లో 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. కోహిర్‌లో 9.2 డిగ్రీలు, గుమ్మడిదలలో 9.2, సత్వార్‌లో 9.3, మెదక్ జిల్లా శివ్వంపేటలో 8.9, సిద్దిపేట జిల్లా పోతిరెడ్డిపేటలో 10.9 డిగ్రీలు నమోదయింది. ఇక ఆదిలాబాద్‌లో 9.7 డిగ్రీలు, పటాన్‌చెరులో 12.2, హనుమకొండలో 13.5, రామగుండంలో 13.8, నిజామాబాద్‌లో 14.3 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కాగా, రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 15 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదు కావడం చలి తీవ్రతకు అద్దంపడుతున్నది. ఉదయం 8 దాటినా ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటే వణికిపోతున్నారు. చలిమంటలు వేసుకుని కాచుకుంటున్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా భీమ్‌పూర్-టీలో అత్యల్పంగా 8.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైన విషయం తెలిసిందే. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ)లో 8.8 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్‌లో 9.4 డిగ్రీలు, మెదక్ జిల్లా శివ్వంపేటలో 9.5 డిగ్రీలు, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో 10 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రత నమోదైంది. నిజామాబాద్ జిల్లా జుక్కల్‌లో 10.4 డిగ్రీలు, సిద్దిపేట జిల్లా కోట్‌గిరిలో 10.4, కొండపాకలో 10.6 డిగ్రీలు, నిర్మల్ జిల్లా పెంబిలో 10.7 డిగ్రీలు, వికారాబాద్ జిల్లా మరిపల్లిలో 10.8 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.



# కేసీఆర్ పోరాటం ఎప్పటికీ గుర్తుండిపోతుంది : ఎర్రబెల్లి దయాకర్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 29 తెలుగు వెలుగు:**

కేసీఆర్ పోరాటం ఎప్పటికీ గుర్తుండిపోతుందని, తెలంగాణ ఉద్యమ చరిత్రను మలుపు తిప్పిన రోజు అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలను ఫణంగా పెట్టిన వ్యక్తి కేసీఆర్ అని తెలిపారు. తెలంగాణను అద్భుతంగా అభివృద్ధి చేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కానీ ఇవాళ తెలంగాణ సాధించిన కేసీఆర్‌ను కేసీఆర్‌ను ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ బిడ్డలపై తుపాకీ పట్టుకుని తిరిగి.. నేడు తుపాకీరాముడు ముచ్చట్లు చెబుతున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి మండిపడ్డారు. త్వరలోనే తుపాకీ రాముడి తుప్పును ప్రజలు వదలగొడతారని విమర్శించారు.



# రితేశ్వరి ఆత్మహత్య కేసును కొట్టేసిన గుంటూరు జిల్లా కోర్టు

### 2015లో వరంగల్‌కు చెందిన రితేశ్వరి ఆత్మహత్య

### న్యాయం కోసం తొమ్మిదేళ్లుగా పోరాటం

**అమరావతి, నవంబర్ 29తెలుగు వెలుగు:**

వరంగల్ జిల్లాకు చెందిన రితేశ్వరి ఆత్మహత్య కేసును గుంటూరు జిల్లా కోర్టు కొట్టివేసింది. ర్యాగింగ్, వేధింపుల ఆరోపణలతో 2015లో రితేశ్వరి ఆత్మహత్య చేసుకుంది. ఈ కేసులో న్యాయం కోసం ఆమె తల్లిదండ్రులు తొమ్మిదేళ్లుగా పోరాడుతున్నారు. రితేశ్వరి తల్లిదండ్రులు ప్రస్తుతం రాజమహేంద్రవరంలో ఉంటున్నారు. నాగార్జున యూనివర్సిటీలో ఆర్కిటెక్చర్ విద్యార్థిని రితేశ్వరి ఆత్మహత్య కేసులో కోర్టు ఈ రోజు తీర్పును వెలువరించింది. ప్రాసిక్యూషన్ నేరం నిరూపించలేకపోయిందని చెబుతూ కోర్టు కేసును కొట్టివేసింది.ర్యాగింగ్, వేధింపుల కారణంగా 2015లో రితేశ్వరి ఆత్మహత్య చేసుకుంది. తాను ర్యాగింగ్ కారణంగానే ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె సూసైడ్ నోట్ రాసింది. పెదకాకాని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. గుంటూరు కోర్టులో ఈ కేసు తొమ్మిదేళ్ల పాటు విచారణ జరిగింది. ఈరోజు కోర్టు తీర్పు వెలువరించింది.

# డ్రగ్స్ తీసుకున్నా, సరఫరా చేసినా నేరమే

### ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ

**అమరావతి, నవంబర్ 29తెలుగు వెలుగు:**

గంజాయి, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ (ఎలైట్ యాంటీ నార్కోటిక్ గ్రూప్ ఫర్ లా ఎన్ ఫోర్స్ మెంట్)ని ఏపీ ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈగల్ చీఫ్ గా ఆకే రవికృష్ణను నియమించారు. మీడియాతో రవికృష్ణ మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకున్నా, సరఫరా చేసినా నేరమేనని చెప్పారు. డ్రగ్స్, గంజాయి నివారణపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని తెలిపారు. నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్ స్టాన్సెస్ చట్టం ఎంత కఠినమైనదో అందరికీ తెలియాలని చెప్పారు. ఈ కేసుల్లో దోషులుగా తేలితే ఏడాది నుంచి 20 ఏళ్ల వరకు శిక్షలు ఉన్నాయని తెలిపారు. రూ. 2 లక్షలకు పైగా జరిమానా విధించే అవకాశముందని చెప్పారు. ఈ చట్టం కింద విద్యార్థిపై కేసు నమోదైతే అతడికి చాలా నష్టం జరుగుతుందని అన్నారు.

# దుబాయ్ లా భారత్‌లో టాక్స్ ఫ్రీ స్టేట్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కేంద్ర ప్రభుత్వం కొంత కాలంగా పన్ను విధానంలో మార్పులు చేయలేదు. అయితే కొత్త పన్ను విధానంలో మాత్రం.. కీలక మార్పులు చేస్తోంది. ఇటీవల స్టాండర్డ్ డిడక్షన్ కూడా పెంచింది. ఇదే సమయంలో పన్ను శ్లాబుల్ని కూడా సవరించింది. మరింత సరళీకృతం చేసింది. దీంతో మధ్య తరగతి ప్రజలకు, మధ్య ఆదాయ వర్గానికి ఉపశమనం కలిగింది. మన దేశంలో నిర్దిష్ట పరిమితికి మించి సంపాదించే డబ్బుపై ప్రభుత్వానికి ఇన్‌కంటాక్స్ చెల్లించాల్సి వస్తుంది. ఇక ఎంత ఆదాయంపై టాక్స్ ఎంత కట్టాలి అనేది .. ఆయా టాక్స్ శ్లాబులపై ఆధారపడి ఉంటుంది. పాత పన్ను విధానంలో.. కొన్ని టాక్స్ సేవింగ్ ఇన్వెస్ట్‌మెంట్లతో పన్ను మినహాయింపులు పొందొచ్చు.÷-రపంచంలోనే అత్యంత ధనిక నగరాల్లో ముందు వరుసలో ఉన్న దుబాయ్‌లో టాక్స్ ఉండదన్న సంగతి తెలిసిందే. ఇక మన దేశంలో కూడా ఇలాంటి ఒక రాష్ట్రం ఉంది. సిక్కిం రాష్ట్ర ప్రజలు.. కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి పన్ను కట్టాల్సిన పని లేదు. వీరికి టాక్స్ పేమెంట్స్ నుంచి మినహాయింపు ఉంది. మన దేశంలో అత్యంత తక్కువ జనాభా ఉన్న రాష్ట్రం కూడా ఇదే. భారత్‌లో 22వ రాష్ట్రంగా గతంలో విలీనమైంది. 1975లో ప్రత్యేకంగా ఒక రెఫరెండం నిర్వహించి మరీ సిక్కింను దేశంలో విలీనం చేశారు. అప్పుడే సిక్కింను పరిపాలిస్తున్న రాజు.. విలీనం కోసం ఒక షరతు పెట్టారు. ఇప్పటివరకు అంటే 1975కు ముందు పన్ను చెల్లింపుల్లో తాము ఎలాంటి చట్టాలు, నిబంధనలు పాటిస్తున్నామో.. విలీనం అయిన తర్వాత కూడా అలాగే ఉండాలని సూచించారు. అంటే.. ఒక ప్రత్యేక హోదా కిందే దేశంలో విలీనానికి ఒప్పుకుంది. 1975కు ముందు నుంచే సిక్కిం.. తమ సొంత పన్ను చట్టం-1948 అనుసరిస్తూ వస్తుంది. దీని ప్రకారమే కేంద్రానికి వీరు పన్ను చెల్లించరు. 2008లో మాత్రం కేంద్రం.. సిక్కింలో ఉన్న ఇన్‌కంటాక్స్ యాక్ట్‌ను రద్దు చేసింది. రాష్ట్రంలో ప్రత్యేకంగా ఆర్టికల్ 371 (ఎఫ్) విధించింది. టాక్స్ పేమెంట్స్ కోసం కొత్తగా సెక్షన్ 10 (26 ఏఏఏ) తెచ్చింది. దీని ప్రకారం కూడా.. సిక్కింలోని 94 శాతం జనం పన్ను చెల్లింపుల నుంచి మినహాయింపులు పొందుతున్నారు. ఈ సెక్షన్ ప్రకారం.. ఇతర ప్రాంతాల నుంచి స్వీకరించే డివిడెండ్లు, సెక్యూరిటీలపై కూడా వడ్డీల వంటి విషయంలో సిక్కిం ప్రజలు టాక్స్ బెనిఫిట్స్ పొందుతున్నారు. సిక్కింతో పాటుగా.. ఇతర ఈశాన్య రాష్ట్రాలైన త్రిపుర, మణిపూర్, నాగాలాండ్, అసోం, అరుణాచల్ ప్రదేశ్, జమ్ముకశ్మీర్, లద్దాఖ్ వంటి ప్రాంతాల్లో నివసిస్తున్న షెడ్యూల్ తెగల ప్రజలకు కూడా పన్ను చెల్లింపుల నుంచి మినహాయింపు ఉంది. సెక్షన్ 10(26) ప్రకారం కొన్ని ప్రత్యేక ప్రాంతాల ప్రజలకు ఈ టాక్స్ వర్తించదు.




# దామగుండం అటవీ ప్రాంతంలో కార్చిచ్చు!

### భారీగా ఎగిసిపడుతున్న మంటలు

**హైదరాబాద్, నవంబర్ 29తెలుగు వెలుగు:**

వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండంలోని అటవీ ప్రాంతంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దీంతో అడవిలో మంటలు భారీగా ఎగసిపడుతున్నాయి. అయితే మంటలకు కారణాలు తెలియరవడంలేదు. నిన్న మధ్యాహ్నం నుంచి అడవిలో మంటలను గమనిస్తున్నట్టు స్థానికులు తెలిపారు. దీంతో పోలీసులు, అటవీ, అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. ఇటీవల అటవీ ప్రాంతాన్ని నేవీ రాడార్ అధికారులు మ ఆధీనంలోకి తీసుకున్నారు. ఎంతమేర అటవీ ప్రాంతం నష్టమైంది అనే విషయాన్ని అధికారులు తేల్చాల్సి ఉంది. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.అటవీ ప్రాంతంలో కార్చిర్చు రేగడం ఇది ఒక్కసారే కాదు. ఇంతకు ముందు కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. కొద్ది రోజుల క్రితం నాగర్? కర్నూల్? జిల్లాలోని అమ్రాబాద్? టైగర్? రిజర్వ్?లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ మంటలు అమ్రాబాద్, దోమలపెంట రేంజ్ పరిధిలోని గ్రామానికి సమీపాన ఉన్న అడవి నుంచి కృష్ణా నదికి సమీపాన ఉన్నటువంటి వజ్రాల మడుగు, తాటి గుండాల్లో భారీ స్థాయిలో మంటలు వ్యాపించాయి. ప్రమాదాన్ని గుర్తించిన ఫైర్? సిబ్బంది, సహాయంతో మంటలను అదుపు చేశారు.



# రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ సక్సెస్






### సిద్దిపేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసిన హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 29**

**తెలుగు వెలుగు:**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎ స్ పార్టీ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి నేటితో 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ జరుపుతున్నాయి. ఈ సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ర్యాలీలు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. సిద్ధిపేటలో మాజీ మంత్రి హరీష్‌రావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని రంగదాంపల్లిలో అమరులవీరుల స్థూపం దగ్గర అంజలి ఘటించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న దీక్షా దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యే అనిల్ యాదవ్, జిల్లా బీఆర్ఎస్ ఇన్‌చార్జి గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహిస్తున్నారు. వరంగల్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో దీక్షా దివస్ కార్యక్రమం ఘనంగా జరుగుతోంది. నారాయణపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. నల్లగొండ జిల్లా క్లాక్ టవర్ సెంటర్‌లో జిల్లా ఇన్‌చార్జి మన్నెం శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు. మహబూబాబాద్ జిల్లాలో మాజీ మంత్రి రెడ్యానాయక్, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితరులు దీక్షా దివస్‌లో పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, ఇతర నేతలు దీక్షా దివస్ నిర్వహించారు. ములుగు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్ వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మాజీ ఎమ్మెల్యే గండ్ర ఆధ్వర్యంలో దీక్షా దివస్ జరుగుతోంది. మెదక్‌లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో దీక్షా దివస్ వేడుకలు జరుగుతున్నాయి. జనగామ జిల్లాలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు.

# పేదల బియ్యం స్మగ్లింగ్ కేంద్రంగా కాకినాడ

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కాకినాడ ఓడ రేవు నుంచి బుధవారం పెద్దమొత్తంలో పేదల రేషన్ బియ్యం తరలింపు వ్యవహారం అలజడి రేపింది. యాంకరేజీ పోర్ట్ నుంచి పశ్చిమ ఆఫ్రికాకు వెళ్లేందుకు సిద్ధమైన స్టెల్లా ఎల్ నౌకలో 640 టన్నుల బియ్యంతో పాటు అదే పోర్టులో మరో నౌకలోకి బియ్యం ఎక్కించేందుకు వెళు న్న బార్జ్ ఐవీ 0073లో ఉన్న 1064 టన్నుల బియ్యాన్ని బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ గుర్తించారు. మొత్తంగా ఆ బియ్యం విలువ 6 కోట్ల 64 లక్షల 60 వేల రూపాయలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే బియ్యం (పీడీఎస్) అడ్డదారిన కాకినాడ పోర్టు ద్వారా తరలిపోతోందని జిల్లా కలెక్టర్‌కు పక్కాగా సమాచారం వచ్చింది. వెంటనే ఆయన బార్జ్‌లు నిలిపే ప్రాంతం నుంచి పోలీస్, పోర్ట్, మెరైన్, రెవెన్యూ పౌర సరఫరాల బృందంతో కలిసి ఐదు నాటికల్ మైళ్ల (సుమారు తొమ్మిది కిలోమీటర్ల) దూరం సముద్రంలో ప్రయాణించి స్టెల్లా ఎల్ నౌక వద్దకు చేరుకున్నారు. ఆ నౌక పశ్చిమ ఆఫ్రికాకు వెళ్లేందుకు సిద్ధంగా ఉంది. సుమారు 52 వేల టన్నుల సామర్థ్యం ఉన్న ఈ నౌకలో 38 వేల టన్నుల బియ్యం లోడ్ కాగా అందులో 640 టన్నులు పీడీఎస్ బియ్యం అని గుర్తించారు. నౌకలోని ఐదు కంపార్ట్‌మెంట్లలో ఉన్న బియ్యం నమూనాలను అక్కడికక్కడే రసాయనాలతో పరీక్షించారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రెండు నెలల కిందట జరిపిన తనిఖీల్లో సీజ్ చేసిన బియ్యాన్ని ఇటీవల బ్యాంకు గ్యారెంటీతో విడుదల చేశారు. ఇప్పుడు పట్టుకున్న బియ్యం నిల్వలు అప్పటివేనా? లేదా లెక్కలోకి ఎక్కని వేరే నిల్వలా? అనే దానిని అధికారులు పరిశీలిస్తున్నారు. నౌకలో ఉన్న 640 టన్నుల బియ్యానికి సంబంధించి 22 ఎగుమతి కంపెనీల రశీదులు ఉన్నాయి. బార్జ్ ఐవీ 0073లో ఉన్న 1064 టన్నుల బియ్యం మరో రెండు కంపెనీలకు చెందినదిగా అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. అయితే, పట్టుబడిన బియ్యం ఇంకా సీజ్ చేయలేదు. ఆ బియ్యం రశీదులు తనిఖీ చేస్తున్నారు. తనిఖీలు పూర్తయ్యాక నిర్ణయం తీసుకుంటామని అధికారులు తెలిపారు. పేదల బియ్యం స్మగ్లింగ్‌కు కాకినాడ కేంద్రంగా మారినట్లు తమ ప్రభుత్వం మొదట్లోనే గుర్తించింది. అందుకే అక్కడి బియ్యం రవాణా కార్యకలాపాలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రధానంగా దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ బియ్యం విషయం తెలపగానే స్పష్టమైన ఆదేశాలు చ్చారు. కాకినాడ పోర్టులో ఇకపై కూడా ఇలాంటి దాడులు నిరంతరం కొనసాగుతాయని మంత్రి నాదెళ్ల మనోహర్ అంటున్నారు. కాగా, చిన్న జలమార్గంలోనే ఓ బార్జ్ ఉంచి.. అక్కడి నుంచే బియ్యం బస్తాలు లోడ్ చేసి షిప్ వద్దకు తీసుకెళ్తున్నారు. పోర్టు నుంచి లోడింగ్ జరగడం లేదు. అంటే, గతంలో ఏ స్థాయిలో బియ్యం అక్రమ రవాణా జరిగిందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని ప్రభుత్వం అంటోంది. బియ్యం స్మగ్లింగ్‌పై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని ప్రకటించింది.






# ఏపీలో ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్ న్యూస్..

### ఏసీ బస్సు సర్వీసులలో టికెట్‌చార్జీలు తగ్గింపు..!

**అమరావతి, నవంబర్ 29**

**తెలుగు వెలుగు:**

ఆంధ్రప్రదేశ్‌లో రాత్రివేళ్లలో ఉష్ణోగ్రతలు భారీగా తగ్గుతుండడంతో, బస్సు ప్రయాణికులపై ఆ ఎఫెక్ట్ చూపుతుంది. చలికి గజగజ వణికిపోతోన్న ప్రయాణికులు ఇప్పుడు ఏపీ బస్సులు ఎక్కేందుకు జంకుతున్నారు. దీంతో పలు రూట్లలో తిరిగే ఏసీ బస్సు సర్వీసులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. సీట్లు ఫుల్ కాకుండానే అలాగే వెళ్లాల్సివస్తోంది..! ఆర్టీసీపై శీతాకాలం ప్రభావం చూపుతోంది. రాత్రివేళల్లో ఉష్ణోగ్రతలు భారీగా తగ్గుతూ ఉండడంతో బస్సు ప్రయాణాలపై ఆ ప్రభావం చూపుతోంది. చలికి గజగజ వణికిపోతోన్న ప్రయాణికులు ఏసీ బస్సులను ఎక్కేందుకు హడలిపోతున్నారు. దీంతో పలు రూట్లలో తిరిగే ఏసీ సర్వీస్ బస్సుల్లో సీట్లు ఖాళీగా కనిపిస్తున్నాయి. సీట్లు పూర్తిగా నిండకుండానే అలాగే వెళ్లాల్సిన పరిస్థితి. దీంతో ఆర్టీసీ నష్టాలను నివారించాలని, ప్రయాణికులను ఆకర్షించేందుకు నెల రోజుల పాటు ఏసీ బస్సుల్లో ఛార్జీలను 10 నుంచి 20 శాతం తగ్గించాలని ఆర్టీసీ నిర్ణయించింది. ప్రయాణికులకు లబ్ధి చేకూరుతున్న దృష్ట్యా బస్సుల్లో సీట్లు నిండటం సహా ఆదరణ పెరిగేందుకు ఉపకరిస్తుందని అధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఉష్ణోగ్రతలు ఆంధ్రప్రదేశ్‌లో రోజు రోజుకూ గణనీయంగా తగ్గుతున్నాయి. రాత్రివేళల్లో కొన్ని ప్రాంతాల్లో అతి తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీని ప్రభావంతో చలి విజృంభించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆర్టీసీ పైనా దీని ప్రభావం పడింది. చలి విపరీతంగా పెరగడంతో పలు రూట్లలో ఆర్టీసీ ఏసీ బస్సులు ఎక్కే ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. దీంతో ప్రయాణికుల సంఖ్యను పెంచేందుకు ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. రద్దీ తక్కువగా ఉన్న రూట్లలో పలు ఏసీ బస్సుల్లో ఛార్జీలను తగ్గించాలని ఆర్టీసీ నిర్ణయించింది. ఏసీ బస్సుల్లో సీట్ల ఖాళీలను బట్టి 10 నుంచి 20 శాతం ఛార్జీ తగ్గించాలని ఆర్టీసీ ఆదేశాలు జారీ చేసింది. బస్సుల్లో నిండిన సీట్ల సంఖ్యను బట్టి ఛార్జీలను డిసెంబర్ నెలకు మాత్రమే వర్తించేలా ఛార్జీలు తగ్గించాలని ఆర్టీసీ ఆదేశించింది.ఏ ఏ రూట్లలో ఏ బస్సుల్లో ఛార్జీలు తగ్గించాలనే నిర్ణయాన్ని జిల్లా ఇన్ చార్జిగా ఉన్న డీపీటీవోలకు అప్పగించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పలు రూట్లలో తిరిగే ఏసీ బస్సుల్లో ఛార్జీలను తగ్గిస్తూ ఆయా జిల్లాల డీపీటీవోలు ఆదేశాలు జారీ చేస్తున్నారు. విజయవాడ నుంచి హైదరాబాద్, విశాఖపట్నం, బెంగళూరు మధ్య నడిచే ఏసీ బస్సుల్లో చార్జీలను తగ్గిస్తూ ఎన్టీఆర్ జిల్లా డీపీటీవో ఎం. యేసుదానం ఆదేశాలు జారీ చేశారు. ఆది, శు క్రవారాల్లో మినహా మిగిలిన అన్ని రోజుల్లో ఏసీ బస్సుల్లో ఛార్జీలు తగ్గిస్తున్నట్లు తెలిపారు. తగ్గించిన చార్జీలు డిసెంబర్ 1 నుంచి 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. విజయవాడ %-% హైదరాబాద్ మధ్య తిరిగే డాల్ఫిన్ క్రూయిజ్, అమరావతి బస్సుల్లో టికెట్ చార్జీ 10 శాతం తగ్గించారు. ఆదివారం నాడు హైదరాబాద్‌కు, శుక్రవారం నాడు విజయవాడకు వెళ్లే రూటులో చార్జీ తగ్గింపు లేదని తెలిపారు.. అదే విధంగా విజయవాడ %-% బెంగళూరు మధ్య తిరిగే వెన్నెల స్లీపర్, అమరావతి బస్సుల్లో టికెట్ చార్జీ 20 శాతం తగ్గించారు. విజయవాడ %-% బెంగళూరు వెన్నెల ఏసీ స్లీపర్ బస్సుల్లో చార్జీ రూ. 2,170 రూపాయల నుంచి రూ. 1,770 రూపాయలకు తగ్గించారు. విజయవాడ- బెంగళూరు మధ్య అమరావతి ఏసీ బస్సుల్లో చార్జీ రూ. 1,870 రూపాయలు ఉండగా దాన్ని రూ. 1,530 రూపాయలకు తగ్గించారు. ఈ రూట్లో ఆదివారం బెంగళూరు కు, శుక్రవారం విజయవాడ కు వెళ్లే ప్రయాణికులకు చార్జీ తగ్గింపు లేదని అధికారులు తెలిపారు. విజయవాడ విశాఖపట్నం మధ్య నడిచే అన్ని అమరావతి ఏసీ బస్సుల్లో చార్జీ




10శాతం తగ్గించారు. విజయవాడ -విశాఖ -అమరావతి బస్సుల్లో చార్జీ రూ.1,070 రూపాయల నుంచి రూ. 970 రూపాయలకు తగ్గించారు. రాను పోను టికెట్లు ఒకేసారి రిజర్వు చేసుకున్న వారికి ఛార్జీలో 10 శాతం రాయితీ వర్తింపజేయనున్నట్లు ఆర్టీసీ తెలిపింది. ప్రయాణికులు సదావకాశాన్ని వినియోగించుకుని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ నెలాఖరు వరకు ఛార్జీలు తగ్గింపు వర్తింపజేయాలని ఆదేశించారు. బస్సుల్లో ఆక్యుపెన్సీ రేషియో తక్కువగా ఉంటే చార్జీపై తగ్గింపు ఇచ్చే గడువును మరికొన్ని రోజులు పెంచే అవకాశాలున్నట్లు అధికారులు తెలిపారు. డిసెంబర్ అనంతరం బస్సుల్లో రద్దీ పెరిగితే ఛార్జీల తగ్గింపును తీసివేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.

# కాకినాడలో ఇల్లీగల్ వ్యవహారాల అంతు తేలుస్తాం

**అధికారులు అలసత్వం వహిస్తే ఊరుకునేదిలేదు**

**డిప్యూటీ సీఎంగా ఉన్న నాకే సహకరించడం లేదు..**

**కేంద్రానికి లేఖ రాస్తా: పవన్ కల్యాణ్ ఆగ్రహం**

**యాంకరేజ్ పోర్టులో పర్యటించిన పవన్ కల్యాణ్**

**అమరావతి, నవంబర్ 29తెలుగు వెలుగు:**

కాకినాడ యాంకరేజ్ పోర్టు అక్రమార్కులకు అడ్డాగా మారింది. కొన్ని ముఠాలు రేషన్ బియ్యం సహా పలు రకాల వస్తువులను ఓడలో విదేశాలకు తరలిస్తున్నాయి. ఈ విషయం తెలుసుకున్న కాకినాడ కలెక్టర్ షాన్ మోహన్ రెండు రోజుల క్రితం సముద్రంలో బియ్యంలోడ్ వెళ్తున్న ఓడను ఛేజ్ చేశారు. సినీఫక్కీలో సముద్రంలోనే ఓడను నిలిపివేసి తనిఖీలు చేశారు. 5 కంటైనర్లలో విదేశాలకు తరలిస్తోన్న 38వేల టన్నుల బియ్యాన్ని పట్టుకున్నారు. వీటిలో 640 టన్నుల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. ఓడను కస్టమ్స్ అధికారుల బోట్లకు కట్టేసి కాకినాడ పోర్టుకు తీసుకొచ్చి దర్యాప్తు చేస్తున్నారు. ఓడలో భారీ ఎత్తున రేషన్ బియ్యం పట్టుబడ్డ విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాకినాడ పోర్టును సందర్శించారు. మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి బోటులో సముద్రం లోపలికి వెళ్లారు. కలెక్టర్ షాన్ మోహన్ పట్టుకున్న రేషన్ బియ్యాన్ని పరిశీలించారు. యాంకరేజ్ పోర్టు నుంచి టన్నుల కొద్దీ రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అవుతుంటే ఏం చేస్తున్నారని అధికారులపై మండిపడ్డారు పవన్ కల్యాణ్. పోర్ట్ ఆఫీసర్ ధర్మ శాస్త్ర, డీఎస్పీ రఘు వీర్, సివిల్ సప్లై %ణూూ% ప్రసాద్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే వనమాడి కొండబాబుకి సైతం పవన్ కల్యాణ్ చురకలు అంటించారు. పోర్టులో అక్రమాలు జరుగుతుంటే మౌనంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. అధికారుల తీరుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. పట్టుబడ్డ బియ్యాన్ని పరిశీలించేందుకు వెళ్లిన తనకు అధికారులు సరిగా సహకరించలేదన్నారు పవన్ కల్యాణ్. బియ్యం అక్రమ రవాణా ముఠా వేళ్లూనుకుపోయినట్టు కనిపిస్తుందన్నారు. కాకినాడ తీరంలో భద్రత పేలవంగా ఉందన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..



భద్రతపై కేంద్రానికి లేఖ రాస్తానన్నారు.. అధికారుల పేర్లను సేకరించాలని అధికారులను ఆదేశించారు.. కాకినాడ పోర్టు స్మగ్లింగ్‌కు అడ్డాగా మారిందని.. స్మగ్లింగ్ అనేది కేవలం బియ్యంతో ఆగదంటూ పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వంద కిలోల %=ణశ% తీసుకొస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. తాను కాకినాడకు వస్తానంటే రావొద్దని కొందరు మెసేజ్‌లు చేశారని.. మంత్రి చెప్పినా చర్యలు చేపట్టడంలేదంటూ అధికారులపై మండిపడ్డారు. డిప్యూటీ సీఎంగా ఉన్న తనకే అధికారులు సహకరించడం లేదన్నారు.. ఏపీ గంజాయికి అడ్డాగా మారిందంటూ ఫైర్ అయ్యారు.. రూపాయి పెట్టుబడి లేకుండా రేషన్ బియ్యాన్ని తీసుకెళ్లి ఆఫ్రికా దేశాల్లో కిలో 70కి అమ్ముతున్నారని పవన్ మండిపడ్డారు. అక్రమ బియ్యాన్ని తరలిస్తోన్న వారిపై చర్యలు తప్పవన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. మరోవైపు మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ వల్లే కాకినాడ పోర్టుకు చెడ్డపేరు వచ్చిందని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆరోపించారు.

# ఏపీకి వచ్చే 3 రోజులు కుండపోత..

**పలు జిల్లాలకు అలెర్ట్ జారీ**

**అమరావతి, నవంబర్ 29తెలుగు వెలుగు:**

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండము గత 6 గంటల్లో గంటకు 8 కిలోమీటర్ల వేగంతో ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ 29 నవంబర్ 2024 భారత కాలమానం ప్రకారం ఉదయం 08.గం.30 ని .లకు ,ఉత్తర అక్షాంశం 10 .6 ° తూర్పు రేఖాంశం 82.6 °వద్ద అదే ప్రాంతములో కేంద్రీకృతమై ఉంది. ఇది ట్రింకోమలీ(శ్రీలంక)కి ఉత్తర ఈశాన్యముగా 270 కి.మీ, నాగపట్టణానికి తూర్పుగా 300 కి.మీ., పుదుచ్చేరికి తూర్పు ఆగ్నేయంగా 340 కి.మీ. చెన్నైకి ఆగ్నేయంగా 380 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది వాయువ్య దిశగా కదిలి, బలపడి రానున్న 6 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉంది.ఆ తర్వాత ఇది వాయువ్య దిశగా ప్రయాణాన్ని కొనసాగిస్తూ ,నవంబర్ 30 వ తేదీ మధ్యాహ్నం సమయంలో ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి దగ్గర , కారైకాల్, మహాబలిపురం తీరాల మధ్య, పుదుచ్చేరికి సమీపంలో , గంటకు 70-80 కి.మీ., గరిష్టంగా 90 కి .మీ ఈదురుగాలుల వేగంతో ఈ తుపాను తీరాన్ని దాటే అవకాశం ఉంది. తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ నుండి అతి భారీ వర్షాల తో పాటు అత్యంత భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు,గంటకు-30 -40 కి మీ వేగం,గరిష్టం గా 50 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ నుండి అతి భారీ వర్షాలతో పాటు అత్యంత భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు, గంటకు-30 -40 కి మీ



వేగం,గరిష్టం గా 50 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ నుండి అతి భారీ వర్షాల తో పాటు అత్యంత భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు,గంటకు-30 -40 కి మీ వేగం,గరిష్టం గా 50 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది. తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ నుండి అతి భారీ వర్షాలతో పాటు అత్యంత భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు,గంటకు-30 -40 కి మీ వేగం,గరిష్టం గా 50 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది.

## శ్రీవారిని దర్శించుకున్న డిప్యూటీ స్పీకర్

**అమరావతి, నవంబర్ 29 తెలుగు వెలుగు:**

ఆంధ్రప్రదేశ్ శాసన సభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ దర్శన విరామ సమయంలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రఘురామను ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికి దర్శనం కల్పించారు. అనంతరం రంగనాయకుల మండపంలో తీర్థప్రసాదాలు అందించి శాలువాతో సన్మానించారు. తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 25 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 13 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. నిన్న స్వామివారిని 56,952 మంది భక్తులు దర్శించుకోగా 21,714 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ రూ. 3.84 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.



## 13 రోజుల తరువాత మళ్లీ తెరచుకున్న పాఠశాలలు

**ఇంఫాల్, నవంబర్ 29 తెలుగు వెలుగు:**

కుకీ, మైతీ జాతుల మధ్య ఘర్షణలతో రగులుతున్న మణిపూర్‌లో క్రమంగా సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. హింసాత్మక సంఘటనలు చోటుచేసుకోకుండా రాష్ట్రంలో భారీగా సైనికులను కేంద్ర ప్రభుత్వం మోహరించింది. ఈ నేపథ్యంలో ఇంఫాల్, జిరిజామ్ జిల్లాల్లో గత 13 రోజులుగా మూతబడిన పాఠశాలలు, కాలేజీలు తిరిగి తెరచుకున్నాయి. శుక్రవారం నుంచి రెగ్యులర్ తరగతులు ప్రారంభిస్తున్నట్లు డైరెక్టరేట్ ఆఫ్ ఎడ్యుకేషన్ వెల్లడించింది. దీంతో ప్రభుత్వ ఎయిడెడ్ కాలేజీలు, రాష్ట్ర విశ్వవిద్యాలయాలు పునఃప్రారంభమయ్యాయి. గత కొంతకాలంగా నిరుగప్పిన నిప్పులా ఉన్న మణిపూర్‌లో ఈ నెల 16న మళ్లీ హింస చెలరేగింది. అల్లరి మూకలు మంత్రులు, ఎమ్మెల్యేల ఇండ్లకు నిప్పంటించాయి. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ఇంటిపై దాడి చేయడానికి యత్నించాయి. కర్ఫ్యూ విధించినా ఇండ్లను దగ్ధం చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలోని ఇంఫాల్ లోయలో తీవ్ర అశాంతి నెలకొంది. దీంతో ఇంఫాల్ వ్యాలీలోని 5 జిల్లాల్లో స్కూళ్లు, కాలేజీలను నవంబర్ 23 వరకు మూసివేసి ఉంచుతామని అధికారులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఇంఫాల్ వెస్ట్, ఇంఫాల్ ఈస్ట్, తౌబాల్, బిష్ణుపూర్, కక్చింగ్ జిల్లాలలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలన్నీ మూతబడి ఉంటాయని చెప్పారు. దానిని శుక్రవారం వరకు పొడిగించారు. శాంతి భద్రతలను పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం భారీగా సైన్యాన్ని మోహరించింది. దీంతో కేంద్ర బలగాల మొత్తం కంపెనీల సంఖ్య 288కు చేరింది.



## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

**బైక్‌ను తప్పించబోయి బస్సు బోల్తా.. 9 మంది మృతి**

**గోండియా, నవంబర్ 29 తెలుగు వెలుగు:**



మహారాష్ట్రలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ బైక్‌ను తప్పించబోయి బస్సు బోల్తా పడటంతో 9 మంది మృతి చెందారు. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ఘటన రాష్ట్రంలోని గోండియా జిల్లాలో చోటు చేసుకుంది. భండారి నుంచి గోండియా వెళుతున్న బస్సుకు కోహ్‌మారా హైవే వద్ద ఎదురుగా బైక్ వచ్చింది.ఈ బైక్‌ను తప్పించే క్రమంలో డ్రైవర్ బస్సును మరోవైపుకు తిప్పాడు. దీంతో బస్సు బోల్తా పడిందని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. బోస్సు బోల్తా పడిన తర్వాత డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. పోలీసులు డ్రైవర్ కోసం గాలిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంపై బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం దురదృష్టకరమన్నారు. మృతులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు అవసరమైన వైద్య సాయం అందించాలని అన్నారు. ప్రమాదం విషయం తెలియగానే అధికారులు, వైద్యులు సంఘటన స్థలానికి వెళ్లారు.

## వైఎస్ భాస్కర్ రెడ్డికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ

**న్యూఢిల్లీ,నవంబర్ 29 తెలుగు వెలుగు:**



వైఎస్ భాస్కర్ రెడ్డికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడు భాస్కర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో భాస్కర్ రెడ్డికి హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలని కోరుతూ సీబీఐ సుప్రీంలో పిటీషన్ దాఖలు చేసింది. దీనిపై శుక్రవారం సిజెఐ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. అనంతరం భాస్కర్ రెడ్డికి నోటీసులు జారీచేస్తూ... తదుపరి విచారణ మార్చికి వాయిదా వేసింది. కాగా వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును సీబీఐ విచారిస్తోంది. దాదాపు హత్య జరిగి ఐదేళ్లు గడిచినా ఈ దారుణానికి ఒడిగట్టింది ఎవరనే దానిపై అధికారికంగా స్పష్టత రాలేదు. ఈ హత్య చేసిందేవరో కోర్టు తుది తీర్పు తర్వాతనే తేలనుంది. సీబీఐ సుదీర్ఘకాలంగా కేసును విచారిస్తోంది. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి అరెస్ట్ తర్వాత ఈ కేసు విచారణలో స్పీడ్ తగ్గింది. వాస్తవానికి వైఎస్ అవినాష్ రెడ్డిని సీబీఐ అధికారులు అరెస్ట్ చేయడానికి ప్రయత్నించినా.. కుదరలేదు. చివరికి తెలంగాణ హైకోర్టులో ఆయన ముందస్తు బెయిల్ పొందడంతో అవినాష్ అరెస్ట్ విషయం వెనక్కి వెళ్లిపోయింది. ఇంత జరుగుతున్నా.. వివేకానంద రెడ్డి హత్య ఎందుకు జరిగింది.. ఈ హత్యలో ఎవరు పాత్రదారులు.. ఎవరు సూత్రదారులు అనేది రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే. చట్టప్రకారం దర్యాప్తు సంస్థలు విచారణ పూర్తి చేసి సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించిన తర్వాత.. న్యాయస్థానం తీర్పు తర్వాత ఈ హత్యలో దోషులు ఎవరో అధికారికంగా తేలుతుంది. సార్వత్రిక ఎన్నికలకు ముందు సీబీఐ విచారణ మందగించింది. ఓవైపు ఎన్నికల సమయం కావడంతో కొంత గ్యాప్ ఇచ్చినట్లు తెలుస్తోంది. గత ఐదేళ్లుగా సీబీఐ ఈ కేసులో అసలు నిందితులను అరెస్ట్ చేసే ప్రయత్నం చేసినా.. గత వైసీపీ ప్రభుత్వం ఏదో విధంగా వారి విధులకు ఆటంకం కలిగిస్తూనే ఉందనే ఆరోపణలు ఉన్నాయి. నిందితులను కాపాడేందుకు జగన్ తీవ్రంగా ప్రయత్నించారనే ఆరోపణలు ఉన్నాయి. దర్యాప్తు సక్రమంగా జరగకుండా మాజీ సీఎం జగన్ కుట్రలు చేసినట్లు ప్రచారం జరిగింది. ఏకంగా సీబీఐ అధికారులపై కేసులు నమోదు చేసిన సందర్భాలు చూశాము. దర్యాప్తు సంస్థల అధికారుల నైతికతను, ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం గత వైసీపీ ప్రభుత్వం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వైసీపీ అధికారంలో లేదు. జగన్ ప్రజల మద్దతును కోల్పోయారు. ఈ నేపథ్యంలో సీబీఐ వివేకా కేసు దర్యాప్తును వేగవంతం చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ప్రజల్లోకి వెళ్లనున్న జగన్

**సంక్రాంతి తర్వాత నుంచి జిల్లాల పర్యటనలు**

**సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసేందుకు కీలక నిర్ణయం**

**పర్యటనలో నేతలతో నేరుగా కార్యకర్తలతోనే సమావేశం**

**అమరావతి, నవంబర్ 29తెలుగు వెలుగు:**



జిల్లాల పర్యటనలో నేతలతో నేరుగా కార్యకర్తలతోనే జగన్ సమావేశం కానున్నారు.. సంక్రాంతి తర్వాత నుంచి జిల్లాల పర్యటనలు ప్రారంభించనున్నట్లు శుక్రవారం ప్రకటించారు. ఈ పర్యటనలో ప్రతి బుధ, గురువారం కార్యకర్తలతోనే జగన్ సమావేశం కానున్నారు. పార్టీ బలోపేతానికి వారి నుంచే స్వయంగా సలహాలు, సూచనలు తీసుకోనున్నారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తారు. అలాగే రోజుకు మూడు, నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల కార్యకర్తలతో భేటీ కానున్నట్లు జగన్ తెలిపారు. తాను జిల్లాల పర్యటనలకు వచ్చేలోగానే జిల్లా స్థాయి, నియోజకవర్గస్థాయి నుంచి మండలస్థాయి వరకు వివిధ విభాగాలకు సంబంధించిన అధ్యక్షులు, అన్ని కమిటీలు పూర్తి చేయాలని జిల్లా అధ్యక్షులకు ఇప్పటికే చెప్పామన్నారు. తన కార్యక్రమం మొదలైన తర్వాత మండలస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు పార్టీ వ్యవస్థను బలోపేతం చేసే కార్యక్రమం చేస్తామని.. ఆ తర్వాత బూత్ కమిటీల నుంచి గ్రామ కమిటీల ఏర్పాటు చేసే కార్యక్రమం కూడా చేపడతామన్నారు. గ్రామస్థాయిలో కార్యకర్త నుంచి ఎమ్మెల్యే, ఎంపీ వరకు ప్రతి ఒక్కరికీ ఒక ఫేస్ బుక్, ఇన్‌స్టా, వాట్సప్ ఉండాలి. ఎక్కడ ఏ అన్యాయం జరిగినా దాన్ని వీడియో తీసి అప్ లోడ్ చేయాలి. యూట్యూబ్‌లో కూడా పోస్ట్ చేయాలని జగన్ స్పష్టం చేశారు. సంవత్సరం పూర్తయ్యే సరికి గ్రామంలో తెలుగుదేశం పార్టీని, చంద్రబాబును ప్రశ్నిస్తూ ప్రతి ఇంట్లోంచి వాయిస్ రావాలన్నారు. అది మనం చేస్తూ, మన కార్యకర్తలతో చేయించాలని సలహా ఇచ్చారు. సూపర్ సిక్స్ ఏమైంది? ఏమైంది సూపర్ సెవన్? మాకు చెప్పిన మాటలు ఏమయ్యాయి? అన్న దగ్గర నుంచి మొదలైన ప్రశ్నల వర్షం... ఏమైంది మా స్కూల్? ఏమైంది మా హాస్పిటల్? ఏమైంది మా పంటల కొనుగోలు పరిస్థితి? ఏమైంది మా ఆర్బీకే అన్నవరకు ప్రశ్నలు లేవాలని సూచించారు. ఇది జరగాలంటే మండల, మున్సిపాల్టీ వార్డు స్థాయిలో మీరు చాలా కీలకమైన పాత్ర పోషించాలి. మండలస్దాయి వరకు బలోపేతం చేసే దిశగా మీరంతా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. తన కార్యక్రమం మొదలైన తర్వాత మండల స్థాయి నుంచి గ్రామ స్దాయి వరకు నాతో పాటు మీరూ, నేనూ ఇద్దరం కలిసి పార్టీని బలోపేతం చేసే కార్యక్రమం చేయాలి. ఇది మన ఎజెండా. గతంలో మనకు 151 స్థానాలు వచ్చాయి. ఈ సారి తెలుగుదేశం పార్టీని సింగిల్ డిజిట్‌కు పరిమితం చేయాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి కష్టాలుంటాయి, నష్టాలుంటాయని కేరెక్టర్, క్రెడిబులిటీ మనం పడేస్తే మరలా ఏరుకోవడం కష్టం. కష్టకాలంలో ఉన్నప్పుడే మనకు అదొక పరీక్ష అని పార్టీ నేతలకు సూచించారు.

## బిర్సా ముండా ముని మనవడు రోడ్డు ప్రమాదంలో మృతి

**రాంచీ, నవంబర్ 29 తెలుగు వెలుగు:**

ఆదివాసీల ఆరాధ్యదైవం, గిరిజన వీరుడు బిర్సా ముండా ముని మనవడు మంగల్ ముండా శుక్రవారం మృతిచెందారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ అతను ఓ ఆస్పత్రిలో చికిత్స పొందారు. అయితే గుండెపోటు రావడంతో ఆయన ప్రాణాలు విడిచారు. మంగల్ ముండా వయసు 45 ఏళ్లు. అర్ధరాత్రి 12.30 నిమిషాలకు ఆయన తుదిశ్వాస విడిచారు. రాంచీలో ఉన్న రాజేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఆయన మృతిచెందారు. జార?ండ్‌లోని ఖుంతి జిల్లాలో జరిగిన ప్రమాదంలో.. వాహనం రూఫ్ మీద నుంచి మంగల్ ముండా కిందపడిపోయారు. నవంబర్ 25వ తేదీన ఆ ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడ్డ అతనికి వెంటిలేటర్‌పై చికిత్స అందించారు. ప్రాణాలను కాపాడేందుకు ప్రయత్నించామని, కానీ సక్సెస్ కాలేకపోయినట్లు రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ హీరన్ బిరువా తెలిపారు. ప్రధాన మంత్రి కార్యాలయం, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి, జార?ండ్ సీఎంవో.. రిమ్స్ ఆస్పత్రితో టచ్‌లో ఉన్నారు.



# సేల్స్ ఫోర్స్ మల్టీ నేషనల్ కంపెనీ వారి సేవలు అభినందనీయం...

## పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ

**తెలుగు వెలుగు ప్రతినిధి**

సేల్స్ ఫోర్స్ మల్టీ నేషనల్ కంపెనీ వారు పేద విద్యార్థులకు, పేద ప్రజలకు సామజిక సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయమని పిఏసి చైర్మన్ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. సమాజము కోసం ఎదో చేయాలనే తపన వలన సమాజ హితం సమాజ సేవలు చేయడం చాల గొప్ప విషయం అని కొనియాడారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సేల్స్ ఫోర్స్ మల్టీ నేషనల్ కంపెనీ వారి సౌజన్యంతో సి ఎస్ ఆర్ ఫండ్స్ పది లక్షల రూపాయలతో నిర్మించిన అదనపు తరగతి గదిని ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ సేల్స్ ఫోర్స్ సంస్థ వారు ఎంతో సహృదయంతో సామాజిక దృక్పథంతో సిఎస్ఆర్ ఫండ్ కింద పది లక్షల రూపాయలతో పేద విద్యార్థుల కోసం అదనపు తరగతి గది ని నిర్మించడం చాలా గొప్ప విషయం అని ,వారి ఉదరత కు చాలా అభినందనియం అన్నారు. నాయకులు కూడా తమ ప్రాంత పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు ఎదో ఒక రూపంలో సహాయం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి లో భాగస్వాములు కావాలని గాంధీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేల్స్ ఫోర్స్ సంస్థ ప్రతినిధులు సుదీప్ కంచెర్ల వైస్ ప్రెసిడెంట్ , శ్రీనివాస్ చీదేళ్ల సీనియర్ డైరెక్టర్, చంద్ర సమల్ల డైరెక్టర్, పాండురంగరావు సీనియర్ మేనేజర్, స్వప్న తాటికొండ ప్రోగ్రాం మేనేజర్, భగవాన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పి ఎస్ ఆర్ కె భగవాన్, నాయకులు సంజీవ రెడ్డి,ఎర్రలక్ష్మయ్య, చంద్రమోహన్ సాగర్, ఇబ్రహీం, రవి సాగర్, నాగరాజు, గంగాధర్ సాగర్, రాములు సాగర్, వెంకటేశ్వర సాగర్ మరియు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# యూపీలో దారుణం..

## నర్సుపై సాముహిక అత్యాచారం

**జలౌన్, నవంబర్ 29 తెలుగు వెలుగు:**

ఉత్తరప్రదేశ్‌లోని జలౌన్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఇద్దరు వ్యక్తులు ఓ నర్సుపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు.. మరో మరో నలుగురు ఆమెను పట్టుకుని బంధించారు. అనంతరం ఆమెపై కర్రతో దాడి చేశారని, ఆపై ఆమె ప్రైవేట్ పార్ట్స్‌లో కారం పొడి పోసి, కర్రను చొప్పించి తీవ్రంగా దాడిచేసినట్లు బాధితురాలి కుటుంబం పేర్కొంది. ఈ దారుణ ఘటన చురి? పోలీస్ స్టేషన్ ప్రాంతంలో జరిగింది.. అయితే ఆ మహిళ మరో వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందని, అతని కుటుంబ సభ్యులు ఆమెను కొట్టారని పోలీసులు చెబుతున్నారు. ఆమె కొన్ని తీవ్ర ఆరోపణలు చేసిందని, దాని ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. చురీ? పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రాంతంలో ఆమె స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తున్నట్లు మహిళ భర్త తెలిపారు. ఆమె గురువారం ఉదయం 9 గంటల సమయంలో స్కూటర్‌పై ఆసుపత్రికి వెళ్తుండగా కొంతమంది వ్యక్తులు ఆమెను అడ్డగించి పొలాల్లోకి బలవంతంగా తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆమె తనకు ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పిందని.. ఒక వ్యక్తి, అతని మేనల్లుడు.. మరికొందరు ఆమెను కొట్టినట్లు చెప్పిందన్నారు.. నలుగురు వ్యక్తులు ఆమెను పట్టుకొనగా.. ఇద్దరు వ్యక్తులు ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పిందని తెలిపారు. ఈ ఘటనపై అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (జలాన్) ప్రదీప్ కుమార్ వర్మ మాట్లాడుతూ.. ఒక మహిళను కొట్టినట్లు సమాచారం అందుకున్న పోలీసు బృందం సంఘటనా స్థలానికి చేరుకుని ఆమెను చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లిందన్నారు. మహిళ అదే గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహేతర సంబంధం కలిగి ఉందన్నారు.. ఆ వ్యక్తి, అతని కుటుంబ సభ్యులు ఆమెను కొట్టారన్నారు. పోలీసు బృందం ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లిందని.. ఈ క్రమంలో ఆమె కొన్ని తీవ్రమైన ఆరోపణలు చేసిందన్నారు.. ఈ ఘటనపై తాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని.. అసలు విషయం త్వరలోనే తెలుస్తుందని చెప్పారు.



# అదుపు తప్పి హైవే బ్రిడ్జి అంచుకు ఆర్‌టీసీ బస్సు

## ప్రయాణికులకు గాయాలు

**హైదరాబాద్, నవంబర్ 29 తెలుగు వెలుగు:**

జాతీయ రహదారి 161పై ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం కన్సాన్ పల్లి దగ్గర శుక్రవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 60 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే బస్సు బ్రిడ్జి రెయిలింగ్ పైకి ఎక్కి ఆగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాద సమాచారం అందిన వెంటన పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. గాయపడిన ప్రయాణికులను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని అన్నారు. ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన ప్రయాణికులను వేరే బస్సుల్లో వారి గమ్య స్థానాలకు చేర్చారు.



# కెసిఆర్ వ్యక్తి కాదు..ఒక చరిత్ర..

చరిత్రను చెరపాలని చూడడం మూర?త్వం అవుతుంది:
దీక్షా దివాస్ కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్..
తెలంగాణలో నివసించే ఏ రాష్ట్ర ప్రజలైనా మా వాళ్లే అని ప్రాంతాలకుతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత కెసిఆర్ దే:ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..
గండిమైసమ్మ లోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మేడ్చల్ జిల్లా దీక్షా దివాస్ కార్యక్రమం..
భారీగా తరలివచ్చిన ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

సమైక్య ప్రభుత్వాల పాలనలో అడుగడుగునా వివక్షతకు గురైన ప్రాంతం తెలంగాణ.స్వరాష్ట్ర సాధనతోనే తెలంగాణ దశ,దిశను మార్చేందుకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించిన రోజు నవంబర్ 29,2009 ను స్మరించుకుంటూ నిర్వహించే కార్యక్రమం దీక్షా దివాస్.దీక్షా దివాస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గండి మైసమ్మ లోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా దివాస్ కార్యక్రమానికి దీక్షా దివాస్ కార్యక్రమ ఇంచార్జ్,ముఖ్యఅతిథిగా శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ తో పాటుగా బిఆర్ఎస్ మల్కాజ్గిరి పార్లమెంటు ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి,జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్,మల్లారెడ్డి, మాధవరం కృష్ణారావు,మర్రి రాజశేఖర్ రెడ్డి,ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దీక్షా దివాస్ ప్రారంభ సూచికగా తెలంగాణ తల్లి విగ్రహంతో పాటు అమరవీరుల స్తూపానికి పూలను వేస్తూ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర జాతిపిత అయిన కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన స్వామి గౌడ్ మాట్లాడుతూ 60 ఏళ్ల కాలంలో అన్ని రంగాలలో వివక్షతకు గురైన తెలంగాణ ప్రాంతం స్వరాష్ట్ర సాధన తోనే అభివృద్ధి చెందుతుందని భావించిన తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ "తెలంగాణ వచ్చుడో...కెసిఆర్ సచ్చుడో" అనే నినాదంతో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను ఏకం చేస్తూ ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించిన రోజే ఈ దీక్షా దివాస్ అని అన్నారు. గత 60 ఏళ్ల కాలంలో అన్ని రంగాలలో వివక్షకు గురై ధ్వంసమైన తెలంగాణ ప్రాంతాన్ని కేంద్రం మెడలు వంచి రాష్ట్రాన్ని సాధించడమే కాక,కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ల కాలంలోనే దేశ తలసరి ఆదాయాన్ని మించిన ఆదాయంతో అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు.కెసిఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు భయపడిన నాటి యూపీఏ ప్రభుత్వం డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని తెలియజేస్తూ అప్పటి హోం శాఖ మంత్రి చిదంబరం ద్వారా అర్ధరాత్రి ప్రకటన చేయించారు.ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. కానీ నేటి కాంగ్రెస్ పాలకులు మాత్రం తెలంగాణ చరిత్రలో కెసిఆర్ ని తెలంగాణ ప్రజలు మర్చిపోయే విధంగా అభివృద్ధి చేస్తామంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు.కెసిఆర్ ఒక వ్యక్తి కాదు ఒక చరిత్ర అని తమ పాలనతో వ్యక్తిని మరిపించవచ్చు కానీ,చరిత్రను మర్చిపోయాలా చేస్తాం అనడం మూర?త్వమే అవుతుందని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ సమైక్య పాలకుల చేతిలో అడుగున వివక్షకు గురైన తెలంగాణ ప్రాంతం స్వరాష్ట్ర సాధన తోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి కేంద్రంతో కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు, తెలంగాణ దార్శనికుడు కెసిఆర్ అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన



నాటి నుంచి అభివృద్ధి ధ్యేయంగా,ప్రజా సంక్షేమమే అభివృద్ధి మంత్రంగా రాష్ట్రాన్ని దేశ తలసరి ఆదాయంతో సమానంగా అభివృద్ధి చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇక్కడ ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా మా వాళ్లేనంటూ సంక్షేమం,అభివృద్ధిలో కుల,మత,ప్రాంతాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పట్టణాలు,గ్రామాలలో జలసిరులు నింపి సస్యశ్యామలం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అభివృద్ధిలో దేశంలోనే అగ్రపదాన నిలిచిన హైదరాబాద్ నగరాన్ని అండర్ పాసులు,ఫ్లై ఓవర్ లు,మెట్రో విస్తరణతో మరింత అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ మార్గదర్శకత్వం లోని టిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 11 నెలలలో వారు చేసిన అభివృద్ధి శూన్యమని,ఇప్పటికిప్పుడు ఎన్నికలు వచ్చిన పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలలో ఒక్కరు కూడా గెలిచే పరిస్థితి లేదని,ఎన్నికలు ఎప్పుడైనా బిఆర్ఎస్ పార్టీకే ప్రజలు తమ మద్దతును తెలియజేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.. బాధ్యత గల ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వంతో కొట్లాడి ప్రజా సంక్షేమాన్ని ప్రజలకు అందించాల్సిన బాధ్యత బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలతో పాటు కాలనీలలో ప్రజా సమస్యలను ప్రజా ప్రతినిధుల వద్దకు తీసుకువచ్చి ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత నాయకులు,కార్యకర్తలపై ఉందన్నారు.కాబట్టి నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ,ప్రజా సమస్యలను పరిష్కరించి రానున్న జిహెచ్ఎంసి,స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా మరో మారు రెపరెపలాడే విధంగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన జిహెచ్ఎంసి కార్పొరేటర్లు,మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు,కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు,పార్టీ అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు,అనుబంధ సంఘాల సభ్యులు,మహిళా నాయకురాలు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు దీక్ష దివస్ కార్యక్రమంలో పాల్గొన్న

మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అని నినాదంతో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలంగాణ సాధించిన గొప్పదినం దీక్ష దివస్ సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు డివిజన్ బి.ఆర్.ఎస్ కుటుంబ సభ్యులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి, రంగారెడ్డి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మహమూద్ అలీ, మాజీ మంత్రి మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబిత ఇంద్రారెడ్డి లా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం పటోళ్ల కార్తీక్ రెడ్డి, శేర్లింగంపల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి మాధవరం రంగారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ దీక్షా దివస్ అనేది ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మలిదశ తెలంగాణ ఉద్యమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేసిన నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు అన్నారు. గత 2009, నవంబరు 29న నిరాహార దీక్ష మొదలుపెట్టిన



కేసిఆర్ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయనీ ఉపశమన చర్యలతో కేంద్రం తెలంగాణ ఉద్యమాన్ని చల్లార్చే యత్నాలను తీవ్రతరం చేసింద నీ అయితే కాలంగడుస్తున్న కొద్దీ మరో ఉద్యమం పురుడుపోసుకుంది ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర సమితి స్థాపకుడు కేసిఆర్ మలిదశ తెలంగాణ ఉద్యమానికి తెరలేపాడని చెప్పారు. తెలంగాణ వచ్చుడో...కేసిఆర్ సచ్చుడో అన్న నినాదంతో 2009, నవంబరు 29వ తేదీన ఆమరణ దీక్షకు పిలుపునిచ్చార నీ 11 రోజుల సుధీర్ఘ దీక్షతో తెలంగాణను ఏకంచేసిన కేసిఆర్ తెలంగాణ ఏర్పాటు ప్రకటన తరువాత తన ఆమరణ దీక్షను విరమించాడ నీ చావు నోట్లో తలపెట్టి తెలంగాణను తీసుకొచ్చిన కేసీఆర్ ని నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోజు కెసిఆర్ గారి వల్లనే తెలంగాణ వచ్చిందని ఈ రోజేమో దుర్భాషలాడం, సోనియాగాంధీని ఒకప్పుడు బలిదేవత అని చెప్పి ఇప్పుడు దేవతగా కొలవడం వారి రెండు నాలుక ధోరణికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన మీద దృష్టి పెట్టాలని వారు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలు నెరవేర్చాలని కోరుతున్నామనీ అంతేగాని కెసిఆర్ ని విమర్శించడం వారిని నామరూపాలు లేకుండా చేయాలని అనుకోవడం ఒక మూర?త్వం అన్నారు. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రం వచ్చిందే కెసిఆర్ తెగింపు వల్ల తెలంగాణ రాష్ట్రం ఉన్నంతవరకు కేసీఆర్ ప్రజల గుండెల్లో కొలువై ఉంటారని రంగారావు అన్నారు.

# ముస్లింల ఓటు హక్కు రద్దు చేయాలి

## మఠాధిపతి కుమార చంద్రశేఖరనాథ స్వామీజీ

స్వామీజీపై పోలీసులు కేసు నమోదు




**న్యూఢిల్లీ, నవంబర్ 29 తెలుగు వెలుగు:**

ముస్లింలకు ఓటు హక్కు వద్దని... వారి ఓటు హక్కును రద్దు చేయాలంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కర్ణాటకలోని విశ్వ ఒక్కలిగ మహా సంస్థానం మఠాధిపతి కుమార చంద్రశేఖరనాథ స్వామీజీపై పోలీసులు కేసు నమోదు చేశారు. గత మంగళవారం భారతీయ కిసాన్ సంఘ్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ముస్లింలకు ఓటు లేకుండా చట్టాన్ని తీసుకురావాలని అన్నారు. కనిపించిన భూములన్నీ తమవేనని వక్ఫ్ బోర్డు లాక్కోవడం ధర్మం కాదని చెప్పారు. మరోవైపు తాను చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో చంద్రశేఖర స్వామీజీ క్షమాపణలు చెప్పారు. ముస్లింలు కూడా దేశ పౌరులేనని, ఓటు వేసే హక్కు వారికి ఉందని అన్నారు. అయితే ముస్లింలపై స్వామీజీ చేసిన వ్యాఖ్యలపై ఒక సామాజిక కార్యకర్త పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయనపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

## పార్లమెంట్ శీతాకాల సమావేశంలో

# ఆందోళనలు

మొదటిపేజీ తరువాయి

దీంతో పార్లమెంట్ ఉభయ సభల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. గత మూడు రోజులుగా ఎగువ, దిగువ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. నాలుగోరోజైన శుక్రవారం కూడా ఇదే పరిస్థితి నెలకొంది. లోక్‌సభ మధ్యాహ్నం 12 వరకూ వాయిదా పడగా.. రాజ్యసభ ఏకంగా సోమవారానికి వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు ఉభయసభలు ప్రారంభమయ్యాయి. సమావేశాలు మొదలవ్వగానే ఎగువ సభలో ప్రతిపక్ష ఎంపీల నిరంతర నినాదాలతో సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ సభ్యుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సభను డిసెంబర్ 2వ తేదీ (సోమవారానికి)కి వాయిదా వేశారు. సోమవారం 11 గంటలకు తిరిగి సమావేశం కానున్నట్లు ప్రకటించారు. అటు లోక్‌సభలోనూ ఇదే పరిస్థితి. అదానీ వ్యవహారంపై చర్చకు విపక్షాల పట్టుతో గందరగోళం తలెత్తింది. దీంతో స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 12 వరకు వాయిదా వేశారు.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690